పరాయి వాళ్ళ సమస్యలకు
స్పందించినంత వేగంగా
మన స్వంత వాళ్ళ
సమస్యలకు స్పందించము,
కారణం ఎంటో తెలుసా..?
బయట వాళ్ళు పొగిడినంత బాగా
మన వాళ్ళు పొగడరు అందుకే!

నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నిజాల నిగ్గు తేల్చే చర్చ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 65 శనివారం, నవంబర్ 29, 2025 , పేజీలు - 12 వెల : 2/-

# అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం

- అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం
- రాజధాని నిర్మించిడం మూమూలు విషయం కాదు
- రాజధ్యానిలో బ్యాంకులన్నీ ఒకేచోటకు రావడం సంతోషం
- రైతులకు అండగా కార్యకలాపాలు సాగాలని ఆర్థికమంత్రి ఆకాంక్ష
- అమరావతిలో పుల బ్యాంకులకు నిర్మలాసీతారామన్ శంకుస్థాపన



**అమరావతి,నవంబర్ 28 :** రాజధా నిలో 25 బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు లోకేష్, నారాయణ హాజరయ్యారు. రాజధాని సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద



మొదటి బ్లాక్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సాతీరామన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి రీస్టార్ట్ చేయటం సంతోషం. దేశంలో ఒక కొత్త రాజధాని నగరం నిర్మించటం సామాన్యమైన విషయం కాదు. నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ కూడా సహకరిస్తున్నారు. అమరావతి నిర్మాణం అంటే ఒక యజ్ఞం లాంటింది. ఇంత పెద్ద నగరానికి మిగతా2లో...







# గోవాలో 77 అడుగుల శ్రీరాముడి కంచు విగ్రహం

- ప్రధాని మోడీ చేతుల మీదుగా ఆవిష్కరణ

**గోవా,నవంబర్ 28 :** దక్షిణ గోవా కనకోన పట్టణంలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్తగాలి జీవోత్తం మఠం లో ఏర్పాటు చేసిన 77 అడుగుల ఎత్తైన శ్రీరాముని కంచు విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆవిష్కరించారు. మఠం 550వ వార్షికోత్సవం సందర్భంగా ఈ విగ్రహావిష్కరణ జరిగింది. సాధువులు, సంతులతో మిగతా2లో...

# ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పనితీరు అద్భుతం

- మోడీ అండతో అమరావతి పునర్నిర్మాణం
- గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన రాజధాని
- బ్యాంకింగ్ రంగ సంస్థల రాకతో ఆర్థిక పరిపుష్టి
- వేలాదిమందికి ఉద్యోగావకాశాలకు ఆస్కారం
- రాయలసీమకు వృధాజలాలలు తరలిస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి



**అమరావతి,నవంబర్ 28 :** గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన అమరావతి రాజధాని పనుల్ని ప్రధా ని మోదీ పునఃప్రారంభించారని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాజధాని నిర్మాణానికి 34 వేల ఎకరాలను మిగతా2లో...



2లో

# పంచాయితీ ఎన్నికలపై సిఎం ఫోకస్

- 1నుంచి రేవంత్ జిల్లాల పర్యటన

**హైదరాబాద్,నవంబర్ 28 :** పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో సిఎం మరోమారు జిల్లాల్లో పర్యటించి పార్టీ అభ్యర్థలను గెలిపించేందుకు ప్రచారం నిర్వహించను న్నారు. ఈ క్రమంలో జిల్లాల పర్యటనకు మిగతా2లో...

# కెసిఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

● ఉనికి కోసం దీక్షాదివస్ పేరుతో డ్రామాలు ● సోనియా దయవల్లనే తెలంగాణ సాకారం ● ఎస్సీ,ఎస్టీ, బిసి విద్యార్థుల త్యాగాలు మరువలేనివి ● బిసి రిజర్వేషన్ల అంశం ముగియలేదు ● మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



**హైదరాబాద్,నవంబర్ 28 :** తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్ష కారణంగానే తెలంగాణ రాలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా తీసుకున్న నిర్ణయం వల్లనే తెలంగాణ సాకారమయ్యిందన్నారు. అంతేగానీ కెసిఆర్ దొంగ దీక్షలతో కాదని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం మిగతా2లో...

# ఢిల్లీ కాలుష్యంపై ప్రణాళిక ఏదీ..?

- మోడీపై మరోమారు రాహుల్ విమర్శలు
- పార్లమెంటులో చర్చిస్తామని వెల్లడి



**న్యూఢిల్లీ,నవంబర్ 28 :**దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం ముప్పు తిప్పలు పెడు తోంది. స్వచ్ఛమైన గాలి లేక నగర వాసులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వృద్ధులు, పిల్లల పరిస్థితి అయితే మరీ దయనీయంగా మారింది. అనేక ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఇక ప్రజలు బయటకు మిగతా2లో...

# చిరంజీవి ట్రస్ట్‌కు విదేశీ విరాళాలు

- కేంద్రం అనుమతి లభ్యం



**హైదరాబాద్, 28 :** మెగాస్టార్ చిరంజీవి సేవా కార్య క్రమాలను మరింత విస్తరించేందుకు మరో అవకాశం చిక్కింది. చెప్పన వసరం లేదు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వేలాది మందికి మిగతా2లో...

# యంగ్ ఇండియా స్కూల్స్ కాదు..

● పురుగులన్నం లేకుండా కాపాడండి
● ఎక్స్ వేదికగా హరీష్ రావు డిమాండ్



**హైదరాబాద్,నవంబర్ 28 :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు ఏర్పాటు మిగతా2లో...



# అధికారాలను హరించేదిగా కేంద్ర విత్తన బిల్లు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్,నవంబర్ 28 :** రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను హరించే విధంగా కేంద్ర విత్తన బిల్లు ఉందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు. కేందప్రభుత్వం తీసుకువచ్చిన విత్తన ముసాయిదా బిల్లుపై మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు.. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీలో మిగతా2లో...

# హైదరాబాద్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి: కిషన్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్ 28 :** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వచ్చే ఏడాదిలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి శుక్రవారం కేంద్రమంత్రి పరిశీలించారు. హైదరాబాద్‌లోని అన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది అందుబాటులోకి తెస్తామన్నారు. హైటెక్ సిటీతో పోటీపడే విధంగా అక్కడి రైల్వే స్టేషన్‌ను మిగతా2లో...



2లో

# పంచాయితీ ఎన్నికలకు లైన్ క్లీయర్

- ఈ దశలో స్టే విధించలేమని స్పష్టీకరణ
- తామే ఎన్నికలు నిర్వహించాలని..స్టే ఎలా విదిస్తాం
- పిటిషనర్‌ను ప్రశ్నించిన ధర్మాసనం

నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక




## అమరావతి పునర్నిర్మాణం సంతోషదాయకం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థికంగా భరోసా ఉండాలన్న నిర్ణయంతోనే ఇవాళ పీఎస్‌యూ సంస్థలు ప్రధాన కార్యాలయాలు వస్తున్నాయి. 5 ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా సంస్థలు ఇక్కడ ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాయి. ఫై÷నాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఒకే చోట బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు ఉండటం అభినంద నీయం అని నిర్మల అన్నారు.రాజధాని నిర్మాణంలో రైతుల త్యాగాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదు. బ్యాంకుల న్నీ రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవటం బాధ్యత.
బ్యాంకులు కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడానికే పరిమితం కావొద్దు. దానిని మించి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని సూచించారు. 25 కోట్ల మందిని ఇప్పటి వరకూ దేశంలో దారిద్య్రరేఖ నుంచి బయటకు వచ్చారు. ధృతరగతి ఆస్పిరేషన్స్ కూడా పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి.రైతులు దేశానికి పౌష్టికాహారం అందిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి అరటి, తమిళనాడు నుంచి కొబ్బరి ఢిల్లీ , ముంబై లాంటి ప్రాంతాలకు రైళ్లలో తరలుతున్నాయి. అలాగే ఇతర పంటలకూ ఈ తరహా మార్కెటింగ్ సౌలభ్యాలు ఉంటే వారికి ఆర్థిక ప్రయోజనాలు అందుతాయన్నారు. రాయలసీమలో ఉన్న 9 జిల్లాల నుంచి ఉద్యాన ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల మార్కెట్ లకు తరలించడానికి బ్యాంకులు సహకరించాలి.కేవలం కిసాన్ క్రెడిట్ కార్డుల రుణం ద్వారా ఇది సరిపోదు. ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ లాంటి పరిశ్రమల్ని కూడా ప్రోత్సహించాలని గుర్తుంచుకోండి. భవిష్యత్ ఆలోచనలు, సమీకృత ఐడియాలను బ్యాంకులు కలిగి ఉండాలి.గతంలో మహిళల్ని బీమా ఏజెంటుగా మార్చేందుకు మహిళా సఖి పేరిట కార్యక్రమం ప్రారంభిస్తే అద్భుత ప్రయోజనాలు వచ్చాయి.ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడినా ప్రధాని మోదీ తక్షణం అమోదిస్తారు. విభజన తర్వాత ఇబ్బందులు ఎదుర్కొన్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా సహకరించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, ఏఐ ప్రాజెక్టుల కోసం జిల్లాల్లో ఏఐ శిక్షణ పొందేలా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. కేవలం ఐటీ గురించే కాదు ఆస్ట్రో ఫిజిక్స్ గురించి కూడా కేంద్రం ఆలోచిస్తోంది.. ఏపీ ప్రభుత్వంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో ఫిజిక్స్ సంస్థ ఇవాళ ఒప్పందం చేసుకోవటం సంతోషకరం. ఏడాదిన్నరలో ఏపీ ఫ్యూచరిస్టిక్ కేపిటల్ నగరం అవుతుంది. అమరాతిలో కాస్మోస్ ఎ÷−లానెటోరియం నిర్మించాలని కోరుతున్నా. ఆచార్య నాగార్జునుడు లాంటి శాస్త్రీయ పరిశోధకులు నివసించిన ప్రాంతం ఇదని గుర్తు చేశారు.రేర్ ఎర్త్ మినరల్స్ పై కూడా కేంద్రం ఓ కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ రంగంలో కూడా ఏపీ పనిచేయాలని కోరుతున్నానని ఆమె అన్నారు.

## ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పనితీరు అద్భుతం

(మొదటి పేజీ తరువాయి)

త్యాగం చేసిన రైతులకు ధన్యవాదాలు. ప్రపంచంలో స్ఫూర్తిదాయకమైన ల్యాండ్ పూలింగ్ విధానంలో భూముల పొందిన ప్రాంతం అమరావతి అని గుర్తు చేశారు. రూ.15 వేల కోట్లను రాజధాని పునర్నిర్మాణానికి కేటాయించారు. రూ.1,334 కోట్లతో బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేయడం సంతోషదాయకం. బ్యాంకులు, బీమా కంపెనీల ఏర్పాటుతో 6,556 మందికి ఉద్యోగాలు కూడా వస్తాయన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పేరిట బ్యాంకులు, ఆర్థిక సంస్థల కోసం అమరావతిలో స్థలం కేటాయించాం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసీ, కెనరాబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడీబీఐ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఆప్కాబ్, నాబార్డ్, న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లు వచ్చాయని అన్నారు. సంస్థలన్నీ తమ ప్రధాన కార్యాలయాలను అద్భుతంగా నిర్మించాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ప్రతీ ఇంట్లో మహిళలే ఆర్థిక మంత్రులు. మన దేశానికి కూడా మహిళా ఆర్థిక మంత్రే ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంలో ఆమె అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారు. దేశాన్ని ప్రధాన మంత్రి అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే... ఆర్థికమంత్రి ఆదేస్థాయిలో సహకరిస్తున్నారు. జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ పెరగటంతో పాటు సామాన్యులకూ లబ్ది కలిగిందని బాబు అన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ సంస్థ ఓ కాస్మోస్ ప్లానెటోరియం నిర్మాణానికి ఒప్పందం జరిగింది. ప్లానెటోరియం ఏర్పాటు చేసేందుకు అమరావతిలో స్థలం కూడా కేటాయించాం. ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థ, గతంలో విభజన వల్ల జరిగిన నష్టాల నుంచి ఇప్పుడే గాడిన పడుతున్నాం. ఇంకా ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి సాధించగలం అన్న విశ్వాసం మాకు ఉంది. త్వరలోనే సీడ్ యాక్సెస్ రహదారి కూడా పూర్తి అవుతుంది. 2028 కల్లా నిర్మాణాలు పూర్తి అవుతాయి. 7 జాతీయ రహదారులు, రైల్వేలైన్లు అమరావతికి కనెక్టు అవుతాయి. అమరావతి పూర్తిగా గ్రీన్, బ్లూ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. భారతదేశం గర్వపడేలా అమరావతిని నిర్మాణం చేస్తాం. విట్,ఎస్ఆర్ఎం, బిట్స్ పిలానీ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు అమరావతికి వచ్చాయి. క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటర్ కూడా ఏర్పాటు చేయబోతున్నాం. ఫైనాన్షియల్ డిస్టిక్ట్ ద్వారా ఆర్థిక లావాదేవీలు పెద్ద ఎత్తున జరిగేలా ప్రణాళిక చేశాం. 2047కి భారత్ అగ్రస్థానంలో ఉంటుంది. అందులో ఏపీది కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆశ వదులుకున్న పోలవరాన్ని మళ్లీ రీస్ట్రక్చర్ చేసేందుకు కేంద్రం సహకరించింది. రూ.400 కోట్లతో కట్టిన డయాఫ్రాం వాల్ ధ్వంసం అయితే మళ్లీ రూ.1,000 కోట్లు ఇచ్చి డయాఫ్రాం వాల్ నిర్మాణం చేసేందుకు నిధులిచ్చారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. అలాగే 2028 నాటికి కూడా అమరావతి నిర్మాణాలు పూర్తి అవుతాయి. పరిశ్రమలు రాకుండా పారిపోయిన ఏపీకి మళ్లీ కూటమిపై భరోసాతో పెట్టుబడులు వస్తున్నాయి. రూ.1.37లక్షల కోట్ల పెట్టుబడులతో గూగుల్ విశాఖకు వస్తోంది.
గోదావరి, కృష్ణా నదుల నుంచి వేల టీఎంసీల నీళ్లు సముద్రంలో వృధాగా కలుస్తున్నాయి.పోలవరం నుంచి నల్లమల సాగర్ లింక్ ద్వారా నీళ్లు తీసుకెళ్తే రాయలసీమ సస్యశ్యామలం అవుతుంది. పూర్వోదయ ప్రాజెక్టు కింద ఉదారంగా నిధులు ఇస్తే రాయలసీమ, ఉత్తరాంధ్ర, మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి అవుతాయి. కేంద్ర సహకారం వల్ల చాలా వరకూ రాష్ట్రం రికవర్ అవుతోంది. నిలదొక్కుకుని దేశప్రగతికి, సంపదకు బ్యాక్ బోన్ గా ఏపీ నిలబడుతుందని హామీ ఇస్తున్నాను. కేంద్ర సహకారంతో అమరావతి అన్‌స్టాపబుల్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కెసిఆర్ దొంగదీక్షలతో తెలంగాణ రాలే

(మొదటి పేజీ తరువాయి)

చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తుచేశారు. విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కోట్లాది రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో కేసీఆర్, ఆయన పార్టీకి నూకలు చెల్లిపోయాయని భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం బీజేపీ అడ్డు పడుతోందని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

## యంగ్ ఇండియా స్కూల్స్ కాదు..

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నామని చెప్పుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా నాణ్యమైన ఆహారం అందించలేని పరిస్థితి నెలకొన్నదని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పురుగులతో కూడిన అన్నం అందించిన ఘటనను గుర్తుచేస్తూ, ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు. సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నిసార్లు సమీక్షలు జరిపారో, విద్యార్థులకు కల్తీ ఆహారం పెడుతున్న వారిపై ఇప్పటిదాకా ఎన్ని చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామని అన్న మాటలు ఎక్కడికి పోయాయి? మీ మాటలకు విలువ లేదు, ఆచరణలో దిక్కులేదని హరీష్ రావు విమర్శించారు. పాఠశాలల్లో ఆహార నాణ్యతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, బడిలో చదువుకోవాల్సిన విద్యార్థులే రోడ్ల మీదకు వచ్చి ‘పురుగులన్నం మాకు వద్దు‘ అని నిలదీస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నిం చారు. రెండు సంవత్సరాలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కాంలతోనే నిండిపోయిందని, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టలేదని హరీష్ రావు ఆరోపించారు.

## హైదరాబాద్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి: కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నట్టు చెప్పారు. రూ.35 కోట్లతో రెండు విడతలుగా పనులు జరుతున్నాయని, వచ్చే ఫిబ్రవరి లోపు తొలి విడత పూర్తవుతాయన్నారు. సంక్రాంతి సందర్భంగా 16 ప్రత్యేక రైళ్లు ఇక్కడ ఆపుతామని పేర్కొన్నారు.

## అంబర్‌పేట ఎస్ఐ గన్ మిస్ కేసు

### • కొనసాగుతున్న విచారణ



**హైదరాబాద్,నవంబర్ 28 :** అంబర్‌పేట్ ఎస్ఐ గన్ మిస్సింగ్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. గన్ మిస్సింగ్‌పై ఎస్ఐ భానుప్రకాష్ రెడ్డి పొంతనలేని సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ పెట్టానో గుర్తులేదు అంటూ సమాధానాలు ఇస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భాను ప్రకాష్ ఐదు నెలల క్రితమే గన్‌ను మిస్ చేశాడు. జర్నీలో ఎక్కడో బ్యాగ్ పోగొట్టుకున్నా అని చెబుతూ వచ్చాడు. అయితే గత ఐదు నెలల నుంచి గన్ మిస్ అయిన విషయాన్ని పై అధికారులకు చెప్పకుండా ఎస్ఐ దాచిపెట్టినట్లు తెలుస్తోంది. మరొక ఉద్యోగం రావడంతో ఏపీకి వెళ్లేందుకు ఎన్వోసీని ఎస్ఐ అడుగగా.. సర్వీస్ రివాల్వర్ ఇవ్వాలని వారు సూచించారు. దీంతో అసలు బండారం బయటపడింది. ఎస్ఐ భానుప్రకాష్ తన గన్‌ను మిస్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో అంబర్‌పేట్ పోలీసులు ఇన్వెస్టిగేషన్ కొనసాగుతోంది.రోవైపు పోలీసు శాఖకు మచ్చ తెచ్చే విధంగా ఎస్ఐ ప్రవర్తించినట్లు తెలుస్తోంది.

## గోవాలో 77 అడుగుల శ్రీరాముడి కంచు విగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

తనకున్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. ప్రజలు తమ సంస్కృతితో మమేకమయ్యేందుకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మఠం 550వ వార్షికోత్సవంపై ఆర్గనైజేషన్ కమిటీ జాయింట్ కన్వీనర్ ఎస్ ముకుంద్ కామత్ మాట్లాడుతూ, 15,000 మంది ఈ ఈవెంట్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. శంకర్ మహదేవన్, అనూప్ జలోటా తదితర ప్రముఖ కళా కారులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్టగాలి జీవోత్తం మఠం తొలి సారస్వత బ్రాహ్మిణ్ వైష్ణవ మఠమని పీఎంఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. దక్షిణ గోవాలోని పార్టగాలిలో మఠం ప్రధాన కార్యాలయం ఉంది. 13వ శతాబ్దంలో జగద్గురు మధ్వాచార్యులు స్థాపించిన ద్వైత సిద్ధాంతాన్ని ఈ మఠం అనుసరిస్తుందని పేర్కొంది.

## ఢిల్లీ కాలుష్యంపై ప్రణాళిక ఏదీ..?

(మొదటి పేజీ తరువాయి)

రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ప్రస్తుతం వాతావరణం మరింత దారుణంగా తయారైంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని ఢిల్లీ వాసులు కలిసి తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. ఢిల్లీలో జీవించలేక పోతున్నామని వాపోయారు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఢిల్లీలో అత్యవసర ఆరోగ్య పరిస్థితిని విధించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఢిల్లీ కాలుష్యంపై చర్చ జరగాల్సిందేనని కోరారు. నేను కలిసిన ప్రతి తల్లి నాకు ఒకటే చెప్పారు. బిడ్డలు విషపూరిత గాలిని పీల్చుకుంటున్నారని. నీరసించి పోవడమే కాకుండా భయపడు తున్నారని చెప్పారు. ఆందోళనగా ఉంటున్నారని వాపోయారు. మోడీ జీ.. భారతదేశ పిల్లలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మీరెలా మౌనంగా ఉండగల్గుతున్నారు? మీ ప్రభుత్వానికి ఎందుకు అత్యవసర ప్రణాళిక లేదు. జవాబుదారీతనం లేదా? అంటూ రాహుల్ గాంధీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితిని పరిష్కరించడానికి దేశానికి ఒక కార్యాచరణ ప్రణాళిక అవసరమన్నారు. మన పిల్లలు స్వచ్ఛమైన గాలికి అర్హులు− సాకులు, పరధ్యానాలు కాదని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చర్చ జరపాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. డిసెంబర్ 1 నుంచే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. నవంబర్ 30న ఆల్ పార్టీ మీటింగ్ జరగనుంది.

## చిరంజీవి ట్రస్ట్‌కు విదేశీ విరాళాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సహాయం అందించారు. అయితే ఆయన సేవాగుణం నుంచే ఉద్భవించినదే ‘చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్‘. దాదాపు 27 ఏళ్లుగా ఈ సంస్థ ద్వారా బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ సేవలతో ఎంతో మంది రక్తం, నేత్రాలు పొంది పునర్జీవనం పొందుతున్నారు. కరోనా సమయంలో కూడా ఈ ట్రస్ట్ విశేష సేవలను అందించింది. తాజాగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. కేంద్ర హోంశాఖ ఒక శుభవార్తను ప్రకటించింది. చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఎఫ్‌సీఆర్ఏ కింద నమోదు చేసుకునేందుకు కేంద్ర హోంశాఖ అవకాశం కల్పించింది. దీనిద్వారా ఈ ట్రస్ట్ ఇకపై విదేశాల నుంచి కూడా విరాళాలు తీసుకునే వెసులుబాటును పొందింది.

## పంచాయితీ ఎన్నికలకు లైన్ క్లియర్

**హైదరాబాద్,నవంబర్ 28 :** పంచాయతీ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. సబ్ క్యాటగిరీ రిజర్వేషన్ లేనందుకు మీరు ఎన్నికలు రద్దు చేయాలని కోరుకుంటున్నారా..? అని పిటీషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ జీవో− 46పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. 42 శాతం రిజర్వేషన్ జీవో విచారణ సమయంలో పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని తామే చెప్పినట్లు హైకోర్టు గుర్తు చేసింది. గతంలో 2009లో ఇదే తరహా పరిస్థితి వచ్చినప్పుడు జీహెచ్ఎంసీ ఎలక్షన్‌ను రద్దు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలపగా.. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చాక కోర్టుల జోక్యం ఉండకూడదని ఈసీ అడ్వొకేట్ చెప్పుకొచ్చారు. అయితే, ఈ దశలో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని మరోసారి స్పష్టం చేసింది. తామే ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించి, తామే స్టే ఎలా ఇస్తాం. అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో డెడికేటెడ్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేసి కాపీ ఇవ్వాలని పిటిషనర్ న్యాయవాది కోరారు. అందుకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. సబ్ కేటగిరి రిజర్వేషన్లపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆరు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం హుకుం జారీ చేసింది. తదుపరి విచారణను 8 వారాలకు వాయిదా వేసింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరంపై వ్యక్తం చేస్తూ గురువారం వెనుకబడిన కులసంఘాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈక్రమంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. ఎన్నికల ప్రక్రియ మొదలైనందున ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని ప్రశ్నించింది.

## పంచాయితీ ఎన్నికలపై సిఎం ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

సీఎం సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది. మొత్తం ఆరు రోజుల పాటు సీఎం జిల్లాల టూర్ కొనసాగనుంది. ఆరు రోజులు ఆరు జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటించనున్నారు. సీఎం పర్యటన షెడ్యూల్ ఇలావుంటి. 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్, 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం, 3న కరీంనగర్ జిల్లా హుస్నా బాద్, 4న ఆదిలాబాద్, 5న నర్సంపేట, 6న నల్గొండ జిల్లా దేవరకొండలో పర్యటిం చనున్నారు. తెలంగాణలో త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. మొదటి విడత వచ్చే నెల డిసెంబర్ 11, రెండో విడత డిసెంబర్ 14, మూడో విడత డిసెంబర్ 17న ఉంటుంది. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారని తెలు స్తోంది. తాజాగా, సీఎం రేవంత్ జిల్లాల పర్యటన ప్రకటనతో కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత జోష్ నెలకొంది.

## అధికారాలను హరించేదిగా

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. విత్తన ముసాయిదా బిల్లుపై సర్టిఫికేషన్ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలను నియంత్రించాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేకపోతే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విత్తన ముసాయిదా బిల్లుపై అభ్యంతరాలు, సవరణలు రాష్ట్ర ప్రభుత్వం తరపున పంపాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. జిల్లాల వారీగా రైతు సమావేశాలు నిర్వహించి సంబంధిత అధికారులు అభిప్రాయ సేకరణ చేయాలని ఆదేశించారు.

# సైన్స్‌ఫేర్‌లో తృతీయ స్థానం సాధించిన లక్ష్మి కౌముది





చర్చ, కొత్తగూడెం: జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్‌లో వేస్ట్ మేనేజ్‌మెంట్ విభాగంలో స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని లక్ష్మి కౌముది తృతీయ స్థానం సాధించి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా అవార్డు, మెమెంటో, సర్టిఫికెట్‌ను అందుకున్నారు. మూడురోజులపాటు సెయింట్ మేరీస్ పాఠశాలలో జరిగిన ఈ సైన్స్‌ఫేర్‌లో వేస్ట్ మేనేజ్‌మెంట్ కేటగిరిలో లక్ష్మి కౌముది ఇచ్చిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. గుట్టలుగా పేరుకుపోతున్న ప్లాస్టిక్‌ను ఏ విధంగా ఉపయోగకరంగా మార్చుకోవచ్చు అనేది లక్ష్మి కౌముది ఇచ్చిన ప్రదర్శన. ఇళ్లు, షాపులు, పరిశ్రమల నుంచి సేకరించిన చెత్తలో నుంచి ఇనుము, ప్లాస్టిక్‌ను వేరు చేసిన తరువాత ఆ ప్లాస్టిక్‌ను మిషన్ వేసి ముక్కలుగా కట్ చేసి, అక్కడి నుంచి కట్‌చేసిన ప్లాస్టిక్ ముక్కలు హీటింగ్ ఛాంబర్‌లోకి వెళ్తాయి. ఆయొక్క హీటింగ్ ఛాంబర్‌లో కొన్ని రకాల రసాయన ఉత్ప్రేరకాలు కలిపి అత్యధిక ఉష్ణోగ్రతలో ప్లాస్టిక్ కరిగిపోయే విధంగా చేయడం ద్వారా ప్లాస్టిక్ నుంచి గ్యాస్ వెలువడుతుంది. ఆ గ్యాస్ కూలింగ్ ఛాంబర్‌లోకి వెళ్లినప్పుడు దానిని చల్లబరచడం ద్వారా గ్యాస్ అనేది లిక్విడ్‌గా మారి ఆయిల్ ఛాంబర్‌లోకి వెళుతుంది. ఈ విధంగా వచ్చిన ఇంధనాన్ని పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకునే వీలుంది. అదేవిధంగా హీటింగ్ ఛాంబర్‌లో మిగిలిన ప్లాస్టిక్ (కార్బన్ బ్లాక్)ను బూడిదగా వినియోగించి ఇటుకలు వంటివి తయారుచేసుకోవచ్చునని లక్ష్మి కౌముది తెలిపింది. ఈ యొక్క ప్రదర్శనకు గైడ్ టీచర్‌గా ప్రేమకుమారి వ్యవహరించారు. ప్లాస్టిక్ వ్యర్థాన్ని వినియోగించి ఎంతో ఉపయోగకరమైన ఆయిల్‌గా ఎలా మార్చడం అనేదానిపై లక్ష్మి కౌముది ఇచ్చిన ప్రదర్శనకుగాను తృతీయ బహుమతి లభించింది. అదేవిధంగా డ్రాయింగ్ పోటీలోనూ 'వికసిత్ భారత్' అంశంలో లక్ష్మి కౌముది సెకండ్ ప్రైజ్ సాధించింది. కలెక్టర్ చేతులమీదుగా బహుమతి అందుకున్న లక్ష్మి కౌముదిని పాఠశాల హెచ్ఎం సిస్టర్ రూబి, అసిస్టెంట్ హెచ్ఎం సిస్టర్ నిర్మల, తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, రజని అభినందించారు.

# ఎమ్మెల్యే జారె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

- ఎన్నికలవేళ గ్రామంలో ఉత్సాహపూరిత వాతావరణం





చర్చ, అశ్వారావుపేట: నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని దబ్బతోగు గ్రామం బిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. గ్రామంలోని పలువురు ముఖ్య నాయకులు, యువ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, వర్గాల వారీగా ఉన్న కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికలు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమక్షంలో భారీగా జరిగాయి. గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జెండాలు ఎగురవేసి కొత్తగా వచ్చిన వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. "గ్రామాభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై నమ్మకం పెరిగిందని గ్రామ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తమ గ్రామ సమస్యలను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి దిశగా స్పష్టమైన చర్యలు చూపుతోందని ప్రజలతో చేరి పని చేసే నాయకత్వం కాంగ్రెస్‌లో ఉందని గ్రామానికి సంబంధించిన రహదారులు, నీటి సదుపాయాలు, విద్యుత్ సమస్యలు, గ్రామపంచాయతీ సేవలు వంటి అంశాల్లో త్వరితగతిన పరిష్కారం వస్తుందనే నమ్మకంతోనే పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. దబ్బతోగు గ్రామంలో చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ప్రజల కోసం పని చేయడమే నా ధ్యేయం అని అన్నారు. దబ్బతోగు గ్రామం అభివద్ధి కోసం ప్రత్యేక పథకాలు రూపొందించామన్నారు. పార్టీ మార్పులు కాదు ప్రజల అభిలాషే ముఖ్యం అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా విధానాలు అమలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ భవిష్యత్‌లో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనేక సమస్యలను గ్రామస్థులు ఎమ్మెల్యేకి వినిపించగా, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ చేరికలతో దబ్బతోగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్సాహం నెలకొంది. గ్రామం మొత్తం కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతుండటంతో ముందుకు జరిగే ఎన్నికల నేపథ్యంలో ఈ చేరికలు పార్టీ బలం పెంచనున్నాయని స్థానిక కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామంలోని పాత, కొత్త కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి కొత్తగా చేరిన వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. కార్యక్రమం గ్రామంలో విజయోత్సాహం కనిపించింది. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం మీద అవగాహన ర్యాలీ

- సమాచార హక్కు పౌరుని హక్కు
- 20 సంవత్సరాలు పురస్కరించుకున్న సమాచార హక్కు చట్టం
- అక్టోబర్ 12 2005 నుంచి అమలులోకి సమాచార చట్టం వచ్చింది..




చర్చ: ప్రతినిధి ఏటూరు/ కుకునూరు: సమాచార హక్కు చట్టం 20 సంవత్సరాల పురస్కరించుకున్న నేపథ్యంలో అసలు ఆర్.టి.ఐ ద్వారా ఏమి తెలుసుకోవచ్చు? ప్రభుత్వ కార్యాలయాలు పనితీరు గురించి ఏ పని ఎప్పుడు చేస్తారు, ఫైల్ ఏ దశలో ఉంది, ఒక ప్రాజెక్టుకు ఆమోదం ఎవరిస్తారు, ఖర్చుల బడ్జెట్ సమాచారం ప్రభుత్వ నిధులు ఎలా ఉపయోగిస్తారు. ఒక రోడ్డు/భవన నిర్మాణం ఎంత ఖర్చు పెట్టారు? టెండర్లు ఎవరికిచ్చారు, ప్రభుత్వ నియామకాలు ఉద్యోగ నియామక ప్రక్రియ ఎలా జరుగుతుంది. మార్కులు మెరిట్ లిస్టు ఎంపిక విధానం వివరాలు, మరియు పలు రకాలప్రభుత్వ పథకాలు %ఎ% లబ్ధిదారులు పెన్షన్లు/రేషన్ కార్డు/సబ్సిడీ ఎందుకు ఆమోదం కాలేదు, లబ్ధిదారుల జాబితా, ఎంపిక పరిమాణాలు. పర్యావరణం భూ సంబంధ మున్సిపల్ సమాచారం. భూమి రికార్డులు బిల్డింగ్ అనుమతులు, పారిశుద్ధ్యం పై చెత్త నిర్వహణ, నీటి సరఫరా, రోడ్డు కాలువలు వివరాలు, పాఠశాలలు, కళాశాలలో బడ్జెట్ నిబంధనలు ఇవన్నీ కూడా సమాచార హక్కు చట్టం ద్వారా భారత పౌరుడిగా సమాచారం తెలుసుకోవచ్చు, భారతదేశంలో సమాచార హక్కు చట్టం పౌరుని హక్కు, ఇది అక్టోబర్ 12 2025 నుంచి అమలులోకి వచ్చింది, ప్రమేయ శాఖకు రాతపూర్వకంగా దరఖాస్తు ఇవ్వవచ్చు రూ" 10 ఫీజు" చెల్లించాలి,30 రోజుల్లో సమాధానంవ ప్రభుత్వ అధికారులు ఇవ్వాలి, సమాచార హక్కు పౌరుని హక్కుగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సమాచార హక్కు చట్టం పురస్కరించుకున్న నేపథ్యంలో, కుకునూరు మండల కేంద్రంలో తాసిల్దార్ కె రమేష్ బాబు కార్యాలయం సిబ్బంది. తాసిల్దార్ కార్యాలయం నుంచి, ర్యాలీగా కుకునూరు ప్రధాన రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో సచివాలయం సిబ్బంది. పలు శాఖల సిబ్బంది సమాచార అవగాహన ర్యాలీ లో పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

- అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి పూలే
- ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 135వ వర్థంతి సభ




చర్చ, పాల్వంచ: భారత ప్రథమ సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు, మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 135 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబిఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సృజన్, నాయకులు ఉమామహేష్, రాజ్ కమల్, రాజేష్, వాసు, బట్టు వినోద్, మమత, కళ్యాణి, వసంత, వందన, నవీనలతో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు, బడుగు, బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం నడుద్దామన్నారు. బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ముందంజ వేయడానికి మహాత్మా జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. పూలే దంపతులు భారత సామాజిక%-%సాంస్కృతిక పునరుజ్జీవనానికి శిల్పులని, వారి స్ఫూర్తితో విద్యార్థులు విద్యలో రాణిస్తూ, స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. సామాజిక వివక్షతపై వారి పోరాటాన్ని గుర్తు చేసి వారు సామాజిక విప్లవ పితామహుడని వారి బాటలోనే బాబాసాహెబ్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి నాయకర్, భారత దేశ చరిత్రలో రిజర్వేషన్ల పితామహుడు సాహు మహరాజ్, నారాయణ గురు లాంటి యోధులు ఉద్యమాలు నిర్వహించి సామాజిక మార్పు కోసం బాటలు వేశారని గుర్తు చేశారు. ఆ మహనీయుల స్ఫూర్తితో మనం స్వేచ్ఛ, స్వతంత్రం, సమానత్వం అనుభవిస్తున్నామని కొనియాడారు.

# స్వచ్ఛందంగా ఎన్నికల్లో పాల్గొనండి పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్





చర్చ:- హుస్నాబాద్: డిసెంబర్ మూడున సీఎం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించే సభా స్థలాన్ని పరిశీలించిన సిద్దిపేట్ పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్సర్పంచ్ అభ్యర్థులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దుస్వచ్ఛందంగా ఎన్నికలలో పాల్గొనండి.విజయ్ కుమార్ సిద్దిపేట పోలీస్ కమిషనర్ డిసెంబర్ 3 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ పర్యటనలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలోని స్థూపం ఏనె వద్ద సభాస్థలిని, హెలిప్యాడ్ పరిసర ప్రాంతాలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తుందని అన్నారు. ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా వాహనాలను ఎక్కడికక్కడ నిలిపి ప్రజలను సభాస్థలికి చేర్చే విధంగా కృషి చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా స్థానిక సంస్థలను దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో సర్పంచ్ పదవులను వేలంపాట వేస్తున్నారని సమాచారం అందుతున్నాయని, అలా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో అందరూ స్వచ్ఛందంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొని పోటీ చేసే అర్హత ఉందని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, అందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, ఏసీపీ సదానందం, సీఐ కె.శ్రీనివాస్, ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, వివిధ శాఖల అధికారులు ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి పూలే - ఎమ్మెల్యే జారె



చర్చ:- దమ్మపేట: మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దమ్మపేట మండలం గండుగులపల్లి తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మహాత్మా పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జారే మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సమాజంలో సమానత్వం విద్య అందరికీ అందుబాటులో ఉండాలని ఆశయంతో ఆయన చూపించిన మార్గం నేటి తరానికి ఎంతో ప్రేరణనిస్తుందని అన్నారు గ్రామాల్లో విద్య మహిళా సాధికారత సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు పూలే గారి ఆశయాలను ముందుకు తీసుకుపోవడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు.

## స్థానిక ఎన్నికల్లో జనసేన పార్టీ సిద్ధం




చర్చ, ములకలపల్లి: స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉన్నట్లు ఆ పార్టీ ఉమ్మడి జిల్లా వర్కింగ్ కమిటీ, పవన్ కళ్యాణ్ సేవా సమితి అధ్యక్షులు ఇనుకుర్తి రాము శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జనసేన కార్యకర్తలు, అభిమానులు కూడా తమ పార్టీ కోసం నిజాయితీగా పనిచేయాలని జనసేన పార్టీ తరఫున అభ్యర్థించారు. పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన పార్టీ కార్యకర్తలు నిస్వార్థంగా, నిజాయితీగా స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఈ ఎన్నికలకు సంబంధించి జనసేనతో కలిసి పనిచేసే పార్టీలతో కలిసి పనిచేయడానికి జనసేన సిద్ధంగా ఉందన్నారు. నిజాయితీగా జనసేన అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, పోటీ చేయదలచుకున్న వ్యక్తులు తమ తమ అభిప్రాయాలను నేరుగా పార్టీ ఆఫీసులో సంప్రదించాలని వివరించారు. మండల అధ్యక్షులు తాటి కొండ ప్రవీణ్, నెంబర్ 6281944188, పార్టీ ఉమ్మడి జిల్లా వర్కింగ్ కమిటీ, పవన్ కళ్యాణ్ సేవాసమితి ఇనుకుర్తి రాము 7989197559 నెంబర్లను సంప్రదించాల్సిందిగా కోరారు.

## సింగరేణి కాంట్రాక్టు జేఏసీ నాయకులపై పెట్టిన కేసు కొట్టివేత

- తప్పుడు కేసులను బనాయించిన సింగరేణి యాజమాన్యం వైఖరి మార్చుకోవాలి



చర్చ, సింగరేణి కొత్తగూడెం: సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై 2017 సంవత్సరంలో సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో చేసిన ధర్నా సందర్భంగా యాజమాన్యం పెట్టిన తప్పుడు కేసులను శుక్రవారం కొత్తగూడెం కోర్టులో న్యాయమూర్తి కొట్టివేసినారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి కొత్తగూడెం కోర్టు చుట్టూ జేఏసీ నాయకులు ఈ కేసును ఎదుర్కోవడానికి తిరగవలసి వచ్చింది. సింగరేణి యాజమాన్యం, అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన కేసు విషయమై కొత్తగూడెం ఫస్ట్ క్లాస్ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు నందు విచారణ జరగగా ఇరువురి వాదనలను విని, కేసు సాక్ష్యాధారాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ కె.సాయిశ్రీ సరైన సాక్ష్యాలు లేనందున కేసును కొట్టివేసినట్లుగా ప్రకటించారు. ఈ కేసులో జేఏసీ నాయకులు గుత్తుల సత్యనారాయణ, యర్రగాని కృష్ణయ్య, నెమ్మెల సంజీవ్, పిట్టల రామచందర్, పెద్ద బోయిన సతీష్, గూడెల్లి యాకయ్య, పి పరమేష్‌లు కేసులో ఉన్నారు. వీరి తరఫున న్యాయవాదులుగా లక్కినేని వెంకట దుర్గారావు, మారపాక రమేష్ వాదించారు. వీరు సమర్థవంతంగా వాదించినందుకు జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ఉపయోగించుకొని హక్కులపై పోరాడుతున్న నాయకులపై తప్పుడు కేసులను పెట్టి సంవత్సరాల తరబడి ఇబ్బందుల పెట్టడం సరికాదని, తమ వైఖరిని మార్చుకోవాలని, తప్పుడు కేసులను ఖండించాలని పిలుపునిచ్చారు.

## దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మండల కన్వీనర్ జుజ్జూరి వెంకన్న బాబు



చర్చ, అశ్వారావుపేట: తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా నవంబర్ 29, 2009 న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించి 11 రోజుల సుదీర్ఘ దీక్షతో తెలంగాణను ఏకం చేసిన కేసీఆర్ డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రం ఇస్తున్నట్లుగా ప్రకటన వెలువడిన తరువాత తన 11 రోజుల దీక్షను విరమించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన ఘట్టమైన ఆ దీక్షను గుర్తు చేస్తూ నవంబర్ 29వ తేదీన 'దీక్ష దివస్'గా జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున కార్యక్రమం చేయాలని భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు శనివారం దీక్ష దివస్‌ను కొత్తగూడెంలోని జిల్లా పార్టీ కార్యాలయం నందు పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి మండలంలోని పార్టీ శ్రేణులు అందరూ పెద్ద ఎత్తున హాజరు కావాలని నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు పిలుపునిచ్చారు. అశ్వారావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులందరూ దీక్ష దివస్ జరగబోయే కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ జుజ్జూరి వెంకన్న బాబు కోరారు.

## సరిహద్దు చెక్ పోస్టులు ఏ.సి.పి ఆకస్మిక తనిఖీ



చర్చ, సత్తుపల్లి: ఎన్నికల నియమావళి చేరువ అవడంతో నియోజకవర్గ పరిధిలోని ఆంధ్ర సరిహద్దు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ (ఐ.పి.ఎస్) ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా పోలీస్ బృందం పనితీరు, వాహనాల తనిఖీలు, సిబ్బంది కేటాయింపులు, వీడియోగ్రఫీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెక్ పోస్టుల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అప్రమత్తంగా నిర్వహించాలని, తనిఖీల సమయంలో పారదర్శకంగా వ్యవహరించాలని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే తక్షణమే స్పందించాలని ఎస్.ఎస్.టి బృందాలను ఆదేశించారు.

## స్థానిక ఎన్నికల నామినేషన్ సెంటర్లను పరిశీలించిన సీ.ఐ నాగరాజు



చర్ల:- అశ్వారావుపేట :స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అశ్వారావుపేట మండల పరిధిలోని జరగబోయే గ్రామ పంచా యతీ ఎన్నికల కొరకు 27 పంచా యతీ లకు గాను ఈ నెల 30 వ తేదీ నుండి మూడు రోజుల పాటు సర్పంచ్ మరి యు వార్డు మెంబర్ల నామినేషన్స్ స్వీకరణ కొరకు ఏర్పాటు చేయబడిన నారంవారిగూడెం కాలని, ఉట్లపల్లి, జమ్మిగూడెం, వినాయకపురం, అనంతారం, తిరుమలకుంట, నందిపాడు, కన్నాయిగూడెం పలు పంచాయతీ కార్యాలయాలను అశ్వారావుపేట సిఐ నాగరాజు రెడ్డి మరియు ఎస్ఐ అఖిల సిబ్బందితో కలిసి నామినేషన్ సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లు గురించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. మండల పరిధిలో స్థానిక సంస్థలు ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున నాయకులు ప్రజలు అందరూ కూడా ఎన్నికల నియమావళిని పాటించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా 100 కు కాల్ చేసి సేవలను వినియోగించుకోవాలి అని తెలిపారు.


## కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ పోటీలు ప్రారంభం






చర్ల, సింగరేణి కొత్తగూడెం:కోలిండియా స్థాయి ఇంటర్ కంపెనీ కబడ్డీ పోటీలు శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్‌నందుగల ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో ప్రారంభ మయ్యాయి. ఈ పోటీల ప్రారంభోత్సవ వేడుకకు గుర్తింపు సంఘం ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ అన్ని ఏరియా ల్లో క్రీడాకారులకు కబడ్డీ ప్రాక్టీస్ చేసుకు నేవిధంగా సింతటిక్ కోర్టు ఏర్పాటుచేయాలని కోరారు. అదేవిధంగా కబడ్డీ, హాకీ, క్రికెట్ లాంటి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ఒకవేళ గాయాలైతే వారికి యాజమాన్యం వేతనం ఆలస్యంగా చెల్లించడంవల్ల కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, వారికి ప్రతినెల వేతనం త్వరగా చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాల్లో స్పోర్ట్స్ సూపర్‌వైజర్స్‌ను నియమించాలని కోరారు. 8 కోల్ మైన్స్ కంపెనీ క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారని, క్రీడాస్ఫూర్తితో మంచి ఫలితాలు సాధించాలిని కోరుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జునరావు, జె.గట్టయ్య, వీరస్వామి, కత్తర్ల రాములు, సందబోయిన శ్రీనివాస్, మధు కృష్ణ, కమల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన చర్చ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



చర్ల, సత్తుపల్లి:సత్తుపల్లి మున్సిపాలిటీ కొమ్మేపల్లి కాలనీలో సింగరేణి సహకారంతో నిర్మాణం పూర్తి చేసుకున్న చర్చిని శుక్రవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ, సింగరేణి జిఎం, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సింగరేణి పీవో ప్రహ్లాద్, సింగరేణి అధికారులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకులు ఉడతనేని అప్పారావు, చల్లగుళ్ళ కృష్ణయ్య, కమల్ పాషా, కొమ్మేపల్లి కాలనీ, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, చర్చ్ కమిటీ, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



చర్ల, సత్తుపల్లి:స్థానిక రావి వీర వెంకయ్య భవనంలో సిపిఎం సత్తుపల్లి పట్టణ, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికై జీవితాంతం పోరాడిన మహోన్నత సంస్కర్త జ్యోతిరావు పూలే అని అన్నారు. భారత సామాజిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. కులవివక్ష నిర్మూలన, సమానత్వ స్థాపన కోసం పూలే చేపట్టిన ఉద్యమాలు దేశానికి దిక్సూచిలాంటివని ఆయన అన్నారు. సమాజ మార్పుకు చదువు ప్రధాన మార్గమని భావించిన పూలే, ప్రత్యేకించి అణగారిన వర్గాల బాలికల విద్యార్థి హక్కుల కోసం పాఠశాలలను స్థాపించటం ఆయన దూరదృష్టికి నిదర్శనమని గుర్తుచేశారు. పట్టణ కార్యదర్శి కొలిగిపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేకి తొలి మహిళా గురువు స్థానాన్ని కల్పించిన విద్యోద్యమ నేతగా జ్యోతిరావు చేసిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. సమానత్వం, మానవ హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ప్రజలకు ప్రేరణగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, కువ్వారపు లక్ష్మణ్ రావు, బెజవాడ లక్ష్మీనారాయణ, అస్సావత్ కృష్ణ, బడే, సంతోష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



నల్గొండ ప్రతినిధి చర్ల :నకిరేకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నేడు కట్టంగూర్ మండలంలోని నల్లకుంటబోల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశంగారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పొన్నెబొయిన నరేశ్, యాదయ్య, ఉపేందర్ రఘుపతి, ప్రశాంత్, వెంకన్న, అంజయ్య, లింగయ్య, జానయ్య, సందీప్, కృష్ణయ్య, శివ తదితరులు పార్టీలో చేరారు.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై అహర్నిశలు కృషి చేస్తామని వారు తెలిపారు..

# బిజెపి ఆధ్వర్యంలో ఎన్నికల సమావేశం







చర్ల:- హుస్నాబాద్: పట్టణంలో మండల బిజెపి గ్రామీణ అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ ఆధ్వర్యంలో బిజెపి ఎన్నికల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి జిల్లా

మాజీ అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామగోపాల్ రెడ్డి, హుస్నాబాద్ ఎన్నికల ఇన్చార్జి లక్కిరెడ్డి తిరుమల ముఖ్య అతిథిగాహాజరయ్యారు.ఈ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాలనుండి నుండి గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, కేవలం కేంద్ర ప్రభుత్వం నుండి మూడు వేలకోట్ల నిధుల సమయం అయిపోతుందనే ఉద్దేశముతో ఆట్టి నిధులను రాబట్టడానికి మాత్రమే గ్రామపంచాయతీ ఎన్నికలు ఆగమేఘాలమీద నిర్వహిస్తున్నారని ఆరోపించారు.తెలంగాణలోని గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహించకపోవడంతో గ్రామాలలో అభివృద్ధి పారిశుద్ధ్యం కుంటుబడిందని, ఏనాడు రాష్ట్రప్రభుత్వం గ్రామాలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంచే నిధులు సిద్దిపేట హుస్నాబాద్ హైవే రోడ్డు మరియు గ్రామీణ ప్రాంతాలలో డబుల్ రోడ్లు మంజూరయ్యాయని తెలిపారు. బిజెపి కేంద్రంలో ఏర్పాటయిన నాటి నుండి ఉచితంగా పేద ప్రజలకు బియ్యం అందిస్తుందని, అందులో కేజీకి 35 రూపాయలకు గాను 33 రూపాయలు కేంద్ర ప్రభుత్వం, కేవలం రెండు రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలియజేశారు. గ్రామాలలోవై కుంరధామాలు నిర్మించిందని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభ్యర్థులను ప్రతి గ్రామంలో, ప్రతి తండాలో ప్రతి గ్రామపంచాయతీ బరిలో నిలుస్తారని, ఏకగ్రీవంగా బిజెపి అభ్యర్థులను ఎన్నుకున్నట్లయితే అట్టి గ్రామానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరి చేయిస్తారని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. గ్రామాలలో బిజెపి సర్పంచ్ అభ్యర్థులను ప్రజలను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు మాజీ మండల అధ్యక్షులు వెల్దండి రాజేంద్రప్రసాద్, వేముల ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొమ్మగాని సతీష్ , మాజీ ఎంపీటీసీ కుంట మల్లయ్య, నాయకులు పూదరి కిష్టయ్య, బైరి అరుణ్, నెల్లి శ్రీనివాస్, ఇటికాల కుమారస్వామి, కొలిపాక కిరణ్, పిట్టల సంతోష్, ప్రశాంత్, సందీప్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# చర్ల ఆసుపత్రి సేవలు భేష్

- జిల్లా ఆసుపత్రుల సేవలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు
- టీవీవీపీ కమీషనర్ అజయ్ కుమార్








చర్ల, భద్రాద్రి కొత్తగూడెం:ఏజెన్సీ ప్రాంతమైనప్పటికీ భద్రాద్రి జిల్లాలోని టీవీవీపీ ఆసుపత్రులలో అద్భుతమైన సేవలు అందుతున్నాయని , జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో డీసీహెచ్ డాక్టర్ రవి బాబు, వివిధ ఆసుపత్రి సూపరింటెండెంట్‌లు, వారి సిబ్బంది చాలా కష్టపడి పనిచేస్తూ జిల్లాకి రాష్ట్ర స్థాయిలో గొప్ప పేరు తెస్తున్నారని, ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని టీవీవీపీ కమీషనర్ డాక్టర్ అజయ కుమార్ తెలిపారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మెరుగైన సేవలకు కారణమైన వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తో కలిసి పాల్వంచలో గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఇటీవల చర్ల ఆసుపత్రిలో రెండు కిష్టమైన రోగులకు ఎంతో నేర్పుగా వైద్యం అందించి కోన ఊపిరితో ఉన్న నెలలు నిండని కవల పిల్లలు ఉన్న గర్భిణిని నార్మల్ డెలివరీ చేసి తల్లితో పాటు 1.1 కెజిల బరువుతో పుట్టిన ఇద్దరు ఆడ శిశువులను కాపాడటం అభినందనీయమన్నారు. కిడ్నీ, కాలేయం, ఊపిరితిత్తులు సరిగా పనిచేయక 40 వేల తెల్ల రక్త కణాలు ఉండి కొన ఊపిరితో ఉన్న ఒక 70 ఏళ్ల వృద్ధుడికి నాణ్యమైన వైద్యం అందించి కాపాడిన విషయం పలు జాతీయ వార్త పత్రికల్లో కూడా రావడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతాల్లో సైతం అందుతున్న మెరుగైన వైద్య సదుపాయాలపై ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తు సంతృప్తి వ్యక్తం చేస్తూ, చర్ల సిబ్బందిని అభినందిస్తూ తన సందేశం తెలపాలని చెప్పారన్నారు. దీనిలో భాగంగానే తాను ప్రత్యేకంగా జిల్లాకు వచ్చినట్లు చెప్పారు. జిల్లాలో చర్లతోపాటు మణుగూరు, అశ్వారావుపేట, ఇల్లందు, భద్రాచలం ఆసుపత్రుల్లో సైతం అద్భుతమైన వైద్య సేవలు అందుతున్నాయని, డెలివరీల సంఖ్య బాగా పెరిగిందని, స్పెషలిస్ట్ వైద్యుల సేవలు జిల్లా నలుమూలల అందుబాటులో ఉండడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన తెలిపారు. ఇటీవల వచ్చిన కేంద్ర బృదం సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేసిందని చెప్పారు. ఇతర ఏ జిల్లాలోనూ ఈ స్థాయిలో సేవలు లేవని, ఆ ఘనత భద్రాద్రి జిల్లాలో ఆసుపత్రులకే దక్కిందని, అందుకు జిల్లా కలెక్టర్ అందిస్తున్న ప్రోత్సాహం, మద్దతు చాలా కీలకమని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ చర్లలాంటి ప్రాంతాల్లో అమోఘమైన వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ ఇతర ప్రాంతాల్లో సైతం మంచి సేవలు అందిస్తున్న సిబ్బందికి ప్రజల నుండి, ప్రజాప్రతినిధుల నుండి మంచి ఫీడబాక్ ఉందని తెలిపారు. ఆసుపత్రుల అవసరాలకి తనను ఎప్పుడైనా సంప్రదించవచ్చని సిబ్బందికి సూచించారు. ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన సేవలు ఏజెన్సీ ప్రజలకు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు, జిల్లాలోని వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అంతర్జాల కథా సదస్సుకు పోతురాజుకు ఆహ్వానం






చర్ల, సత్తుపల్లి:ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' ఆధ్వర్యంలో నవంబర్ 30వ తేదీన జరిగే అంతర్జాతీయ అంతర్జాల బాల సాహిత్య భేరీలోపాల్గొనడానికి బాల సాహిత్య రచయిత ఆవుల పోతురాజుకు ఆహ్వానం అందింది.తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ శతాధిక బాల రచయితల సమ్మేళనాన్ని ఈనెల ముప్పైన 'బాల సాహిత్య భేరీ'పేరుతో నిర్వహిస్తున్నది.అంతర్జాల వేదికగా నిర్వహించే ఈ కార్య క్రమంలో ప్రపంచ వ్యాప్తంగా వందకు పైగా బాల సాహితీవేత్తలు పాల్గొంటున్నారు.సత్తుపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుచున్న పోతురాజు ఆరోజున జరిగే బాల సాహిత్య భేరీలో ప్రథమంగా కథల విభాగాన్ని నిర్వహిస్తున్నారు.ఇందులో పాల్గొనే రచయితలు ఇరవై ఆరుగురు తాము రాసిన కథలలో ఒక దానిని చదివి వినిపిస్తారు.ఆవుల పోతురాజు తాను రచించిన'నాన్నే నా హీరో' పుస్తకం నుండి ఒక కథను చదివి వినిపిస్తారు.ం

ఈ మేరకు తానా అధ్యక్షులు డాక్టర్ నరేన్ కొడాలి,నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర,సమన్వయ కర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ నుండి పోతురాజుకు ఆహ్వానం అందింది. అరుదైన ఈ అవకాశాన్ని దక్కించుకున్న పోత ంరాజును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కే సోందు,తెలుగు ఉపాధ్యాయిని ఎం.రమాదేవి, గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాంకులు రామ కృష్ణ, మధుసూదన రాజులతో పాటు పాఠశాల ఉపాద్యాయులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

# వంట గదిలో గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలి

- హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ
- బాలికల కళాశాలలో వంట గ్యాస్ వాడకం పై అవగాహన సదస్సు







చర్ల, పాల్వంచ:గ్యాస్ పొయ్యి వాడుతున్న ప్రతి ఒక్కరి ఇంట్లో గాలి వెలుతురు సరిగ్గా ఉండేలా చూసుకోవాలని, రెగ్యులేటర్, గ్యాస్‌పైప్‌ను ప్రతినిత్యం పరిశీలించాలని హెచ్‌పి గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మినారాయణ సూచించారు. మండల పరిధిలోని కేఎస్‌పి రోడ్‌లో గల తెలంగాణ మైనార్టీ మహిళా జూనియర్ కళాశాలలో పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గ్యాస్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ 2021 సంవత్సరానికి ముందు గ్యాస్ కనెక్షన్ తీసుకున్నవారికి, ఐదేళ్లు దాటిన అందరికీ రూ.190 రూపాయలు తీసుకొని పైపు బదిలాయించి, గ్యాస్ నెంబర్‌కు హెచ్‌పి గ్యాస్ ప్యాకేజీలో పైపు తేదీని అప్‌డేట్ చేపడుతుందన్నారు. ఒకవేళ పైపు వినియోగానికి పనికిరాకుండా ఉన్నా, వినియోగ కాలపరిమితి ముగిసినా దానిని బదిలాయించి కొత్త సురక్ష పైప్ బిగించుకోవాలని సూచించారు. ఇంట్లో అనుకోకుండా గ్యాస్ లీకేజీ వలన ఏమైనా ప్రమాదాలు జరిగిన యడల కేంద్ర ప్రభుత్వ చమురు సంస్థ హెచ్‌పిసిఎల్ నిబంధనల ప్రకారం వినియోగదారుడికి జరిగిన నష్టానికి ఇన్సూరెన్స్ లబిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే గ్యాస్ సిలిండర్ పొందాలన్నారు. మెకానిక్ ఇచ్చే సూచనలు పాటించి గ్యాస్ వల్ల జరిగే ప్రమాదాలు నివారించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ ప్రకాశ్, కంప్యూటర్ ఆపరేటర్ నరేష్, డెలివరీ బాయ్ వినాయక రాజు, కళాశాల ప్రిన్సిపల్ బిపాషా, లెక్చరర్‌లు రాధ సుమలత, వీనస, శ్రీవాణి, పార్వతి, వార్డెన్ అస్మా, హెడ్ కుక్, హెల్పర్లు పాల్గొన్నారు.

నిజాలు నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

శనివారం,
నవంబర్ 29, 2025



## కొండరెడ్ల కుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకొని రావడానికి ఐటీడీఏ ప్రత్యేక చర్యలు

- ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్







చర్చ:- దమ్మపేట :మారుమూల ప్రాంతాలలో నివసించే కొండరెడ్ల కుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకొని రావడానికి ఐటీడీఏ ప్రత్యేక చర్యలు తీసుకొని వారికి కావాల్సిన అన్ని వనరులు సమకూరుస్తున్నందున కొండరెడ్ల కుటుంబాలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.

శుక్రవారం దమ్మపేట మండలం పూసుకుంట గ్రామాన్ని సందర్శించిన డేవిడ్ రాజ్ కొండ రెడ్ల కుటుంబాలకు సరఫరా చేసిన సోలార్ లైట్లను, ఆయిల్ ఫామ్ క్షేత్రాలను పరిశీలించిన అనంతరం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశమైన తర్వాత ఆయన మాట్లాడుతూ కొండ రెడ్ల కుటుంబాలకు జీవనోపాధి కోసం ఐటీడీఏ ద్వారా అందిస్తున్న అన్ని వనరులను కొండరెడ్ల గిరిజన కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఆయిల్ ఫామ్ మొక్కలను జాగ్రత్తగా పెంచుకోవాలని, అందులో అంతర్ పంటలుగా కూరగాయలు పండ్ల ఫలాలకు సంబం ధించిన పంటలు వేసుకుని జీవనాధారం పెంపొందించుకోవాలని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆరు ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయినందున వాటిని త్వరలో నిర్మాణం చేపడతామని, ఇద్దరు రైతులకు అందవలసిన మోటార్లు రేపటిలోగా అందిస్తామని, పెండింగ్ లో ఉన్న రైతులకు డ్రిప్పును అమర్చే ప్రక్రియ సోమవారం నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం పూసుకుంట గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను సందర్శించి గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లలకు క్రమ పద్ధతిలో నేర్పించాలని అన్నారు. అనంతరం పిల్లల చేత బోర్డుపై అక్షరమాల మరియు వారి యొక్క తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించి పిల్లల అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కానీ కొందరు పిల్లలు ఇంగ్లీషులోని పదాలు అక్కడక్కడ తప్పులు రాస్తున్నారని అందుకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలని, ముఖ్యంగా చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీఓ వేణు మరియు ఇతర శాఖల సిబ్బంది, గ్రామస్తులు, అధికారులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్ష, అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు పూలే

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య





కొత్తగూడెం : కుల వివక్ష, అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేసిని యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆయనను ఆదర్శనంగా తీసుకొని ప్రస్తుత పరిస్థితిపై నేటితరం పోరాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా అధక్ష్యులు కంచర్ల జమలయ్య అన్నారు. 135వ వర్ధంతి సందర్బంగా సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత సమాజంలో వేళ్ళూనుకున్న కుల వ్యవస్థ, అంటరానితనం మరియు సామాజిక అసమానతలపై రాజీలేని పోరాటం చేసిన నిజమైన సామాజిక విప్లవకారుడు పూలే అని కొనియాడారు. ఆనాటి సనాతన ఆచారాలను ధిక్కరించి, బహుజనులు, దళితులు, మహిళలకు విద్యను అందించడం ద్వారానే వారి విముక్తి సాధ్యమని నమ్మి, పాఠశాలలు స్థాపించిన గొప్ప దర్శినికుడని పేర్కొన్నారు. సత్యశోధక్ సమాజ్ ద్వారా మూఢనమ్మకాలపై ఆయన చేసిన యుద్ధం నేటికీ ఆదర్శప్రాయమన్నారు. నేడు దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, మతోన్మాదం మరియు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలు పూలే ఆశయాలకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి, సామాజిక న్యాయం మరియు సమ సమాజ స్థాపన కోసం పూలే చూపిన పోరాట పంథాలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. పూలే స్ఫూర్తితో రాబోయే కాలంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేయడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, కొక్కెలగడ్డ రామకృష్ణ, కె సోమయ్య, భూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ యువజన సంఘం సేవలు భేష్
## మెజిస్ట్రేట్ రాజమల్లు, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి


- నిరాశ్రయులకు నేతాజీ యువజన సంఘం సాయం
- నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ



పాల్వంచ: సమాజ హితం కోసం తపిస్తున్న నేతాజీ యువజన సంఘం సేవలు భేష్ అని కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి అన్నారు.శుక్రవారం నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో పాల్వంచలోని పెద్దమ్మతల్లి దేవాలయం, సి కాలనీ గేట్, పాల్వంచ బస్టాండ్, తదితర ప్రాంతాలలోని నిరాశ్రయులకు రగ్గులు, బ్రెడ్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసి ఆహార పొట్లాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
మానవసేవే మాధవసేవగా ప్రతి ఏటా చలి కాలంలో రోడ్డు పక్కన ఉంటున్న నిరాశ్రయులు, అభాగ్యులకు నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు.నేతాజీ యువజన సంఘం అందిస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకుని నేటి యువత సేవా భావం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యువత తమ పరిసర ప్రాంతంలోని అభాగ్యులకు తమ సహాయాన్ని అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిలాల్ నాయక్,
ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దర్ భాష, నేతాజీ యువజన సంఘం సభ్యులు ఏవి రాఘవులు, అబ్దుల్ రజాక్, జిల్లేపల్లి స్టాలిన్, సయ్యద్ అక్బర్, ఎండి బాబర్, ఓం ప్రకాష్,ముగిది శ్రీరామ్, ఏం సంతోష్, చిమ్మి నాయుడు, దుర్గాప్రసాద్, ఏరువా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన

- కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి










హైదరాబాద్ బ్యూరో చర్చ నవంబర్ 28 :నరేంద్ర మోదీ గారు ప్రధానమంత్రి అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధి వేగవంతమైంది. రైల్వే లైన్ల నిర్మాణం, స్టేషన్ల ఆధునీకరణ సహా తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో 40 రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ జరుగుతోంది.చర్లపల్లి న్యూ టర్మినల్‌ను ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి చేతుల మీదుగా ప్రారంభించారు.హైదరాబాద్ నగరంలో సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి.. మూడు టర్మినల్స్ ఉన్నాయి. వీటికి తోడుగా చర్లపల్లిలో అదనంగా మరో టర్మినల్ ఏర్పడింది. ఇప్పుడు అక్కడ సేవలు ప్రారంభమయ్యాయి.రూ. 720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ జరుగుతోంది. వచ్చే సంవత్సరం ముగింపులోగా రైల్వే స్టేషన్ పనులు పూర్తి చేసే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం.కాచిగూడ స్టేషన్‌లో రూ. 424 కోట్లతో ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయి.

ఎంఎంటీఎస్ వంటి ఇతర సబర్బన్ ట్రైన్లు ఇక్కడ ఆగేలా, ఆధునికంగా పోటీ పడేలా హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను రూ. 26 కోట్లతో ఫస్ట్ ఫేజ్‌లో, అలాగే సెకండ్ ఫేజ్‌లో రూ. 10 కోట్లతో అప్రోచ్ రోడ్లు, కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నాం. మొత్తం రూ. 35 కోట్లతో హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో ప్రతి రోజు 62 సబర్బన్ ట్రైన్లు, ఎంఎంటీఎస్ ట్రైన్లు ఆగుతున్నాయి. హైదరాబాద్, నాంపల్లి, సికింద్రాబాద్, బొరబండ, ఫలక్‌నుమా వంటి స్టేషన్లకు ఈ స్టేషన్ నుంచి కనెక్టివిటీ ఉంది. ఇప్పుడు మరింత కనెక్టివిటీ, మరింత సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.ప్రతిరోజు ఈ స్టేషన్ ద్వారా సుమారు 5,400 మంది ప్రయాణికులు సేవలు వినియోగించుకుంటున్నారు. ఆధునీకరణ అనంతరం ప్రయాణికుల సంఖ్య మరింత పెరగనుంది.4 లిఫ్టులు, 2 ఎస్కలేటర్లు, ఆధునిక వెయిటింగ్ రూమ్స్, దివ్యాంగులకు అనుకూలమైన సౌకర్యాలతో హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేపడుతున్నాం.

ఈ పనులన్నీ వచ్చే సంవత్సరం ఫిబ్రవరి లోపల ఫస్ట్ ఫేజ్ ౦ వెస్ట్ సైడ్ పనులు పూర్తవుతాయి.ఉద్యోగులు, భవన నిర్మాణ కార్మికులు, టూరిజం వంటి విభాగాల ప్రయాణాలకు ఈ రైల్వే సేవలు జంట నగరాల్లో ఎంతో ఉపయోగపడతాయి. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి ఆకాంక్ష.హైటెక్ సిటీ నుంచి ముంబై, కాజీపేట, విశాఖపట్నం వంటి స్టేషన్లకు వెళ్లే రైళ్లు దసరా సమయంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఇక్కడ ఆపడం జరిగింది.సుమారుగా 16 స్పెషల్ ట్రైన్లు సంక్రాంతి పండుగ సమయంలో వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఇక్కడ ఆగబోతున్నాయి. మరిన్ని సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో ట్రయల్ బేసిస్‌లో ఇక్కడ మరిన్ని రైళ్లు ఆపబోతున్నాం.

తెలంగాణలో 40 రైల్వే స్టేషన్లతో పాటు కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మాణం దాదాపుగా పూర్తయింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల నుంచి కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వెళ్లే భక్తులకు సౌకర్యంగా ఉండేలా త్వరలో ప్రారంభించబోతున్నాం.ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్‌ను యాదాద్రి వరకు పొడిగించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకోసం టెండర్లు జరుగుతున్నాయి.

తెలంగాణలో ఇప్పటికే వందశాతం రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేయడం జరిగింది. వైఫైతో పాటు ఇతర ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నాం.కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో నిర్మిస్తున్న రైల్వే మల్టీ మ్యాన్యుఫాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనులను రేపు పరిశీలించబోతున్నాం.రానున్న రోజుల్లో తెలంగాణలో రైల్వే స్టేషన్లను అద్భుతంగా తీర్చిదిద్ది,
కొత్త రైల్వే లైన్ల నిర్మాణం చేపట్టి అభివృద్ధి కోసం మోదీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. అదేవిధంగా బడ్జెట్‌ను పెద్దఎత్తున పెంచి, ఎవరూ ఊహించని విధంగా నిధులు కేటాయిస్తోంది.

## మేరాజ్ మసీదు కమిటీ అధ్యక్షుడుగా సయ్యద్ మస్తాన్ వలి ఎన్నిక



చర్చ,సత్తుపల్లి:పట్టణంలోని వెంగళరావు నగర్ కాలనీలో గల మేరాజ్ మసీదు కమిటీ నూతన అధ్యక్షుడుగా సయ్యద్ మస్తాన్ వలి ఎన్నికయ్యారు. వెంగళరావు నగర్ కాలనీ మేరాజ్ మసీదు మషూరా కమిటీ పెద్దలు మసీదు కమిటీ అధ్యక్షుడిగా మెరాజ్ మసీదుకు, భక్తులకు సేవ చేయాలనుకునే ఆసక్తి ఉన్న వారి నుండి గత వారం క్రితం దరఖాస్తులు ఆహ్వానించడం జరిగింది. ఆసక్తి ఉన్న పలువురు అభ్యర్థులు మెరాజ్ మసీదు కమిటీ అధ్యక్షుడిగా సేవ చేయడానికి దరఖాస్తులు చేసుకున్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మషూరా కమిటీ పెద్దలు దారఖాస్తుదారులతో పలు దఫాలుగా సంప్రదింపులు జరిపి అందరి ఆమోదంతో సయ్యద్ మస్తాన్ వలీని మేరాజ్ మసీదు కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని శుక్రవారం రోజు ప్రార్ధనల అనంతరం ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన మేరాజ్ మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మేరాజ్ మసీదు కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు వెంగళరావు నగర్ ముస్లిం సోదర సోదరీమణులకు మషూరా కమిటీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. మేరాజ్ మసీదుకు మరియు మసీదుకు వచ్చే భక్తులకు ఎప్పటికీ అందుబాటులో ఉండి అందరినీ కలుపుకుని పోయి మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు.సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పట్టణంలోని పలువురు ప్రముఖులు,పట్టణ ముస్లిం లు కొత్త అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షులు షేక్ సలీం మీర్జా బేగ్,మాజీ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, మహ్మద్ గఫార్ ఖాన్,షేక్ పాషా (మహీంద్రా పాషా), షేక్ ఫజలుర్ రహమాన్, షేక్ సిలార్, షేక్ లాల్ మహ్మద్, షేక్ ఇస్మాయిల్, షేక్ ఖాదర్, మహ్మద్ ముద్దు మరియు వెంగళరావు నగర్ ముస్లిం లు పాల్గొన్నారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు




దేవరకొండ చర్చ ప్రతినిధి :దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు ఉదయం 11 గంటలకు మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా అధ్యక్షుడు సభ్యులతో కలిసి పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చినారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావ్ పూలే ఒక సామాజిక సంస్కర్త, విద్యావేత్త మరియు కుల వ్యతిరేక కార్యకర్త. ఈయన మహిళా విద్య కోసం, సామాజిక సమానత్వం కోసం కృషి చేశారు అని మరియు సత్యశోధక్ సమాజ్ను స్థాపించారు. జ్యోతిరావు పూలే మహారాష్ట్రకు చెందిన సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త మరియు రచయిత. సమాజంలో కుల వివక్షను, లింగఅసమానతలను రూపుమాపాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో సమానత్వం, ప్రేమ, గౌరవం ఉండాలని నమ్మి, ఆయన సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను స్థాపించారు.
మహిళల విద్యను ప్రోత్సహించడం, పేదలు మరియు అంటరానివారి జీవితాలను మెరుగుపరచడం వంటి అంశాలపై కృషి చేశారు అని సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, తాళ్ల సురేష్, భాస్కర్ రెడ్డి, శ్రీనయ్య, వలమల్ల ఆంజనేయులు, వంగూరు వెంకటేశ్వర్లు, ఆదర్శ్, చరణ్, రమేష్, ఆనంద్, శివకుమార్, షేక్ శంశోదీన్, భరత్, రాంబాబు, బారిములు, రాజకుమార్, చక్రపాణి, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి
### సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి "కొరిమి "




కొత్తగూడెం : ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి యాజమాన్యం సంస్థలు పనిచేసే ఉద్యోగులకు క్రీడలు పైన నైపుణ్యాన్ని పెంచుకునేందుకు వీలుగా ప్రాధాన్యతను కల్పించాలని ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో ప్రారంభమైన కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ పోటీలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం ఏరియ రుద్రంపుర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు సింగరేణి ఆధ్వర్యంలో జరుగు కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ వేడుకకు హాజరై మాట్లాడుతూ అన్ని ఏరియాల్లో క్రీడాకారులకు కబడ్డీ ప్రాక్టీస్ చేసుకునేవిధంగా సింతటిక్ కోర్టు ఏర్పాటుచేయాలని కోరారు.అదేవిధంగా కబడ్డీ,హాకీ, క్రికెట్ లాంటి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ఒకవేళ గాయాలపాలయ్యితే వారికి యాజమాన్యం వేతనం ఆలస్యంగా చెల్లించడంవల్ల కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి వారికి ప్రతినెల వేతనం యాజమాన్యం త్వరగా చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాల్లో స్పోర్ట్స్ సూపర్వైజర్స్ ను నియమించాలని కోరారు. పాల్గొన్న 8 కోల్ మైన్స్ కంపెనీ క్రీడాకారుల,క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని మంచి ఫలితాలు సాధించాలిని కోరుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమం లో ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జునరావు, జె.గట్టయ్య,వీరస్వామి,కత్తర్ల రాములు, సందబోయిన శ్రీనివాస్,మధు కృష్ణ,కమల్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో తలెత్తిన బ్యాంక్ ఏకౌంట్ సమస్యని తక్షణమే జిల్లా లెక్టర్ పరిష్కరించాలి

- స్థానిక ఎంపీడీఓ, ఎన్నికల అధికారులు మాకు సంబంధం లేదు అనడం సరైంది కాదు
- కొండా చరణ్ బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు




చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం : బీఎస్పీ పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మండల వ్యాప్తంగా ఎన్నికల నామినేషన్లు వేసే సందర్భంలో నామినేషన్ పత్రానికి జతపరచవలసిన బ్యాంక్ అకౌంట్ ప్రక్రియ సమస్యాత్మకంగా మారిందని దందరగోళంగా తయారైందని అన్నారు ఎన్నికల అధికారులు నూతన బ్యాంక్ అకౌంటు కచ్చితంగా జత పరచాలని చెబుతుండగా బ్యాంకు మేనేజర్లు ఒకసారి గతంలో బ్యాంక్ ఎకౌంట్ ఉంటే నూతన బ్యాంక్ ఎకౌంటు ఇవ్వమని కుదరదని తగేసీ చెబుతున్నారని దీని కారణంగా బ్యాంక్ అకౌంట్ ని తీసుకోలేని పరిస్థితిలో పోటీ దారులు ఉన్నారని అన్నారు. ఈ సమస్యకు పరిష్కారం ఏంటని స్థానిక ఎన్నికల అధికారులను ఎంపీడీవో అధికారిని అడగగా మాకేం సంబంధం లేదని చెబుతున్నారని అధికారులే మాకేం తెలవదానికి సమాధానం చెప్పడం అనేది సరైనది కాదని తక్షణమే ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ స్పందించి బ్యాంక్ అకౌంట్లో సమస్యను పరిష్కరించాలని బ్యాంకు మేనేజర్ల తోటి మాట్లాడాలని అన్నారు ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు పడిగల వెంకట్, ఉపాధ్యక్షులు చన్న%శీ% మోహన్ పార్టీ మండల కోశాధికారి ఎస్కే జహీరుద్దీన్ భాష పార్టీ ప్రధాన కార్యదర్శి సోయం శ్రీమూర్తి సీనియర్ నాయకులు గుర్రాల దుర్గ భవాని,కొండ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

చర్చ
తెలుగు దిన పత్రిక

# కల్వకుంట్ల కవితకు గాయాలు

కామారెడ్డి : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కామారెడ్డిలోని అశోక్ నగర్ రైల్వే గేట్ వద్ద రైల్ రోకో నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేస్తున్న కవితను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఆమెను అరెస్ట్ చేసే క్రమంలో జరిగిన తోపులాటలో కవిత చేతికి స్వల్ప గాయాలయ్యాయి. అనంతరం ఆమెను సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్, బీజేపీలు బీసీ రిజర్వేషన్ల అమలును అడ్డుకుంటున్నాయని, 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు పోరాటం ఆగదని కవిత స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై నిరసన ప్రదర్శన ఉద్రిక్తతకు దారితీసింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో రైల్వే ట్రాక్‌పై రైల్ రోకో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు, జాగృతి కార్యకర్తల మధ్య జరిగిన తోపులాటలో కవిత చేతికి స్వల్ప గాయాలయ్యాయి.. ఆ తర్వాత ఆమెను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ రైల్వే గేట్ వద్ద కవిత, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి రైలు పట్టాలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలంటూ ప్లకార్డులు పట్టుకుని



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళన కారణంగా రైల్వే ట్రాక్‌పై అంతరాయం ఏర్పడటంతో.. కామారెడ్డి పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) సిబ్బంది భారీగా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నిరసనకారులను ట్రాక్‌పై నుంచి తొలగించే ప్రయత్నం చేశారు. మొదట పోలీసులు కవితను సముదాయించే ప్రయత్నం చేసినప్పటికీ.. ఆమె వెనక్కి తగ్గకపోవడంతో, బలవంతంగా అరెస్టు చేసేందుకు ప్రయత్నించారు.కవితతో పాటు జాగృతి నాయకులను పోలీసులు అరెస్టు చేసే క్రమంలో పోలీసులు, జాగృతి కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో, పోలీసులు బలప్రయోగం చేసి కవితను అదుపులోకి తీసుకున్నారు. ఈ పెనుగులాటలోనే కవిత చేతికి స్వల్ప గాయమైంది. వెంటనే ఆమెను అరెస్టు చేసి, సమీపంలోని సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు పోలీసులు అరెస్టు చేసిన అనంతరం కవిత మాట్లాడుతూ.. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలయ్యే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం దక్కకుండా చేసేందు కు కాంగ్రెస్, బీజేపీలు కలిసి కుట్రలు చేస్తున్నా యని ఆమె తీవ్రంగా ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు కేవలం 17 శాతం రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లడం బీసీలను మోసం చేయడమేనని ఆమె విమర్శించారు. అంతేకాకుండా.. ఎంపీలు, ఎమ్మెల్యేలు వెంటనే చేస్తే 42 శాతం బీసీ బిల్లు అమలవుతుందని ఆమె పేర్కొన్నారు.

# ఏదులాపురమును మరో లగచర్లగా తయారు చేయొద్దు



**ఖమ్మం రూరల్, నవంబర్ 28 :** ఎంతో ప్రశాంతంగా ఉన్న ఎదులాపురం మున్సిపాలిటీ ప్రాంతాన్ని మరో లగచర్లగా తయారు చేయవద్దని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గతంలో గిరిజనులకు కేటాయించిన అసైన్డ్ భూములను వివిధ గిరిజన సంఘాల నాయకులు, బాధిత గిరిజన రైతులతో కలిసి పరిశీలించారు. సర్వే నంబర్ 136కు సంబంధించిన భూమిలో గతంలో తాము వేసుకున్న ఫెన్సింగ్, మామిడి, ఆయిల్‌పామ్ మొక్కలను రెవెన్యూ, పోలీస్ అధికారులు బలవంతంగా తీసివేసిన ప్రాంతాన్ని బాధితులు బానోతు కృష్ణ, రామ్మూర్తి సంఘం నాయకులకు క్షేత్రస్థాయిలో చూపించారు. అనంతరం అదే ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్, ఇతర సంఘ నాయకులతో కలిసి రాజేశ్‌నాయక్ మాట్లాడారు.ఒక్కటి కాదు, రెండు కాదు 45 ఏళ్ల కిందట గిరిజనులకు నాటి ప్రభుత్వం అసైన్డ్ పేరుతో భూములు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం వారికి పట్టాదారు పాస్ పుస్తకాలను కూడా ఆ తర్వాత ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 2010 సంవత్సరంలో ఇదే భూమిని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కోవాలని ప్రయత్నం చేసిందని, ఇప్పుడు మరోసారి అదే ప్రయత్నం కొనసాగించడం జరిగిందన్నారు. ఒక్కరోజు ముందుగానే నోటీసులు ఇచ్చి గిరిజనులను భయభ్రాంతులకు గురిచేసి రెవెన్యూ అధికారులు గిరిజనుల భూముల్లో ప్రభుత్వ భూమి స్థలంగా బోర్డు పెట్టడం సరికాదన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన బాధిత గిరిజనుడిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, అదే వ్యక్తి పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండగా ఉద్యోగం నుండి సైతం సస్పెండ్ చేయించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.

# ఇక సర్పంచ్ ఎన్నికలను ఎవ్వరూ ఆపలేరు

**హైదరాబాద్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో పల్లెల్లో సందడి నెలకొంది. ఇప్పటికే మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ మొదలు కావడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి అభ ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అత్యంత వెనుకబడిన కుల సంఘాల ప్రతినిధులు.. జీవో 46పై స్టే ఇవ్వా లని న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. అత్యంత వెనుక బడిన కులాలకు రిజర్వేషన్లు కేటాయించాలని పిటిషనర్ల తరఫున న్యాయవాది గురువారం కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. బీసీలలో ఏబీసీడీ వర్గాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలపై స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది.ఈ దశలో స్టే ఇవ్వలేం.శుక్రవారం (నవంబర్ 28) తెలంగాణ హైకోర్టు ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ మొదలైందని తెలిపింది. ఈ దశలో స్టే విధించలేమని తేల్చి చెప్పింది. గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎందుకు సవాల్ చేస్తున్నారని పిటిషనర్లను ప్రశ్నించింది హైకోర్టు. ఈ విషయంపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంపై తదుపరి విచారణను 8 వారాలకు




వాయిదా వేసింది. హైకోర్టు స్టే నిరాకరించడంతో ఎన్నికల ప్రక్రియకు సజావుగా సాగేందుకు అవకాశం ఏర్పడింది. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం.. డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్14 రెండో విడత, డిసెంబర్ 17న మూడో విడత పోలింగ్ జరగనుంది. ఎన్నికలు సజావుగా సాగేలా లీగల్ సెల్.కాగా, గ్రామ పంచాయతీ ఎన్నికలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యం లో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పంచా యతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్?లో ప్రత్యేక లీగల్ సెల్ ఏర్పాటు చేసింది. ఈ లీగల్ సెల్‌లో సూపరిం టెండెంట్ స్థాయి అధికారులను నియమించింది. ఈ మేరకు పంచాయ తీరాజ్ శాఖ డైరెక్టర్ గురువారం (నవంబర్ 27) ఉత్తర్వులు ఇచ్చారు. అనుకున్న సమయంలోపు ఎన్నికలు సజావుగా పూర్తిచేసే విధంగా ఈ లీగల్ సెల్ పనిచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అందుకోసం లీగల్ సెల్.. జిల్లాలతో సమన్వయం చేసుకోవాలని సూచించింది. గ్రామంలో ఎన్నికలపై హైకోర్టు స్టే..మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం మహబూ బ్‌పట్నం సర్పంచ్ ఎన్నికలపై హైకోర్టు స్టే విధించింది. ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీలకు ఒక సర్పంచ్, మూడు వార్డు స్థానాలు ఎలా రిజర్వ్ చేశారంటూ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. కాగా, ఈ రిజర్వేషన్లు మార్చాలని గ్రామానికి చెందిన యాకూబ్, శ్రీకాంతాచారి, లింగయ్య, విజయ్, వెంకటమల్లు, పోలు నాగయ్య అనే వ్యక్తులు బుధవారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని విచారించిన కోర్టు.. స్టే విధించింది.

# కోదాడ కోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**కోదాడ, నవంబర్ 28 :** కోదాడ నూతన కోర్టు పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే పద్మావతి అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శుక్రవారం కోర్టు నూతన భవన పెండింగ్ బిల్లులు రూ.5 కోట్లు విడుదలైన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా




రోడ్లు, భవనాల అధికారులు, భవన నిర్మాణ కాంట్రాక్టర్ ను బిల్డింగ్ ప్రోగ్రెస్ రిపోర్టు ఇవ్వాలని, ఏ రోజుకు ఆ రోజు పనులు, వారం వారం పనులు ఎంతవరకు జరుగుతున్నాయో రిపోర్టు ఇవ్వాలని, బిల్డింగ్ నిర్మాణ మ్యాప్ ను ప్రదర్శించాలని ఆదేశించారు. పెండింగ్ బిల్లు రూ.5 కోట్లు విడుదలైనందున పనులు వేగవంతం చేయాలన్నారు. 4 కోర్టుల బిల్డింగ్ లో అన్ని సౌకర్యాలు ఉండేలా చూస్తామన్నారు. కోర్టు నిర్మాణం పూర్తి అయ్యేవరకు ప్రతి బిల్లు ఆపకుండా చూస్తానని, పనులు కూడా ఏకకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే కోదాడ కోర్టులో న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు న్యాయస్థానం కావాలని, మోతె మండలాన్ని కోదాడ కోర్టు పరిధిలోకి తీసుకురావాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య,సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు, నాగుబండి కృష్ణమూర్తి, ఈదుల కృష్ణయ్య, సిలివేరు వెంకటేశ్వర్లు,కె.ఎల్.ఎన్. ప్రసాద్, సహాయ కార్యదర్శి నయీమ్,కోశాధికారి కోడూరు వెంకటేశ్వర్లు,బండారు రమేష్ బాబు, వి.ధనలక్ష్మి, హుస్సేన్, నవీన్, చలం, కె.మురళి, గట్ల నర్సింహారావు, సంపేట సుధాకర్, రహీం, బెల్లంకొండ గోవర్ధన్, సీతారామరాజు, దావీదు, మిర్యాల మంగయ్య గౌడ్ పాల్గొన్నారు.

# ఢిల్లీలో తెలంగాణ పోలీసుల ఆపరేషన్

**హైదరాబాద్, నవంబర్ 28:** డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు ఈగల్ టీమ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్, ఎన్‌సీబీ, ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. న్యూఢిల్లీలోని 20 ప్రాంతాల్లో.. గడువు తీరిన 50 మందికిపైగా నైజీరియన్లు ఉంటున్నట్లు గుర్తించింది. వారిని ఈ టీమ్ అదుపులోకి తీసుకుంది. నోయిడా, గ్వాలియర్, విశాఖపట్నం తదితర నగరాల్లో ఈ డ్రగ్స్‌తో సంబంధాలు ఉన్న కీలక నిందితులను అరెస్ట్ చేసింది.నాలుగు ప్రాంతాల్లో 5,340 ఎక్స్ సిటీ మాత్రలు, 250 గ్రాముల కొకైన్, 109 గ్రాముల హెరాయిన్, 250 గ్రాముల మెథాంఫెటమైన్‌ను సీజ్ చేసింది. ఢిల్లీలోని 59 మ్యూల్ ఖాతాలతోపాటు 16 డ్రగ్స్ కేంద్రాలను గుర్తించింది. ఇక నైజీరియాకు చెందిన 107 బ్యాంకు ఖాతాలు ఈగల్ టీమ్ స్తంభింప జేసింది. మల్నాడు రెస్టారెంట్, మహీంద్రా యూనివర్సిటీ కేసులో నైజీరియన్ నిక్‌ను అరెస్ట్ చేసింది.దేశవ్యాప్తంగా ఈ ముఠాతో దాదాపు 2 వేలకు పైగా డ్రగ్స్



వినియోగదారులు,పెడ్లర్లు ఉన్నట్లు ఈగల్ టీం గుర్తించింది. ఢిల్లీ నుంచి డ్రగ్స్ పార్శిళ్లు.. బూట్లు, దుస్తులు, కాస్మోటిక్ వస్తువులు, చెప్పులు మధ్యలో డ్రగ్స్ పెట్టి కొరియర్ ద్వారా సప్లై చేసినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. శ్రీ మారుతి కొరియర్స్, డీటీడీసీ, ప్రొఫెషనల్ కొరియర్స్, షిప్ రాకెట్, ఇండియా పోస్ట్, ఢిల్లీ వేరీ, బ్లూ డార్ట్, ట్రాక్ ఆన్ తదితర కొరియర్స్ నెట్‌వర్క్‌ను ఈ నైజీరియన్ ముఠా ఉపయోగించినట్లు ఈ కేసు విచారణలో బహిర్గతమైంది.మరికొద్ది రోజుల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డ్రగ్స్ కంట్రోల్‌కు ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ డ్రగ్స్ ఆపరేషన్‌ను ఛేదించింది. ఢిల్లీలో అరెస్ట్ చేసిన 50 మందిని హైదరాబాద్‌కు తరలించేందుకు ఈ టీమ్ ఇప్పటికే చర్యలు చేపట్టింది. వీరిని హైదరాబాద్‌కు తరలించిన తర్వాత కోర్టులో హాజరుపరచనుంది. అనంతరం వీరిని మరింత లోతుగా విచారణ జరపనుందని తెలుస్తోంది. ఈ విచారణలో మరిన్నీ కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని ఈగల్ టీమ్ భావిస్తోంది. ఈ విచారణలో వీరు చెప్పే కీలక ఆధారాలతో మరిన్ని అరెస్ట్‌లు జరిగే అవకాశం ఉందని సమాచారం.

# కేసీఆర్ దీక్షపై సోయి లేకుండా మాట్లాడుతున్నారు

**హైదరాబాద్, నవంబర్ 28:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మీద అవాకులు చవాకులు పేలినంత మాత్రాన ఆయన చరిత్ర మారదని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పష్టం చేశారు. 2009 నవంబర్ 29వ తేదీన నాటి టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన దీక్ష ఒక చరిత్ర అని ఆయన అభివరి?ంచారు. ఈ దీక్షపై పలువురు సోయి లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కొత్త



బిచ్చగాళ్లు పొద్దు ఎరగరు అన్నట్లుగా కొంత మంది వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ప్రత్యేక రాష్ట్రం రాకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎక్కడిది?.. తెలంగాణ ప్రభుత్వం ఎక్కడిదంటూ ఈ సందరరేగా ఆ పార్టీ నేతలను తలసాని శ్రీనివాసయాదవ్ సూటిగా ప్రశ్నించారు.శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బతుకమ్మ పేరుతో ఆనాడు తమ ప్రభుత్వం చీరలు ప్రస్తుతం ఇందిరమ్మ చీరలంటూ పేరు మార్చారని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ చీరలు పంపిణీకి కేసీఆర్ తన పేరు పెట్టుకోలేదని గుర్తు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ దీక్షా దివాస్‌ను ఘనంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి తల సారి స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్ర తెలియని వాళ్ళు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ఖాతా తెరిచిన రేవంత్ రెడ్డి

**కొండారెడ్డిపల్లి:** తెలంగాణలో 42 శాతం బిసీ రిజర్వేషన్లపై కొనసాగుతున్న సందిగ్ధత నడుమ గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. గురువారం (నవంబర్ 27) నుంచి తొలి విడత నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో.. గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. సర్పంచ్ పదవులపై కన్నేసిన కొందరు ఆశావాహులు.. పోటీ వద్దంటూ ఏకగ్రీవాల కోసం బేరసారాలు ప్రారంభించారు. గ్రామంలో గుడి, బడి వంటి వాటికి పెద్దమొత్తంలో నిధులిస్తామని చెబుతున్నారు. దీంతో గ్రామాల్లో రాజకీయం వేడెక్కింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరులో సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలుస్తోంది.కొండారెడ్డిపల్లి సర్పంచ్ ఏకగ్రీవం. సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం అయిన కొండారెడ్డిపల్లిలో సర్పంచ్ స్థానం ఎస్సీకి రిజర్వ్ చేశారు. దీంతో సర్పంచ్ పదవి కోసం 15 మంది




పోటీ పడ్డట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గ్రామంలోని పెద్దలంతా కలిసి సర్పంచ్ ఎన్నికను ఏకగ్రీవం చేసినట్లు సమాచారం. అయితే ఎన్నిక ఏకగ్రీవమైనప్పటికీ.. సర్పంచ్ పేరును అధికారికంగా ప్రకటించలేదు. సర్పంచ్ పదవిని ఆశిస్తున్న 15 మందిలో.. ఒకరి పేరును సీల్డ్ కవర్?లో ప్రకటించనున్నారని తెలుస్తోంది. దీంతో సీఎం సొంతూరు కొండారెడ్డిపల్లి లో ఏ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయం సాధి స్తారనే ఉత్కంఠకు తెరపడినట్లైంది. సీఎం రేవంత్ రెడ్డి తన సొంతూరుతో కాంగ్రెస్ పార్టీ ఖాతా ప్రారంభించారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.కొండారెడ్డిపల్లి మాత్రమే కాకుండా ఇప్పటికే కొన్ని గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ గ్రామ సర్పంచ్ స్థానాన్ని ఎస్టీకి రిజర్వ్ చేశారు. అయితే గ్రామంలో ఆ రిజర్వేషన్ కేటగిరీకి చెందిన ఎరుకలి భీమప్ప కుటుంబం మాత్రమే ఉంది. దీంతో ఆ ఫ్యామిలీకి జాక్‌పాట్ తగిలినట్లు అయింది. ఎరుకలి భీమప్పకు భార్య వెంకటమ్మ ఇద్దరు కుమారులు ఎల్లప్ప, మహేష్ ఉన్నారు. రిజర్వేషన్ల ప్రకారం సర్పంచ్‌తో పాటు ఎస్టీ జనరల్, ఎస్టీ మహిళ.. రెండు వార్డు రిజర్వేషన్లు వచ్చాయి. అంటే భీమప్ప కుటుంబం నుంచే సర్పంచ్‌తో పాటు ఇద్దరు వార్డు సభ్యుల ఎన్నిక దాదాపు ఏకగ్రీవమైంది.

# కాంగ్రెస్‌కి కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్న బీసీలు

**హనుమకొండ, నవంబర్ 28:** బీసీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని మల్కాగిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ విమర్శించారు. ఓట్ల కోసం ఆ పార్టీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండలో ఎంపీ ఈటల రాజేందర్ ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. రిజర్వేషన్లపై వెనక్కి తగ్గినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన డిమాండ్ చేశారు. తమకు అన్యాయం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు కత్తులు నూరుతున్నారన్నారు.పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులకు గుర్తులు ఉండవని.. గెలిచిన వారిని కాంగ్రెస్ నుంచి గెలిచారని చెప్పుకుందామని భావిస్తున్నారేమో అంటూ సందేహం వ్యక్తం చేశారు. కానీ కాంగ్రెస్ చేసిన



మోసానికి బీసీలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని...హామీ ఇచ్చేటప్పుడు తెలియదా? అంటూ అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. బీసీల జనాభా ఎంతో తేల్చకుండా రిజర్వేషన్లు ఎలా చేస్తారంటూ కాంగ్రెస్ సర్కారును ఆయన సూటిగా ప్రశ్నించారు.హైదరాబాద్‌లో నాడు బీఆర్ఎస్ భూములు లాక్కున్నట్టే నేడు కాంగ్రెస్ పార్టీ లాక్కుట్టుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ భూ కుంభకోణాలకు హద్దు లేదు.. దీనికి మూల్యం చెల్లించక తప్పదంటూ ఎంపీ ఈటల హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోనే అధిక భూములు లాక్కుంటున్నారంటూ సోదాహరణగా వివరించారు. భూముల కోసమే జీహెచ్ఎంసీ పరిధి విస్తరించినట్లు అయితే.. దాని కంటే దరిద్రం ఇంకోటి లేదని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన తహసీల్దార్

**మహబూబాబాద్ :** భూ భారతి రికార్డుల్లో పేరును నమోదు చేయడానికి లంచం తీసుకుంటూ తహసీల్దార్ ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే..మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామ శివారులోని పడమటి తండా గ్రామపంచాయతీకి చెందిన భూక్యా బాలు అనే రైతు తన తండ్రి మరణించారు.భూక్యా స్వామి మ ృతి చెందడంతో తండ్రిపేరు మీద ఉన్న భూమిని తన పేరు మీద భూ భారతి రికార్డుల్లో నమోదు చేయించుకోవడానికి తహసీల్దార్ వీరగంటి మహేందర్‌ను కలిశాడు. రూ.25వేల లంచంను డిమాండ్ చేశారు. దీంతో చేసేది లేక బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు శుక్రవారం 15 వేల రూపాయలు ఇస్తూ శుక్రవారం ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్



**అమరావతి, నవంబర్ 28:** శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు శుభవార్త చెప్పారు. విమానాల్లో చెకింగ్ లేకుండా ఇరుముడి తీసుకెళ్లేందుకు అయ్యప్ప భక్తులకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. నేటి నుంచి అంటే శుక్రవారం (28-11-2025) నుంచి వచ్చే ఏడాది జనవరి 20వ తేదీ వరకు భక్తులకు ఈ వెసులుబాటు కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ఎయిర్‌పోర్ట్ భద్రతా సిబ్బందికి పూర్తిగా సహకరించాలని ఈ సందర్భంగా అయ్యప్ప మాల వేసుకున్న భక్తులకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సూచించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా ఆయన వెల్లడించారు. దీనికి తన వీడియోను సైతం జత చేశారు. తాజాగా పౌర విమానయాన శాఖ మంత్రి తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు ఏటా లక్షలాది మంది భక్తులు వెళ్తుంటారు. వారు సైతం ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు.

# అమరావతి కోసం రుణం ఆమోదించిన ప్రభుత్వం



**అమరావతి, నవంబర్ 28:** రాజధాని అమరావతి నిర్మాణం కోసం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అమరావతి కోసం రూ.7,500 కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఎన్ఏబీఎఫ్ఐడీ నుంచి ఈ రుణం తీసుకునేందుకు ప్రభుత్వం ఆమోదించింది. తీసుకోనున్న రూ.7,500 కోట్ల రుణానికి హామీ ఇస్తూ ఉత్తర్వులు సైతం జారీ చేసింది. రాజధాని నిర్మాణం కోసం సీఆర్డీఏ కమిషనర్ పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. ఈ నిధులను రాజధాని అమరావతి అభివృద్ధికి ఖర్చు చేయాలని ప్రభుత్వం నిబంధన విధించింది. దీనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని సీఆర్డీఏ కమిషనర్‌కు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను గురువారం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేశ్ కుమార్ జారీ చేశారు.

# రాజకీయ పార్టీలకు భారీగా విరాళాలు

## టీడీపీ కంటే వైసీపీకి ఎక్కువ, ఎన్ని కోట్లంటే!



**అమరావతి, నవంబర్ 28:** ఆంధ్రప్రదేశ్‌లో పార్టీలకు సంబంధించిన విరాళాల లెక్క తేలింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలుగుదేశం పార్టీకి రూ.83 కోట్ల విరాళాలు అందాయి. పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కని నరసింహులు ఈ నివేదికను కేంద్ర ఎన్నికల సంఘానికి అందించారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 29సీ(3) ప్రకారం, రాజకీయ పార్టీలు రూ.20 వేలకు మించిన విరాళాల వివరాలను తప్పనిసరిగా తెలియజేయాలి. ఈ నిబంధనల ప్రకారమే టీడీపీ తన ఆర్థిక నివేదికను సమర్పించింది. ఈ నివేదికను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మొత్తం 267 మంది దాతల నుంచి ఈ విరాళాలు వచ్చాయి. ఆసక్తికరంగా గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో టీడీపీకి వచ్చిన విరాళాలతో పోలిస్తే, 2024-25లో విరాళాల మొత్తం తగ్గింది. ఈ తగ్గుదల సుమారు రూ.17.15 కోట్లుగా ఉంది. మొత్తం 267 మంది దాతలు పార్టీకి ఆర్థిక సహాయం అందించారు. ఈ విరాళాలన్నీ పార్టీ ఖజానాకు చేరాయి.జనసేన పార్టీకి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.25.33 కోట్లకు పైగా విరాళాలు అందాయి. మొత్తం 175 మంది ఈ విరాళాలు ఇచ్చినట్లు పార్టీ కోశాధికారి ఎ.వెంకటరత్నం కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించారు. ఈ నివేదిక ప్రకారం జనసేన పార్టీకి వచ్చిన మొత్తం విరాళాల విలువ రూ.25,33,16,513. వైఎస్సార్‌సీపీ విషయానికి వస్తే.. ఆ పార్టీకి రూ.140.03 కోట్లు విరాళాలు అందాయి. వైఎస్సార్‌సీపీకి మొత్తం 37 మంది దాతల నుంచి రూ.140.03 కోట్ల విరాళాలు వచ్చాయి. పలు కంపెనీల నుంచి ఈ విరాళాలు వచ్చినట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో కొత్తగా మరో 3 జిల్లాలు, 5 రెవెన్యూ డివిజన్లు




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పాలనా వికేంద్రీకరణ, ప్రజలకు మెరుగైన పరిపాలన అందించే లక్ష్యంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా 3 జిల్లాలు, 5 రెవెన్యూ డివిజన్లు, ఒక మండలాన్ని ఏర్పాటు చేయాలని ఇప్పటికే నిర్ణయించింది. దీనికి సంబంధించి గురువారం చంద్రబాబు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 26 జిల్లాల సంఖ్య కొత్తగా ఏర్పాటు కానున్న 3 జిల్లాలతో కలిపి 29కి చేరింది. ఈ నిర్ణయాలన్నీ జిల్లాల పునర్విభజనపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు.

# దూసుకొస్తున్న దిత్వా తుఫాను



**అమరావతి, నవంబర్ 28:** శ్రీలంకలో మొదలైన దిత్వా తుఫాను ఏపీని తాకే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తిరుపతి, చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల అధికారులను హోంమంత్రి వంగలపూడి అనిత అప్రమత్తం చేశారు. మరో రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శిథిలావస్థ స్థితిలో ఉన్న ఇళ్లలో నివసించే వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని హోం మంత్రి అన్నారు.ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. కోస్తా తీరం వెంబడి ఈదురుగాలులు వీస్తాయని సూచనలు చేశారు. ఈ క్రమంలో ప్రమాదకరమైన హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల్లో, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి సూచించారు. రైతాంగం వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు.కాగా.. నైరుతీ బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను కేంద్రీకృతమై ఉంది. ప్రస్తుతానికి ఇది శ్రీలంకకు 80 కిలోమీటర్ల దూరంలో, పుద్దుచ్చేరికి 480 కిలోమీటర్లు, చెన్నైకి 580 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. గడిచిన ఆరుగంటల్లో 8 కిలోమీటర్ల వేగంతో తుఫాను కదులుతోంది. ఎల్లుండి (ఈనెల 30) నైరుతీ బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు, పుద్దుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాలకు చేరుకునే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. దీని ప్రభావంతో కోస్తా, రాయలసీమలో రేపు, ఎల్లుండి భారీ వర్షాలు నమోదు అయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకూడదని, రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. రేపు మధ్యాహ్నం నుంచి దిత్వా తుఫాను ప్రభావం కోస్తా జిల్లాల్లో, రాయలసీమలో ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు

# సాంకేతికతను అందిపుచ్చుకునే హబ్‌గా అమరావతి



అమరావతి, నవంబరు28 : ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 34వేల ఎకరాలు ఇచ్చిన రైతులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. అమరావతి అన్‌స్టాపబుల్‌గా దూసుకెళ్లేందుకు కేంద్రప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని కోరారు. రాబోయే ఐదేళ్లు కేంద్రం రాష్ట్రానికి సహకరిస్తే నిలదొక్కుకోవటంతో పాటు దేశ ఆర్థిక ప్రగతికి వెన్నుముకగా నిలుస్తామని చెప్పుకొచ్చారు.రాజధాని అమరావతిలో (శుక్రవారం) ప్రభుత్వ రంగ బ్యాంకులు, బీమా కంపెనీల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు. మొత్తం 15 బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన జరిగింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూబీఐ, కెనరాబ్యాంక్, ఏపీ గ్రామీణ బ్యాంక్, ఐడీబీఐ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎల్ఐసీ, నాబార్డ్ బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, నారాయణ, పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఆయా బ్యాంకుల చైర్మన్లు, సీఎండీలు ఉన్నతాధికారులు హాజరయ్యారుపోలవరం ప్రాజెక్టుకు సహకరించాలి.అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. సముద్రంలో కలిసే మిగులు జలాలు వాడుకుని దేశానికి ఆర్థిక తోడ్పాటు ఇచ్చే పోలవరం అనుసంధాన ప్రాజెక్టుకు సహకరించాలని నిర్మలాసీతారామన్‌ను కోరారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని సూచించారు. పూర్వోదయ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్రకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని.. అందుకు తగిన సహాయం అందించాలని విన్నవించారు. రాజధాని రైతులకు క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు మరో రెండేళ్లు పొడిగించాలని నిర్మలాసీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు సీఎం చంద్రబాబు.జగన్ హయాంలో ఐదేళ్లు విధ్వంసం.'ఏపీలో జగన్ హయాంలో ఐదేళ్ల విధ్వంసం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చి రాజధాని పనులను పునఃప్రారంభించారు. కేంద్ర సహకారంతోనే అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2028 మార్చి నాటికి పూర్తిచేసేలా పనులు జరుగుతున్నాయి. పనుల వేగవంతానికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముఖ్యకారణం. మాకంటే వేగంగా అమరావతికి రూ.15వేల కోట్ల నిధులు ఇచ్చారు. దేశ ఆర్థిక వ్యవస్థను నిర్మల గాడిన పెడుతూ వస్తున్నారు. ఇక్కడున్న ఫైనాన్షియల్ సిటీ దేశంలో ఎక్కడా లేదు. వినూత్నమైన నగరాన్ని నిర్మిస్తున్నాం. రూ.1,334 కోట్లతో 15 బ్యాంకులు, బీమా సంస్థలకు శంకుస్థాపనలు జరిగాయి. బ్యాంక్ కార్యాలయాలన్నీ ఒకేచోట ఉండటంతో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. 6,576 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయి' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఎన్నో ఇబ్బందులు.'వచ్చే ఏడాది మూడో లార్జెస్ట్ ఎకానమీగా దేశం మారబోతుంది. రాష్ట్ర విభజనతో పదేళ్లపాటు ఎన్నో ఇబ్బందులు పడ్డాం. అమరావతి పనులు ఊపందుకున్న సమయంలో మా ప్రభుత్వం అధికారంలోకి రాలేదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏపీలో విధ్వంసం జరిగింది. వెంటిలేటర్‌పై ఉన్న ఏపీని నిర్మలా సీతారామన్ బయటకు తీసుకొచ్చారు. ఏపీ ఆర్థిక స్థితి ఇంకా ఎంతో కోలుకోవాల్సి ఉంది. అమరావతిని నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. దేశం గర్వపడేలా అమరావతి రూపుదిద్దుకుంటుంది. సాంకేతికతను అందిపుచ్చుకునే హబ్‌గా అమరావతి తయారవుతుంది. 7 జాతీయ రహదారులు అమరావతికి అనుసంధానం అవుతాయి. 2028 నాటికి అమరావతిలో అన్ని నిర్మాణాలు పూర్తి చేయడానికి కార్యాచరణ రూపొందిస్తాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# నిర్మలా సీతారామన్‌ను చూసి ఎంతో నేర్చుకోవాలి



**అమరావతి, నవంబర్ 28:** అమరావతిని ఆపడానికి అది ఎవరి ఇంట్లోనో లైట్ స్విచ్ కాదని.. పవర్ ఫుల్ ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన రాజధాని అని మంత్రి లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు రాజధానిలో బ్యాంకులు, భీమా కంపెనీల ప్రధాన కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం, పాలకులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేవతల రాజధాని అమరావతిని దెయ్యాలు విధ్వంసం చేయాలని చూశాయని విమర్శించారు. మూడు రాజధానులని మూడు ముక్కలాట ఆడి ఈ ప్రాంతాన్ని నాశనం చేయాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క వ్యక్తి కోసం రూ.450 కోట్లు ఖర్చు పెట్టి ప్యాలెస్ కట్టుకున్నారని అన్నారు. అయినా కూడా అక్కడి రైతులు ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అనే నినాదంతో పోరాడారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా జై అమరావతి నినాదంతో ముందుకు వెళ్లామని మంత్రి గుర్తుచేశారు.కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పనులు పునఃప్రారంభించి జెట్ స్పీడ్‌లో నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సింప్లిసిటీకి హ్యాట్సాఫ్ అని అన్నారు. మంగళగిరి చేనేత వస్త్రాలు ధరించి ప్రమోట్ చేసినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలియజేశారు. స్త్రీ శక్తికి ప్రతిరూపం నిర్మలా సీతారామన్ అని అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలన్నది నిర్మలాను చూసి ఎంతో నేర్చుకోవాలని తెలిపారు. ఏపీ ఏ సాయం కోరినా ఆర్థిక మంత్రి సహకారం అందిస్తున్నారన్నారు. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వటంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కూడా ఆదుకున్నారన్నారు.భారత్‌లో అతిపెద్ద డేటా సెంటర్ గూగుల్ విశాఖకు వస్తోందని.. దీనికి నిర్మలా సీతారామన్ అండగా నిలిచారని తెలిపారు. 15 బ్యాంకులు, బీమా కంపెనీలు రూ.1334 కోట్లతో తమ ప్రధాన కార్యాల యాలు ఏర్పాటు చేస్తున్నాయని అన్నారు. అన్ని బ్యాంక్ సర్వీసులు ఒకే చోట ఉండేలా బ్యాంకు స్ట్రీట్ ఏర్పాటవుతోందన్నారు. రాజధానిలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని బ్యాంక్ స్ట్రీట్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా లావాదేవీలకు ఈ కార్యాలయాలు పనిచేస్తాయని వెల్లడించారు. అమరావతి రైతుల ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు త్రిసభ్య కమిటీ కృషి చేస్తోందన్నారు. గత 5 ఏళ్ల విధ్వంసం దృష్టిలో పెట్టుకుని రైతులు ఐకమత్యంగా అమరావతి అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి లోకేష్ కోరారు.రైతుల కోసం నిలబడతాం: డిప్యూటీ సీఎం పవన్కేంద్రం నుంచి వస్తున్న ఆర్థిక సాయం కాగితాలకే పరిమితం కాకుండా జరుగుతున్న ప్రతీ అభివృద్ధి ప్రజల కళ్ళకు కట్టేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసే బ్యాంక్ స్ట్రీట్.. ఆర్థిక కార్యకలాపాలను మరింత పెంచుతుందని తెలిపారు. ఆర్థిక కేంద్రంతో పాటు విద్య, పరిశోధన కేంద్రంగా అమరావతి ఎదుగుతుందని చెప్పుకొచ్చారు. రాష్ట్రాభివృద్ధికి వేసే ప్రతీ అడుగులో కేంద్ర తోడ్పాటు ఉంటోందన్నారు. బలమైన నాయకత్వం, అనుభవంతో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. రాష్ట్రం కోసం నిలబడ్డ అమరావతి రైతుల కోసం తాము నిలబడతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# పరకామణి కేసు వైవీ సుబ్బారెడ్డిని ప్రశ్నిస్తున్న సీఐడీ



**విజయవాడ, నవంబర్ 28:** పరకామణి కేసులో సీఐడీ విచారణకు మాజీ టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈరోజు (శుక్రవారం) విజయవాడలోని సీఐడీ కార్యాలయానికి చేరుకున్న వైవీ సుబ్బారెడ్డిని అడిషనల్ డీజీ రవి శంకర్ అయ్యన్నర్ విచారించారు. రెండు గంటల పాటు విచారణ సాగగా.. వైవీ సుబ్బారెడ్డి స్టేట్‌మెంట్‌ను సీఐడీ అధికారులు రికార్డ్ చేశారు. రెండు రోజుల క్రితం టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి, సీఎస్‌వో నరసింహ కిషోర్‌లను సీఐడీ ప్రశ్నించిన విషయం తెలిసిందే. తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి కేసు డాక్యుమెంట్లను సీఐడీ కార్యాలయానికి అధికారులు తెప్పించుకున్నారు.డిసెంబర్ 2వ తేదీలోపు ఏపీ హైకోర్టులో కేసు నివేదికను సమర్పించాల్సి ఉంది. దీంతో ఈ కేసుకు సంబంధించి సీఐడీ కసరత్తు ముమ్మరం చేసింది. కాగా.. విచారణ అనంతరం వైవీ మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి విషయంలో తనను సీఐడీ ప్రశ్నించిందని.. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పానని తెలిపారు. తన హయాంలో దొంగతనం జరిగిందని అడిగా రని అన్నారు. తన పిరియడ్ అయ్యాక ఇది బయట పడిందని ఆయన తెలిపారు. ఆరోజు ఈ విషయం ఎవరు దాచారో తనకు తెలి యదని చెప్పుకొచ్చారు. ఈ విచారణను రాజ కీయ కోణంలో చూడవద్దని విజ్ఞప్తి చేశారు. టీటీడీ లడ్డూ, పరకామణి విషయంలో దోషులుగా చూడొద్దన్నారు. నిష్పక్షపాతంగా విచారణ చేసి దోషులను శిక్షించాలని కోరారు. విచారణకు అన్నివిధాలా సహకారం అందిస్తామని సీఐడీ అధికారులకు చెప్పామని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

# ఏపీలో గ్రామ పంచాయతీల విభజన




**అమరావతి:** గ్రామ పంచాయతీలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ పంచాయతీల విభజన, పునర్నిర్మాణంపై నిషేధాన్ని తాత్కాలికంగా ఎత్తివేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ సంబంధిత ఉత్తర్వులు గురువారం (నవంబర్ 27) జారీ చేశారు. తదుపరి ఆదేశాలు వచ్చేంతవరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని చెప్పారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. కాగా, స్థానిక ఎన్నికలకు ముందు గ్రామ పంచాయతీల్లో.. గ్రామాలను విలీనం చేయడం, విభజించడం.. వంటి మార్పులు, చేర్పులకు అవకాశం కల్పిస్తుంటారు. ఆంధ్రప్రదేశ్‌లో సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల పదవీకాలం 2026 మార్చి నాటికి ముగుస్తోంది. దీంతో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే ప్రభుత్వానికి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అక్టోబరు 22న లేఖ రాశారు. గ్రామ పంచాయతీ విభజనపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని లేఖలో పేర్కొన్నారు. అయితే ఎన్నికల సంఘం కమిషనర్ రాసిన లేఖపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. గ్రామ పంచాయతీల విభజనపైఉన్న నిషేధాన్ని తాత్కాలికంగా ఎత్తివేసింది.ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఒక పంచాయతీని రెండుగా విభజించడం, ఒక పంచాయతీలో ఉన్న గ్రామాలను మరో పంచాయతీలో కలపడం లేదా రెండు పంచాయతీలను విలీనం చేయడం వంటివి చేయడానికి అవకాశం ఏర్పడింది. సంస్థల్లో కలపడం వంటివి చేయడానికి వీలు కలుగుతుంది. అయితే ఈ మార్పులు చేయాలంటే పాలకవర్గ సభ్యులు తీర్మానాలు చేయాల్సి ఉంటుంది. పాలకవర్గం లేని పంచాయతీల్లో.. స్పెషల్ ఆఫీసర్

# ఏదీ కోరను, తొందరపడను

**బెంగళూరు:** కర్ణాటకలో నాయకత్వ మార్పు వ్యవహారం ముదురుతోంది. అధికార పంపిణీ వ్యవహారంపై తలెత్తిన ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ (%ఖఇ ాౌ్జఖఱఇఱ్ఖుఎఱళీ%)కు ఆయన నివాసంలో ఒక్కలిగ కమ్యూనిటీకి చెందిన ఆధ్యాత్మిక నేత నంజవధూత స్వామి శుక్రవారంనాడు కలుసుకున్నారు. డీకేకు తమ మద్దతు ప్రకటించారు. దీనిపై డీకే శివకుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీనే తన కమ్యూనిటీ అని, రాష్ట్రంలోని అన్ని సామాజికవర్గాలను తాను సమంగా చూస్తానని చెప్పారు. నాయకత్వ మార్పుపై అడిగినప్పుడు 'నేను ఏదీ కోరను. దేనికీ తొందరపడేది కూడా లేదు. దీనిపై మా పార్టీ నిర్ణయం తీసుకుంటుంది. నేను ఎప్పుడూ కమ్యూనిటీ కోణం నుంచి చూడను. కాంగ్రెస్ పార్టీనే నా కమ్యూనిటీ. సమాజంలోని అన్ని వర్గాలను అభిమానిస్తుంటాను' అని డీకే సమాధానమిచ్చారు. ఎం పోస్టు వ్యవహారంపై కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు ఊహాగానాలు వినిపిస్తుండగా, డీకే మాత్రం ఇందుకు భిన్నంగా స్పందించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నందున కర్ణాటక రైతుల



సమస్యలను పార్టీ అధిష్టానం దృష్టికి తెచ్చేందుకు తాను ఢిల్లీ వెళ్తానని చెప్పారు. 'ఢిల్లీకి తప్పనిసరిగా వెళ్తాను. అది మా గుడి. కాంగ్రెస్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. మాకు ఢిల్లీ నుంచే ఎల్లప్పుడూ మార్గదర్శకాలు ఉంటాయి. ఢిల్లీలో నాకు చాలా పని ఉంది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. కర్ణాటక ప్రాజెక్టులకు ముందుకు తీసుకు వెళ్లేందుకు పార్లమెంటు సభ్యులను నేను కలవాల్సి ఉంది. మా ముఖ్యమంత్రి కూడా సమస్యలను కేంద్రంతో మాట్లాడుతున్నారు. కేంద్రం రైతులను ఆదుకోవడం లేదు' అని తెలిపారు. ఊహాగానాలను తోసిపుచ్చిన ప్రియాంక్ ఖర్గేరాష్ట్రంలో నాయకత్వ మార్పు జరగవచ్చనే ఊహాగానాలను కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే తోసిపుచ్చారు. దీనికి ముందు ఆయన డీకే శివకుమార్‌ను కలుసుకున్నారు. పాలనాపరమైన సమస్య కారణంగానే తాను డీకేను కలిసినట్టు ప్రియాంక్ ఖర్గే చెప్పారు. సీఎంను కూడా కలుస్తానని అన్నారు. ఏ నిర్ణయమైన అధిష్టానం తీసుకుంటుందని, అధిష్టానం పిలిచినప్పుడు తాము వెళ్తామని సీఎం, డిప్యూటీ సీఎం ఇప్పటికే చెప్పినందున మీడియా కూడా ఊహాగానాలకు చేయరాదని కోరారు. ఈ ఊహాగానాలకు సృష్టిస్తోందని విమర్శించారు.

# ఆధార్‌కార్డుతో బర్త్ సర్టిఫికేట్స్ జారీని రద్దు చేసిన మహారాష్ట్ర, యూపీ సర్కార్లు



**న్యూఢిల్లీ:** ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర సర్కార్లు కీలక నిర్ణయం తీసుకున్నాయి. బర్త్ సర్టిఫికేట్ జారీ కోసం ఆధార్ కార్డులను ప్రూఫ్‌గా ఆమోదించబోమని ఆ రాష్ట్రాలు పేర్కొన్నాయి. ఆధార్ కార్డుకు బర్త్ సర్టిఫికెట్‌ను జోడించడం లేదని, దాన్ని జన్మ ధ్రువీకరణ పత్రంగా భావించడం లేదని యూపీ ప్లానింగ్ శాఖ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఆధార్ కార్డును జనన ధ్రువీకరణ పత్రంగా లేదా, డేట్ ఆఫ్ బర్త్‌కు ప్రూఫ్‌గా ఆమోదించడం లేదని ప్లానింగ్ శాఖ స్పెషల్ సెక్రటరీ అమిత్ సింగ్ బన్సాల్ తెలిపారు. మహారాష్ట్ర సర్కారు కూడా ఇలాంటి ఆదేశాలే జారీ చేసింది. బర్త్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు ఆధార్ కార్డును ఓ డాక్యుమెంట్‌గా ఆమోదించబోమని ప్రభుత్వం చెప్పింది. జనన, మరణ రిజిస్ట్రేషన్ సవరణ చట్టం 2023 తర్వాత ఆధార్ కార్డు ఆధారంగా నమోదు అయిన బర్త్ సర్టిఫికేట్లను రద్దు చేయనున్నట్లు మహారాష్ట్ర సర్కారు వెల్లడించింది. అక్రమంగా జరుగుతున్న నకిలీ జనన, మరణ ధ్రువపత్రాల జారీని అడ్డుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మహారాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఆధార్ కార్డులతో అనుమానాస్పద రీతిలో జారీ చేసిన అన్ని సర్టిఫికేట్లను రద్దు చేస్తున్నట్లు మహారాష్ట్ర రెవెన్యూ మంత్రి చంద్రశేఖర్ బావన్‌కులే తెలిపారు. ఇప్పటి వరకు నకిలీ జనన పత్రాలు జారీ చేసిన ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతాం

**మహారాష్ట్ర:** మావోయిస్టులు ఊహించని విధంగా కీలక ప్రకటన చేశారు. ఎంఎంసీ (మహారాష్ట్ర-మధ్యప్రదేశ్-ఛత్తీస్‌గఢ్) జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో ఓ లేఖను విడుదల చేశారు. వచ్చే సంవత్సరం జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు కాకుండా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్న లొంగుబాటు, గెరిల్లా వ్యూహకర్త హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ మరింత బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు కూడా లొంగిపోవాలన్న కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు మూడు రాష్ట్ర ప్రభుత్వాలు సంయమనం పాటించి, భద్రతా కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయాలని మావోయిస్టులు కోరారు. జోన్‌లో ఎటువంటి అరెస్టులు కానీ ఎన్‌కౌంటర్లు, అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని వారు ప్రత్యేకంగా పేర్కొన్నారు. పునరావాసాన్ని అంగీకరిస్తాం : 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామని మావోయిస్టులు ఆ లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు. ఆయుధాలను అప్పగించి ప్రభుత్వం కల్పించే పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే ఏదైనా రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు కొంత సంయమనం పాటించాలని కోరారు. ఈ ప్రక్రియ శాంతియుతంగా పూర్తయ్యేందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించా



లని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి, హోంమంత్రి విష్ణుదేవ్ సాయి, విజయ్ శర్మ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌లకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని గతవారం మావోయిస్టులు ప్రభుత్వానికి లేఖ రాసిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో ప్రకటన : మావోయిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు దేవ్‌జీ సహా మరో 50 మంది పోలీసుల అదుపులో ఉన్నారని వారిని వెంటనే కోర్టులో హాజరుపరచాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ (డీకేఎస్‌జడ్‌సీ) గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ డిమాండ్ చేసింది. డీకేఎస్‌జడ్‌సీ కార్యదర్శి వికల్ప్ పేరిట వెలువడిన ఈ ప్రకటనలో హిడ్మా ఎన్‌కౌంటర్ అంశాల గురించి ప్రస్తావించారు. ఈ నెల 22వ తేదీతో ఉన్న ఆ ప్రకటన గురువారం సోషల్‌మీడియాలో వెలుగుచూసింది. నవంబరు 18న ఆంధ్రప్రదేశ్ మారేడుమిల్లి అడవుల్లో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌లో హిడ్మా సహా ఆరుగురు మావోయిస్టులు మరణించారని ఆ లేఖలో పేర్కొన్నారుదండకారణ్య బంద్‌కు పిలుపు : ఈ నెల 19న అదే ప్రాంతంలో సురేశ్, శంకర్ సహా ఏడుగురిని పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్‌లో చంపారని ఆరోపించారు. అప్పుడే దేవ్‌జీ సహా మరో 50 మందిని వివిధ ప్రాంతాల నుంచి అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. బూటకపు ఎన్‌కౌంటర్లకు నిరసనగా ఈ నెల 30న ఛత్తీస్‌గఢ్ దండకారణ్య బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. సెప్టెంబరు 21న కోసాదారా, రాజుదాదాలను బూటకపు ఎన్‌కౌంటర్‌లో హతమార్చినట్లు వారు ఆరోపించారు. గిరిజన ప్రజల రాజ్యాంగ హక్కులను విస్మరిస్తూ దండకారణ్యం మొత్తం ప్రస్తుతం సైనిక కంటోన్మెంట్‌గా రూపాంతరం చెందిందని పేర్కొన్నారు. కార్పొరేట్ గనుల కోసం లక్షల చెట్లను ఇష్టారీతిన నరికి వేస్తున్నారని, అభయారణ్యాల పేరుతో స్థానిక ప్రజలను నిర్వాసితులను చేయడానికి తాఖీదులు జారీ చేస్తున్నారని మండిపడ్డారు.

# డబ్బు, గిఫ్ట్‌లతో వశపర్చుకుని

**లక్నో:** ఒక వృద్ధ జంట ఆస్తిపై లాయర్ కన్నువేశాడు. వారి మూడు షాపులను మోసపూరితంగా స్వాధీనం చేసుకుని అమ్మేశాడు. తనపై ఫిర్యాదు చేయడంతో వారి హత్యకు ప్లాన్ వేశాడు. డబ్బు, బహుమతులను ఎర వేసి కుమారులతోనే వారి తల్లిదండ్రులను హత్య చేయించాడు. ఉత్తరప్రదేశ్‌లోని శ్రావస్తి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కంజా పోఖర్ గ్రామానికి చెందిన 80 ఏళ్ల రోషన్ ఖాన్, 60 ఏళ్ల వసీలా భార్యాభర్తలు. రోషన్





ఖాన్‌కు మొదటి వివాహం ద్వారా హసీబ్ ఖాన్, నసీబ్ ఖాన్‌తోపాటు భార్య వసీలా మొదటి వివాహం ద్వారా ముసిబ్ ఖాన్‌తో కలిపి ముగ్గురు కుమారులున్నారు. కాగా, రోషన్ ఖాన్‌కు ఇకౌనా ప్రాంతంలో మూడు షాపులున్నాయి. ఆగస్టులో డీడ్ ద్వారా ఆ షాపులను భార్య వసీలాకు బదిలీ చేశారు. అయితే డీడ్ పనులు చూసిన న్యాయవాది ప్రభాకర్ త్రిపాఠి అలియాస్ రింకు ఆ షాపులను కాజేసేందుకు కుట్రపన్నాడు. అదే రోజున వసీలాకు రూ.10 లక్షల చెక్కు చూపించి నకిలీ సేల్ డీడ్‌పై సంతకం చేయించాడు. వాటిని స్వాధీనం చేసుకున్న అతడు మరో వ్యక్తికి రూ.80 లక్షలకు విక్రయించాడు. మరోవైపు న్యాయవాది ప్రభాకర్ త్రిపాఠి మోసాన్ని వసీలా గ్రహించింది. ఆ సేల్ డీడ్ రద్దు చేయాలని కోరుతూ జిల్లా కోర్టు, హైకోర్టులో పిటిషన్లు వేసింది. అలాగే ఆ లాయర్ మోసంపై ఇకౌనా పోలీస్ స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకునేందుకు న్యాయవాది ప్రభాకర్ కుట్ర పన్నాడు. డబ్బు, గిఫ్ట్‌లతో ఆ వృద్ధ జంట ముగ్గురు కుమారులను ఆకట్టుకున్నాడు. తల్లిదండ్రులను హత్య చేస్తే ఒక కుమారుడికి బైక్, రూ.10 లక్షల డబ్బు, ఇతర కుమారులకు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చాడు. కాగా, లాయర్ ప్రభాకర్ త్రిపాఠికి వశమైన ముగ్గురు కుమారులు తమ తల్లిదండ్రులైన రోషన్ ఖాన్, వసీలాను హత్య చేశారు. నవంబర్ 22 అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్రిస్తున్న తల్లిదండ్రుల గొంతునొక్కి చంపారు.

# సీఎంను మార్చాల్సిన అవసరం లేదు ఐదేళ్ల పదవిని నా తండ్రి పూర్తి చేస్తారు

**కర్ణాటక:** ముఖ్యమంత్రి మార్పుపై చర్చలు జరుగుతున్న వేళ సీఎం కాంగ్రెస్ ఎమ్మెల్యే, సీఎం సిద్దరామయ్య కుమారుడు యతీంద్ర సిద్దరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎంను మార్చాల్సిన అవసరం లేదని, ఆ పదవిలో తన తండ్రి పూర్తి స్థాయిలో కొనసాగుతారని తెలిపారు. సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య అధికార భాగస్వామ్య ఒప్పందం గురించి తనకు తెలియదని పేర్కొన్నారు. విలేకర్లతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'నా అభిప్రాయం ప్రకారం ముఖ్యమంత్రిని మార్చాల్సిన అవసరం లేదు. సిద్దరామయ్య పూర్తిస్థాయి ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. నేతృత్వ మార్పు ఎందుకు మళ్లీ మళ్లీ చర్చకు వస్తుందో నాకు తెలియదు. అధికార పంపిణీ విషయంలో ముందుగా ఏదైనా ఒప్పందం జరిగింది కూడా నాకు తెలియదు. అయినప్పటికీ, హైకమాండ్ నిర్ణయమే తుది నిర్ణయం. అధికార భాగస్వామ్యం గురించి నాకు ఎవరూ చెప్పలేదు. ఎమ్మెల్యేలు ఢిల్లీలో లాబీయింగ్ చేయడం ఇదే మొదటిసారి కాదు. ఇది ఇతర పార్టీల్లో కూడా జరిగింది. మేమంతా హైకమాండ్ నిర్ణయానికే కట్టుబడి ఉన్నాం. మార్పు అవసరం లేదు. అవసరంలేని చర్చలు ఉండకూడదు. హైకమాండ్ అన్ని విషయాలూ పరిశీలించి ఉత్తమ నిర్ణయం తీసుకుంటుంది' అని యతీంద్ర తెలిపారు. కాంగ్రెస్ నేతలను కలవలేదు : డీకే





శివకుమార్‌ఇదిలా ఉండగా నాయకత్వ మార్పు గురించి వస్తున్న ఊహాగానాలను డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తోసిపుచ్చారు. ఏ విషయంలోనూ తొందరపడటం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి పదవి గురించి కాంగ్రెస్ సీనియర్ నాయకులతో ఎటువంటి చర్చలు జరపలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. ముంబయికి బంధువుల కార్యక్రమానికి వచ్చినట్లు విలేకర్లతో తెలిపారు. ఇక్కడ ఎలాంటి సమావేశం జరగలేదని పేర్కొన్నారు. ముంబయిలో సమావేశం ఎందుకు జరుగుతుంది? సమావేశం జరగాలంటే అది బెంగళూరు లేదా ఢిల్లీలోనే జరుగుతుందని అన్నారు. ఇక పార్టీలో ఈ గందరగోళ పరిస్థితులు సంక్షోభంగా మారకముందే చక్కబెట్టాలని సీనియర్ మంత్రి డాక్టర్ జి పరమేశ్వర్ అధిష్టానానికి సూచించారు. బెళగావి త్వరగా ఓ నిర్ణయానికి రావాలన్నారు. మరోవైపు సతీశ్ జార్కిహొళి, హెచ్.సి. మహదేవప్ప, కె.రాజణ్ణ, శివరాజ్ తంగడిగి తదితర అహింద మంత్రులు ముఖ్యమంత్రి సిద్దరామయ్య నివాసంలో ప్రత్యేకంగా సమావేశమై తమ కార్యాచరణపై తీర్మానాలు చేశారు. వీరంతా త్వరలో ఢిల్లీకి వెళ్లి తమ అభిప్రాయాలను స్పష్టం చేయాలని చూస్తున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రెండున్నరేళ్ల తర్వాత ఉపముఖ్య మంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది.

# అయ్యప్ప భక్తులకు శుభవార్త ఇరుముడితో విమాన ప్రయాణానికి అనుమతి

శబరిమల: భారత పౌరవిమానయాన శాఖ విమానాల్లో శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తుల కు శుభవార్త చెప్పింది. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పౌర విమానయాన శాఖ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. అయ్యప్ప స్వాములు ఇరుముడి తో ప్రయాణం చేయడానికి అనుమతి ఇచ్చింది. శబరిమల దర్శనానికి వెళ్లే అయ్యప్ప స్వాములు విమాన



ప్రయాణం సమయంలో తమ పవిత్ర ఇరుముడిని (కొబ్బరికాయతో సహా) ఇప్పుడు చేతి సామానుగా తమతో పాటు తీసుకెళ్లే విధంగా ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు అమలులో ఉన్న భద్రతా నియమావళి ప్రకారం ఇరుముడిని తప్పనిసరిగా చెక్-ఇన్ లగేజీగా పంపాల్సిరావడం వల్ల భక్తులు కొంత అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై తీవ్రంగా దృష్టి సారించిన రామ్మోహన్ నాయుడు.. విమాన ప్రయాణంలో అయ్యప్ప స్వాముల కోసం ప్రత్యేక మినహాయింపు అమలు చేయాలని నిర్ణయించారు. ఈ ప్రత్యేక సడలింపు ఈ రోజు నుంచి జనవరి 20 వరకు దేశవ్యాప్తంగా వర్తిస్తుందని మంత్రి తెలిపారు. ఈ కాలంలో శబరిమల యాత్రకు వెళ్లే భక్తులు, ఎయిర్‌పోర్టు భద్రతా తనిఖీలను పూర్తిచేసిన అనంతరం, తమ ఇరుముడిని చేతి సామానుగా విమానంలో తమతో పాటు తీసుకెళ్లవచ్చని చెప్పారు. అయితే భక్తులందరూ ఎయిర్‌పోర్టు భద్రతా సిబ్బందికి పూర్తిగా సహకరించాలని సూచించారు.

# పిన్నెల్లి సోదరులకు సుప్రీంలో దక్కని ఊరట

**న్యూఢిల్లీ, నవంబర్ 28:** వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరులకు సుప్రీంకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. టీడీపీ నేతల జంట హత్య కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం కొట్టివేసింది. సరెండర్ కావడానికి కొంత సమయం కావాలని పిన్నెల్లి తరపు లాయర్లు కోర్టును కోరారు. దీంతో సరెండర్ అయ్యేందుకు రెండు వారాల సమయాన్ని న్యాయస్థానం ఇచ్చింది. పల్నాడు జంట హత్యల కేసులో పిన్నెల్లి సోదరులకు గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తాత్కాలిక మధ్యంతర రక్షణ రద్దు అయ్యింది. గతంలో ఇచ్చిన మధ్యంతర రక్షణ ఉత్తర్వులను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా రద్దు చేశారు. పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై (శుక్రవారం) సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు చెప్పినా... సహకరించలేదని, సాక్షులను బెదిరించా రని, సాక్ష్యాలు ట్యాంపర్ చేసే ప్రయత్నం చేశారని రాష్ట్ర ప్రభు త్వం కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఇద్దరిని చంపిన వ్యవహారంలో ముందస్తు బెయిల్ పొందేందుకు పిన్నెల్లి సోదరులకు ఏమాత్రం అర్హత లేదని జస్టిస్ సందీప్ మెహతా వ్యాఖ్యానించారు. వెంటనే అరెస్టు చేయడానికి ఎలాంటి అనుమతులు అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే లొంగిపోవడానికి రెండు వారాలు సమయం ఇవ్వాలని పిన్నెల్లి సోదరుల తరపు న్యాయవాదులు కోరారు. ముందస్తు బెయిల్ విషయంలో



లొంగిపోయేందుకు సమయం ఎలా ఇస్తారని జస్టిస్ సందీప్ మెహతా ప్రశ్నించారు. సెక్షన్ 161 కింద నమోదు చేసిన డాక్యుమెంట్లు నిందితులకు ఎలా అందాయని ప్రభుత్వాన్ని జస్టిస్ సందీప్ మెహతా ప్రశ్నించారు. నిందితుల 161 స్టేట్‌మెంట్‌ను పోలీసులు కూడా నిందితులకు పూర్తిగా సహకరిస్తున్నట్లు ఉందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై కూడా పూర్తిస్థాయి దర్యాప్తు అవసరం అవుతుందేమోనని కూడా జస్టిస్ సందీప్ మెహతా అన్నారు. 161 స్టేట్‌మెంట్ కూడా తమకు అనుకూలంగా ఉందని, పోలీసుల విచారణలో పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు. అసలు ఈ స్టేట్‌మెంట్‌ను నిందితులకు పోలీసులు ఎలా ఇస్తారని జస్టిస్ సందీప్ మెహతా ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఛార్జిషీట్‌తో పాటు, 161 స్టేట్ మెంట్‌ను కోర్టుకు సమర్పించాలే తప్ప నిందితులు ఎలా పొందుతారని జస్టిస్ ప్రశ్నించారు. పోలీసులే తమకు 161 స్టేట్ మెంట్ ఇచ్చారని సుప్రీంకోర్టుకు పిన్నెల్లి తరపు న్యాయవాదులు తెలిపారు. దీంతో ఏపీ పోలీసుల వ్యవహార తీరుపై కూడా సుప్రీం ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. వెంటనే లొంగిపోవాలని సుప్రీం ఆదేశించింది. చివరకు పిన్నెల్లి సోదరులు లొంగిపోయేందుకు రెండు వారాల సమయాన్ని సుప్రీం కోర్టు ఇచ్చింది. ఇదీ విషయం. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ నాయకులు జవిశెట్టి పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు గతంలో కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఏ1 గా జవిశెట్టి శ్రీను, ఏ2గా తోట వెంకట్రావు, ఏ3గా తోట గురవయ్య, ఏ4 గా నాగరాజు, ఏ5 గా తోట వెంకటేశ్వర్లు, ఏ6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిని నిందితులుగా చేర్చారు. హైకోర్టు తీర్పును పిన్నెల్లి సోదరులు సుప్రీంలో సవాలు చేశారు. అయితే వారిద్దరికీ మధ్యంతర రక్షణ కల్పించిన సుప్రీం ధర్మాసనం పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తుది నిర్ణయం వెలువరించేంత వరకు వారిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలను జారీ చేసింది. తాజాగా పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేయడంతో పాటు మధ్యంతర రక్షణ ఉత్తర్వులను కూడా రద్దు చేసింది.

# హాంగ్‌కాంగ్ అగ్నిప్రమాదంలో 128కి చేరిన మృతుల సంఖ్య

**హాంగ్‌కాంగ్:** హాంగ్ కాంగ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 128కి చేరుకున్నది. ఆ టవర్స్‌లో మరికొంత మంది మృతదేహాలను అధికారులు గుర్తించారు. టవర్స్ వద్ద బాధితుల కోసం గాలింపు కొనసాగుతున్నదని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు భద్రతా



కార్యదర్శి క్రిస్ టాంగ్ తెలిపారు. వాంగ్ ఫుక్ కోర్టు కాంప్లెక్స్‌లో బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం సంభవించింది. శుక్రవారం ఉదయం ఆ మంటల్ని ఆర్పేశారు. ఈ ప్రమాదంలో సుమారు 79 మంది గాయపడినట్లు తెలుస్తోంది. అయితే మరణించిన వారిలో ఇంకా 89 మంది మృతదేహాలను గుర్తించలేదని అధికారులు చెప్పారు. అగ్నిమాదం జరగ డానికి కారణాలను అన్వేషిస్తున్నారు. అయితే లోయర్ లెవల్‌లో మొదలైన మంటలు.. ఆ తర్వాత పై అంతస్తులకు పాకినట్లు అధికారులు పేర్కొన్నారు. కానీ దేని వల్ల ప్రమాదం జరిగిందన్న విష యం ఇంకా తెలియలేదన్నారు. ఈ కేసులో విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు చెప్పారు. పూర్తిగా వ్యాపించిన సమయంలో.. ఆ టవర్స్ వద్ద 500 సెంటిగ్రేట్ టెంపరేచర్ ఉన్నట్లు తెలిపారు. ఘటికి అర్పిన ప్రదేశాల్లోనూ మళ్లీ మంటలు అంటుకున్నట్లు అగ్నిమాపక సిబ్బంది పేర్కొన్నారు.

# పత్తి రైతులపై నిబంధనల కత్తి !



ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు చిత్తవుతున్నారు. రైతులు ఆనందంగా తమ పంటలను అమ్ముకున్నా మన్న భరోసాలో లేరు. ధాన్యం ఏదైనా దైన్యంగానే గడుపుతున్నారు. ముఖ్యంగా తెల్లబంగారం పండిస్తున్న రైతులు తెల్లమొహం వేయాల్సి వస్తోంది. పత్తి కొనుగోలులో రైతులకు సిసిఐ నిబంధనలు తీవ్ర ప్రతిబంధకం గా మారాయి.అమెరికా టారిఫ్ యుద్ధం నేపథ్యంలో భారత రైతుల ప్రయోజనాలను ఎట్టిపరిస్థితుల్లో కాపాడి తీరుతానని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ పత్తిపై దిగుమతి సుంకాన్ని 11 శాతం నుంచి సున్నాకు తగ్గించడం రైతుకు చివరి శరాఘాతమైంది. దీని ఫలితంగా అమెరికా, బ్రెజిల్ నుంచి విదేశీ పత్తి వరదలా వచ్చిపడుతుంటే స్వదేశీ పత్తి ధర లేక వెలవెలబోతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి కొనుగోళ్ల సమస్యపై పూర్తి అలసత్వం చూపుతున్నాయి. సీసీఐ రెండుసార్లు టెండర్లు పెడితే మిల్లుల యాజమాన్యాలు ఎగ్గొట్టాయి. దాంతో విధిలేక మూడోసారి పిలవాల్సి వచ్చింది. వీటన్నిటి ఫలితంగా సిరులు తెస్తుందనుకున్న తెల్ల బంగారం రైతుల నడ్డి విరుస్తోంది. ఆశలు కోల్పోయిన పత్తి రైతులు పంటలను తగులబెడుతున్నారు. అన్నిరకాలుగా ఆశలు అడుగంటడంతో పత్తి రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సి వచ్చింది. ప్రైవేటు వ్యాపారుల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపే ప్రేమలో లేశమైనా రైతుల మీద చూపితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. పత్తి విక్రయానికి అనేక ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఇ-క్రాప్‌లో నమోదు నమోదై ఉండాలి. దీంతోపాటు రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద పేరు నమోదు చేసుకోవాలి. సిఎం యాప్, కపాస్ కిసాన్ యాప్‌లో పేర్లు నమోదు చేశాక సమీప కొనుగోలు కేంద్రంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకొని వెళ్లాలి. ఎనిమిది శాతం నుంచి 12 శాతం తేమ ఉంటే మూడు కేజీలు తరుగు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. 12 శాతం మించి తేమ ఉంటే కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో స్లాట్ బుకింగ్ నిబంధన, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వల్ల పత్తిని అమ్ముకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎకరాకు ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనాలన్న నిబంధన రైతులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఎకరాకు గరిష్టంగా 12 నుంచి 15 క్వింటాళ్లు దిగుబడి వచ్చే అవకాశం ఉండగా, మొత్తం దిగుబడిలో సగం కొనుగోలు చేస్తే మిగతా పత్తి ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. తేమ శాతం ఎనిమిది నుంచి 12 శాతం వరకు ఉన్నా కనీస మద్దతు ధర రూ. 8,110 ఇవ్వడం లేదని రైతులు చెబుతున్నారు. అంతే కంటే ఎక్కువగా తేమ శాతం ఉంటే కొనుగోలు చేయడం లేదు. ఆరబెట్టి తీసుకురావాలని అధికారులు తెగేసి చెప్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతోపాటు ప్రస్తుతం మంచు కురుస్తున్నందున 15 నుంచి 18 శాతం వరకు తేమ శాతం ఉన్నా అనుమతించాలని రైతులు కోరుతున్నారు. ఆరబెట్టుకునేందుకు తగిన స్థలం లేదని చెప్తున్నారు. పత్తి కొనుగోలుకు కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకోవాలనే నిబంధనను రద్దు చేయాలని కోరుతున్నారు. ఇలా రైతన్నలను అడుగడుగునా ఇబ్బందులు పెడుతున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలతో మభ్య పెట్టడం తప్ప క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకోవడం లేదు.. ఏ సాయం అందకపోయినా, సొంతంగా పెట్టుబడి సమకూర్చుకొని, ఆరుగాలం కష్టపడి పంట పండించి అమ్ముదామని మార్కెట్‌కు పోతే కొనేవారు కరువు. దీని ఫలితంగా అన్నదాతలు, మరీ ముఖ్యంగా పత్తి రైతులుచిత్తవుతున్నారు. మద్దతు ధర అస్థిరంగా ఉండటం, ప్రకటించిన ధర కూడా ఇవ్వకపోవడం రైతులపాలిట శాపంగా మారుతున్నది. ఇటు రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి, అటు కేంద్రప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరి కారణంగా పత్తి రైతు పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యింది. పత్తి కొనుగోలు విషయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ అడుగడుగునా కొర్రీలు వేస్తున్నది. గతేడాది మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521 కాగా రైతుకు దక్కింది రూ.5,500 మాత్రమే. అంటే రూ.2,000 కోత కింద పోయింది. ఈ ఏడాది మద్దతు ధర రూ.8,100కు పెంచినట్టు చెప్తున్నప్పటికీ రైతు చేతికి వచ్చేది రూ.6,000 మాత్రమే. సీసీఐ స్వయంగా మద్దతు ధర పూర్తిగా చెల్లించనప్పుడు ప్రైవేటు వ్యాపారి మాత్రం ఎలా చెల్లిస్తాడని రైతులు వాపోతున్నారు. గతంలో పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకల నివారణకు సీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలపై జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ప్రతిఘటిస్తుండటంతో పత్తి కొనుగోళ్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి. టెండర్ల ప్రక్రియకు బ్రేకులు పడి పత్తి రైతు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో విలవిలలాడుతున్న పత్తి రైతుకు యాప్ రూపంలో మరో గండం వచ్చిపడింది. కపాస్ కిసాన్ యాప్ ద్వారానే కొనుగోళ్లు జరుపుతామని సీసీఐ షరతు పెట్టింది. చాలామంది రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా రాష్ట్రమంతటా, ముఖ్యంగా పత్తిరైతులు ఎక్కువగా ఉండే ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సరైన మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేదు. దీంతో రిజిస్ట్రేషన్ నుంచి అమ్మకం దాకా సమస్యలు వెన్నాడాయి. యాప్ కనెక్ట్ కాకపోతే ప్రైవే టు వ్యాపారులే గతి అనే పరిస్థితి నెలకొన్నది. ఈలోగా వానలు, వరదలు ముంచెత్తడంతో పత్తిబేళ్లు తడిసి అసలుకే ఎసరు వస్తున్నది. ఇంకోవైపు ఎకరాకు సగటున 13 క్వింటాళ్లు కొంటామన్న సీసీఐ చివరి నిమిషంలో చెప్పాపెట్టకుండా ఎకరాకు 7 క్వింటాళ్లకు తగ్గించడంతో రైతుల నెత్తిన పిడుగుపడింది. తేమ శాతం ఎక్కువగా ఉందనో, రంగు మారిందనో ఇష్టారాజ్యంగా ధర చెల్లిస్తున్నారు. ఇప్పుడు 12 శాతం ఉంటేనే నాసిరకం అంటూ ధర తగ్గిస్తున్నారు. పంట దిగుబడి సమయంలో, మార్కెట్‌కు తరలించే సమయంలో వర్షాలు, తుఫానులు రావడం తెలిసిందే. తద్వారా తేమశాతం కొంచెం పెరగడమూ సహజమే. ఈ నేపథ్యంలో రైతు పట్ల కనీస సానుభూతితో వ్యవహరించ కుండా కొర్రీలతో చుక్కలు చూపించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఇతర రాష్ట్రాల్లోనూ యాప్ కారణంగా పత్తి రైతులు యాతనలు పడ్డారు. పంజాబ్ రైతులైతే ఈ యాప్ తమకొద్దని తిరస్కరించారు. ఈ క్రమంలో దేశంలో పత్తి మార్కెట్ తీవ్రమైన కుదుపులు ఎదుర్కోవడం కారణంగా పత్తి పండింప రైతులకు శరాఘాతంగా మారింది.

# థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసల నిషేధం

**● అధ్యక్షుడు ట్రంప్ మరో కీలక ప్రకటన**



**వాషింగ్టన్,నవంబర్28:** అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం సమీపంలో కాల్పుల ఘటన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పేద దేశాల నుంచి అగ్రరాజ్యానికి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తామని ప్రకటించారు. దీనిపై ఇప్పటికే అమెరికా యంత్రాంగం చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. మరోవైపు, వలసదారులకు అన్నిరకాల ప్రభుత్వ సబ్సిడీలు, ఫెడరల్ బెనిఫిట్స్‌ను కూడా నిలివేస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అమెరికా సాంకేతికంగా ముందుకెళ్తున్నప్పటికీ.. మన ఇమిగ్రేషన్ విధానం ఆ ప్రయోజనాలను, చాలామంది జీవన పరిస్థితులను దెబ్బతీస్తోంది. అందుకే.. అమెరికా వ్యవస్థ పూర్తిగా కోలుకునేందుకు వీలుగా.. థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. జో బైడెన్ ఆటోపెన్‌తో సంతకం చేసిన లక్షల మంది అక్రమ అడ్మిషన్లను రద్దు చేయనున్నట్లు తెలిపారు. అమెరికాకు ఆస్తి కాని లేదా మన దేశాన్ని ప్రేమించని వ్యక్తులను ఇక్కడి నుంచి పంపించేస్తాం. అమెరికాయేతర పౌరులందరికీ ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను నిలిపివేస్తాం అని అన్నారు. దేశ ప్రశాంతతకు భంగం కలిగించే, మన భద్రతకు ముప్పుగా మారే వారిని బహిష్కరిస్తాం. తిరోగమన వలస విధానంతోనే ఈ లక్ష్యాలను సాధించగలం అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. శ్వేత సౌధానికి రెండు బ్లాకుల దూరంలో బుధవారం మధ్యాహ్నం అమెరికా కాలమానం ప్రకారం కాల్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో నేషనల్ గార్డ్‌కు చెందిన ఓ సభ్యురాలు ప్రాణాలు కోల్పోగా.. మరొకరు గాయపడ్డారు. నిందితుడిని అఫ్గాన్‌కు చెందిన రెహ్మానుల్లా లకన్‌వాల్‌గా గుర్తించారు. సీఐఏ మద్దతు ఉన్న అఫ్గాన్ ప్రత్యేక సైనిక విభాగంలో అతడు కొన్నాళ్లు పనిచేసి అమెరికాకు వలస వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ వలసలపై తాజా నిర్ణయం తీసుకున్నారు. అంతేకాదు.. అఫ్గాన్‌తో సహా మరో 18 దేశాలకు చెందిన గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌ను అధికారులు సమీక్షించనున్నారు. పేద, అభివృద్ధి అంతగా లేని దేశాలను థర్డ్ వరల్డ్ కంట్రీస్‌గా పిలిచేవారు. దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలోని అనేక దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. ప్రస్తుతం వీటిని తక్కువ ఆదాయం కలిగిన దేశాలుగా పేర్కొంటున్నారు. దక్షిణ సూడాన్, సోమాలియా, నైగర్, బుర్కినా ఫాసో, బురుండి, అఎ÷-గానిస్థాన్, మడగాస్కర్, ఇథియోపియా, లైబీరియా, పాకిస్థాన్, సిరియా, ఉగాండా వంటి దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. దీంతో ఇప్పటికే అక్కడ నివాసం ఉంటున్న వారిని వెనక్కి పంపడం ఖాయమని తెలుస్తోంది

# దిల్లీ పేలుడు కేసులో ఎన్ఐఎ దర్యాప్తు ముమ్మరం

**అల్-ఫలా విశ్వవిద్యాలయానికి డాక్టర్ షాహిన్**

**సీన్ రిక్రియేషన్‌తో మూలాలు గుర్తించే యత్నం**

**న్యూఢిల్లీ,నవంబర్28:** దిల్లీ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ దర్యాప్తు ముమ్మరం గా సాగుతోంది. అన్ని కోణాల్లో దర్యాప్తును విశ్లేషిస్తున్నారు. ఈ క్రమంలో ఫరీదాబాద్ ఉగ్ర కుట్రలో భాగస్వామి అయిన డాక్టర్ షాహిన్ ను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సీన్ రీక్రియేషన్ కోసం నిందితులతో సంబంధమున్న అల్-ఫలా విశ్వవిద్యాలయానికి తీసుకువెళ్లారు. ఫరీదాబాద్ మాడ్యూల్ తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఎన్ఐఎ అధికారులు డాక్టర్ షాహిన్ సహా ఏడుగురిని అరెస్టు చేశారు. తామంతా కలిసి దాదాపు రెండేళ్ల నుంచి అమ్మోనియం నైట్రేట్ వంటి పేలుడు పదార్థాలను సేకరిస్తున్నట్లు ఆమె అంగీకరించింది. వీటిని ఉపయోగించి పాక్‌కు చెందిన జైషే ఉగ్ర సంస్థ కోసం దేశవ్యాప్తంగా దాడులు చేసేందుకు సన్నాహాలు చేసినట్లు తెలిపింది. గురువారం విచారణలో భాగంగా డాక్టర్ షాహిన్ తన భార్య అని సహ నిందితుడు ముజమ్మిల్ షకీల్ పేర్కొన్నట్లు అధికారులు వెల్లడించారు. అల్-ఫలా యూనివర్సిటీ సమీపంలోని మతపరమైన ప్రదేశంలో వారి వివాహం జరిగినట్లు తెలిపాడన్నారు. ఉగ్రకుట్ర దర్యాప్తులో భాగంగా ఈ కేసులో అరెస్టు చేసిన ఏడుగురు నిందితులను లఖ్‌నవూ, కాన్పూర్, సహరన్‌పూర్, ఫరీదాబాద్, జమ్మూకశ్మీర్‌లకు తీసుకువెళ్లనున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో జైషే మహిళా బ్రిగేడ్‌ల ఏర్పాటుకు షాహిన్ ఆన్‌లైన్ కోర్సులు ప్రారంభించినట్లు నిఘా వర్గాలు ఇప్పటికే గుర్తించడంతో అల్-ఫలాలోని ఇతర మహిళా వైద్యులను కూడా ఆమె ప్రభావితం చేసి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. యూనివర్సిటీలో ఎవరైనా ఉగ్ర మద్దతుదారులు ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని.. వారిని గుర్తించడానికి నిఘా వర్గాలు పని చేస్తున్నాయన్నారు. అల్-ఫలాలో దర్యాప్తు తర్వాత తదుపరి విచారణ కోసం షాహిన్‌ను లఖ్‌నవూ, కాన్పూర్‌లకు తీసుకువెళ్లను న్నారు. అనుమానితులకు ఆయా ప్రదేశాల్లోని వ్యక్తులతో ఉన్న పరిచయాలు, ఎవరెవరు వారికి సహకరించారు అనే విషయాలను తెలుసుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్‌తో మరికొందరు వైద్యులకు కూడా సంబంధాలు ఉండే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఉగ్ర మాడ్యూల్ ఆసుపత్రులు, క్లినిక్‌ల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోందని.. సహాయం కోసం విద్యావంతులైన వ్యక్తులను నియమించుకుంటున్నట్లు గుర్తించామన్నారు.



# సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నాం



**జనవరి 1న ఆయుధాలు వదిలి వస్తాం**

**ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖ**

**రాయపూర్,నవంబర్28:** మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర- మధ్యప్రదేశ్- ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్‌తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు.

# సిసిఐ నిబంధనల మార్పు



**● రాష్ట్ర విజ్ఞప్తిపై స్పందించని కేంద్రం**

**గుంటూరు,నవంబర్28:** పత్తి కొనుగోలుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూపొందించిన నిబంధనలు సడలించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ఇప్పటి వరకు సానుకూల స్పందన రాలేదు. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంలో కీలకంగా ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో రైతులకు సంబంధించి అనేక విజ్ఞప్తులు చేసినా ఫలితం కనిపించడం లేదు. ఈ ఏడాది మార్చిలోనే మిర్చి రైతులకు సాయం అందిస్తామని చెప్పిన కేంద్రం ఒక్క రూపాయి కూడా కేటాయించ లేదు. ధరలు తగ్గి ఒక్కో రైతు సగటున రూ.లక్ష వరకు నష్టపోయారు. కానీ, ఇటీవల గుంటూరు వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాత్రం రాష్ట్రంలో మిర్చి రైతులను ఆదుకున్నామని గొప్పగా ప్రకటించారు. తాజాగా, రాష్ట్రంలో 11 మార్కెట్ కమిటీల పరిధిలో 64 జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలను సిసిఐ ప్రారంభించింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రాష్ట్రంలో 5.40 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. దాదాపు ఎనిమిది లక్షల క్వింటాళ్ల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు.సిసిఐ ద్వారా ఇప్పటి వరకు నాలుగు వేల మంది రైతుల నుంచి 90 వేల క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేశారు.

## మటన్, చికెన్ తిన్న తర్వాత వీటిని తీసుకుంటున్నారా? జాగ్రత్త!

చాలామంది ఎక్కువగా నాన్‌వెజ్ ను ఇష్టపడుతూ ఉంటారు. తరచూ మటన్, చికెన్ తింటూ ఉంటారు. చాలా మందికి ముక్క లేనిదే ముద్ద దిగదు. రకరకాల వంటకాలను చేసి నాన్ వెజ్ ను ఇష్టంగా తినేవారు మాంసాహారం తిన్న తర్వాత కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.



**మాంసాహారం తిన్నాక ఏ ఆహారాలను అసలు తీసుకోకూడదు?** మటన్, చికెన్ తిన్న తర్వాత ఎటువంటి ఆహారాలను అసలు తీసుకోకూడదు ? తీసుకుంటే ఎటువంటి సమస్యలు వస్తాయి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చికెన్ లేదా మటన్ తిన్న తర్వాత పొరపాటున కూడా తేనెను తీసుకోకూడదు. మటన్, చికెన్ శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. ఇదే సమయంలో తేనె కూడా ఉష్ణోగ్రతను మరింత పెంచుతుంది. దీని కారణంగా చర్మ సమస్యలు, రక్తపోటు పెంగడం వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల తేనెను అవాయిడ్ చేయండి.

**టీ తాగడం :** చాలామంది నాన్ వెజ్ ఆహారం తిన్న తర్వాత టీ తాగుతారు. మటన్ తిన్న వెంటనే టీ తాగడం ఆరోగ్యానికి చాలా హాని చేస్తుంది. టీలో టానిన్స్ అనే పదార్థం మాంసాహారంలోని ప్రోటీన్ లతో కలిసి జీవక్రియను అడ్డుకుంటుంది. దీంతో అజీర్ణం, గుండెల్లో మంట, ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. కనుక నాన్ వెజ్ ఆహారం తిన్న తర్వాత టీ కి దూరంగా ఉండాలి.

**పాలు తాగడం :** చాలామంది నాన్ వెజ్ తిన్న తర్వాత తెలియక పాలు తాగుతారు. అయితే నాన్ వెజ్ తిన్న తర్వాత పాలు తాగడం మంచిది కాదు. ఈ రెండు భిన్న లక్షణాలు జీర్ణక్రియలో ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంటుంది. నాన్ వెజ్ తిన్న తర్వాత పాలు తాగడం వల్ల కొంతమంది గ్యాస్ట్రిక్ సమస్యలను ఎదుర్కొంటారు.

**నాన్ వెజ్ తిన్నాక ఆహారాల విషయంలో జాగ్రత్త :** అందుకే పొరపాటున కూడా నాన్వెజ్ తిన్న తర్వాత తీసుకునే ఆహార పదార్థాలు ఎంపిక విషయంలో నిర్లక్ష్యం వహించకూడదు ఒకవేళ నిర్లక్ష్యంగా ఏది పడితే అది తింటే ఏది పడితే అది తాగితే కచ్చితంగా అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

## ఏ బ్లడ్ గ్రూప్ వారికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువ?

బ్రెయిన్ స్ట్రోక్, దీనినే మెదడు పోటు అని కూడా అంటారు, ఇది మెదడుకు రక్తం సరఫరా చేసే నాళాలలో ఆటంకం ఏర్పడినప్పుడు సంభవిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు , వైకల్యాలకు ఇది ఒక ప్రధాన కారణం. బ్రెయిన్ స్ట్రోక్ రావడానికి అనేక కారణాలు ఉన్నాయి, అందులో అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ధూమపానం, ఊబకాయం వంటివి ముఖ్యమైనవి. అయితే, ఇటీవల జరిగిన పరిశోధనల్లో, ఒక వ్యక్తి యొక్క బ్లడ్ గ్రూప్ కూడా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదాన్ని ప్రభావితం చేస్తుందని కనుగొన్నారు.



**పరిశోధనలు ఏం చెబుతున్నాయి?:** అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ జర్నల్ అయిన 'న్యూరాలజీ'లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, A బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి 60 సంవత్సరాల కంటే ముందే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తేలింది. ఈ అధ్యయనంలో, ప్రపంచవ్యాప్తంగా 17,000 మంది స్ట్రోక్ రోగులు , 6,00,000 మంది ఆరోగ్యకరమైన వ్యక్తుల డేటాను విశ్లేషించారు. ఈ విశ్లేషణలో, A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి ఇతరులతో పోలిస్తే 16% ఎక్కువ ప్రమాదం ఉందని కనుగొన్నారు. అదే సమయంలో, O' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి స్ట్రోక్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉందని గుర్తించారు.

**ఎందుకు "ఏ బ్లడ్ గ్రూప్‌కు ఎక్కువ ప్రమాదం?:** »A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారిలో రక్తం గడ్డకట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు భావిస్తున్నారు. రక్తం గడ్డకట్టడం అనేది స్ట్రోక్‌కు దారితీసే ప్రధాన కారణాలలో ఒకటి. అయితే, దీనికి ఖచ్చితమైన కారణాలు ఇంకా పూర్తిగా అర్థం కాలేదు. మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉంది. అయితే ఇతర అంశాలు కూడా పరిగణలోకి తీసుకుంటే 60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. పురుషులతో పోలిస్తే మహిళల్లో ఈ ప్రభావం కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. అధిక రక్తపోటు, మధుమేహం వంటి ఇతర ప్రమాద కారకాలు ఉన్నవారిలో బ్లడ్ గ్రూప్ ప్రభావం మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. »A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం కొంచెం ఎక్కు వగా ఉన్నప్పటికీ, ఇది ఒక చిన్న ప్రమాద కారకం మాత్రమే అని గుర్తుంచుకోవాలి. బ్లడ్ గ్రూప్ ఏమైనప్పటికీ, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం, రక్తపోటు , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం, ధూమ పానం మానేయడం , క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా స్ట్రోక్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు.

## అధిక బరువు తగ్గాలని చూస్తున్నారా..?
### అయితే ఈ పండ్లను మీ డైట్‌లో చేర్చుకోండి..!

అధిక బరువును తగ్గించుకునేందుకు చాలా మంది అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. సరైన సమయానికి ఆహారం తినడం, వ్యాయామం చేయడం, వేళకు నిద్రపోవడం, సరైన డైట్‌ను పాటించడం వంటివి చేస్తుంటారు. అయితే బరువును తగ్గించడంలో మనం తినే ఆహారం ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలో భాగంగా పలు రకాల పండ్లను తీసుకోవాల్సి ఉంటుంది. ఇవి పోషకాలను అందించడమే కాదు మన శరీరానికి శక్తి వచ్చేలా చేస్తాయి. అలాగే అధిక బరువును తగ్గిస్తాయి. మీరు గనక బరువు తగ్గించుకోవాలనుకునే ప్రణాళికలో ఉంటే కచ్చితంగా ఈ పండ్లను డైట్‌లో చేర్చుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్ల వల్ల బరువును త్వరగా తగ్గించుకునేందుకు వీలుంటుందని అంటున్నారు.



**యాపిల్, బెర్రీలు..**

యాపిల్ పండ్లు ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి ఫేవరెట్ పండ్లుగా ఉన్నాయి. ఈ పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువే. అందువల్ల యాపిల్ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బ్లూ బెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే బరువును త్వరగా తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఒబెసిటీ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ బీపీ, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. శరీరంలోని కొవ్వు కరిగేలా చేస్తాయి.

**నారింజ, పుచ్చకాయలు..**

నారింజ పండ్లలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అధిక బరువును త్వరగా తగ్గించుకోవచ్చు. నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇది మెటబాలిజం పెరిగేందుకు దోహదం చేస్తుంది. తరచూ నారింజ పండ్లను తింటుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. అధిక బరువు తగ్గుతారు. పుచ్చకాయలు, ఖర్బూజాల్లో నీటి శాతం అధికంగా ఉంటుంది. క్యాలరీలు కూడా వీటిల్లో తక్కువగానే ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తినడం వల్ల ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో బరువు తగ్గడం సులభతరం అవుతుంది.

**దానిమ్మ, బొప్పాయి..**

దానిమ్మ పండ్లలో పొటాషియం, మెగ్నిషియం, విటమిన్ సి, జింక్ అధికంగా ఉంటాయి. ఇవి అధిక బరువు తగ్గేందుకు ఎంతో సహాయం చేస్తాయి. దానిమ్మ పండ్లలో ఆంథో సయనిన్స్, టానిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు ఉపయోగపడతాయి. దానిమ్మ పండ్లను రోజూ తింటుంటే బరువును తేలిగ్గా తగ్గించుకోవచ్చు. అధిక బరువు తగ్గేందుకు బొప్పాయి పండు కూడా మేలు చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బొప్పాయి పండ్లలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ శరీర మెటబాలిజంను పెంచుతుంది. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఫలితంగా శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకోవచ్చు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇలా పలు రకాల పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే దీంతో అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.

## మీకు గుల్కండ్ గురించి తెలుసా..?దీన్ని రోజూ తింటే.. ఎన్నో లాభాలు..!

మనకు ఆరోగ్యాన్ని అందించే ఆహారాలు మన చుట్టూనే ఎన్నో ఉన్నాయి. కానీ అలాంటి ఆహారాల గురించి చాలా మందికి తెలియదు. వాటి గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి ఆహారాల్లో గుల్కండ్ కూడా ఒకటి.ఎ మనకు ఆరోగ్యాన్ని అందించే ఆహారాలు మన చుట్టూనే ఎన్నో ఉన్నాయి. కానీ అలాంటి ఆహారాల గురించి చాలా మందికి తెలియదు. వాటి గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి ఆహారాల్లో గుల్కండ్ కూడా ఒకటి. చాలా మందికి దీని గురించి తెలియదు. కానీ స్వీట్ పాన్ తినేవారికి మాత్రం తెలుస్తుంది. ఎందుకంటే స్వీట్ పాన్‌లో గుల్కండ్‌ను కూడా వేస్తారు. ఇది ఎంతో తియ్యగా, అద్భుతమైన రుచిని కలిగి ఉంటుంది. వాస్తవానికి మనకు గుల్కండ్ నేరుగా తినేందుకు కూడా లభిస్తుంది. కానీ దీని గురించి చాలా మందికి తెలియకపోవడం వల్ల దీన్ని ఎవరూ తినడం లేదు. ఇది చాలా అద్భుతమైన ఆహారమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**వేడి తగ్గుతుంది..**

గులాబీ పువ్వుల రెక్కలతో గుల్కండ్‌ను తయారు చేస్తారు. దీనికి శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంటుంది. కనుక దీన్ని వేసవిలో ఎక్కువగా తింటుంటారు. ఇక చాలా చోట్ల లస్సీ, ఫాలూదా వంటి పానీయాల తయారీలోనూ కొందరు గుల్కండ్‌ను వాడుతుంటారు. ఈ క్రమంలోనే గుల్కండ్‌ను తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. గుల్కండ్‌ను కేవలం ఒక టీస్పూన్ మోతాదులోనే తినాల్సి ఉంటుంది. దీనికి శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంటుంది. కనుక ఎండలో తిరిగి వచ్చిన వారు వేడి చేయకూడదు అనుకుంటే ఒక టీస్పూన్ గుల్కండ్‌ను తినాలి. వేసవి తాపం నుంచి తట్టుకునేందుకు,వేడిని తగ్గించుకునేందుకు కూడా దీన్ని తినవచ్చు. ఇది ఎంతో రుచిగా ఉంటుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

గుల్కండ్ లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. గుల్కండ్‌ను తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాడుతుంది. మన జీర్ణ వ్యవస్థకు గుల్కండ్ ఎంతో మేలు చేస్తుంది. ఇది ప్రోబయోటిక్ ఆహారాల జాబితా కిందకు వస్తుంది. అందువల్ల దీన్ని తింటే జీర్ణక్రియ మెరుగు పడడంతోపాటు జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీంతో అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం నుంచి ఉపశమనం పొందవచ్చు. జీర్ణాశయం, పేగులు ఆరోగ్యంగా ఉంటాయి.

## దంతాలు పసుపు రంగులోకి మారాయా?
### ఇలా చేస్తే ముత్యాల్లా మెరిసిపోవడం పక్కా!



మన దంతాలు ప్రకృతి సమయంలో తెల్లగా ఉండేలా రూపొందబడ్డాయి. అయితే, క్రమంగా ఆహారపు అలవాట్లు, జీవనశైలి, మరియు కొన్ని ఆరోగ్య సమస్యల వల్ల పసుపు లేదా బూడిద రంగు మరకలు ఏర్పడతాయి. ముఖ్యంగా, కాఫీ, టీ, పొగ త్రాగడం, మరియు ఖనిజలవణాల అధిక ప్రమాణం గల నీటిని సేవించడం వల్ల ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ముత్యాల్లా మెరిసే తెల్లటి దంతాలు.. క్రమేనా పసుపు రంగులోకి మారడం ఆందోళన కలిగిస్తుంది. ఇతరులతో మాట్లాడేటప్పుడు ఇబ్బందికరంగా ఉంటుంది. అయితే, ఇంట్లోనే కొంత శ్రద్ధ వహించడం ద్వారా మన దంతాలను తిరిగి తెల్లబడేలా చేసుకోవచ్చు.

**1. బేకింగ్ సోడా -** నిమ్మరసం బేకింగ్ సోడా (Baking Soda ) ఒక సహజమైన శుభ్రపరిచే పదార్థం. ఇది దంతాలపై ఏర్పడిన మరకలను తొలగించడంలో సహాయపడుతుంది. కొద్దిగా బేకింగ్ సోడాలో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి పేస్ట్ తయారు చేసుకోండి. దాన్ని బ్రష్ సహాయంతో దంతాలకు అప్లై చేసి 1-2 నిమిషాల పాటు మర్దన చేయండి. ఆపై గోరువెచ్చని నీటితో కళ్లుక్కోండి. వారానికి 2 సార్లు మాత్రమే ఈ పద్ధతిని పాటించాలి, ఎందుకంటే ఎక్కువగా చేస్తే దంతాల ఎమల్షన్ నష్టం చెందే ప్రమాదం ఉంది.


**2. కొబ్బరి నూనెతో కూలింగ్ (Oil Pulling) :** కొబ్బరి నూనె దంతాలను శుభ్రపరచడంతో పాటు బ్యాక్టీరియాను తొలగించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను నోటిలో తీసుకుని 10-15 నిమిషాల పాటు తిప్పాలి. ఆ తర్వాత ఉమ్మి వేసి, గోరువెచ్చని నీటితో నోటిని శుభ్రం చేసుకోవాలి. ఇది ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

**3. ఆపిల్ సిడర్ వెనిగర్ :** ఆపిల్ సిడర్ వెనిగర్ (Apple Cider Vinegar) లో సహజమైన యాసిడ్‌లు ఉండటంతో, ఇది దంతాలపై ఉన్న మరకలను క్రమంగా తొలగించడంలో సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో 1 స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ కలిపి, దాంతో గార్గిల్ చేయాలి. వారానికి 2-3 సార్లు మాత్రమే ఉపయోగించాలి, ఎందుకంటే ఎక్కువగా చేస్తే దంతాల పల్లాలను ప్రభావితం చేయవచ్చు. ఆహారం తిన్న వెంటనే, ముఖ్యంగా టీ లేదా కాఫీ తీసుకున్న తర్వాత గోరువెచ్చని నీటితో పుక్కిలించడం వల్ల మరకలు ఏర్పడే అవకాశం తగ్గుతుంది

**4. స్ట్రాబెర్రీ - బేకింగ్ సోడా మిశ్రమం :** స్ట్రాబెర్రీలోని మాలిక్ యాసిడ్ (Malic Acid) దంతాలపై ఏర్పడిన మరకలను తొలగించడంలో సహాయపడుతుంది. రెండు స్ట్రాబెర్రీలను మెత్తగా మెదపి, అందులో అర టీస్పూన్ బేకింగ్ సోడా కలిపి పేస్ట్ తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని బ్రష్‌తో దంతాలకు అప్లై చేసి, 2-3 నిమిషాలు మర్దన చేయాలి. వారానికి ఒకసారి మాత్రమే ఈ విధానాన్ని ఉపయోగించాలి.

**5. తేనె - కర్పూరం :** తేనెకు సహజమైన యాంటీబాక్టీరియల్ గుణాలు ఉన్నాయి, ఇది దంతాలను ఆరోగ్యంగా ఉండేలా చేయడంలో సహాయపడుతుంది. తేనెలో చిటికెడు కర్పూరం కలిపి దంతాలకు అప్లై చేసి 2 నిమిషాల తర్వాత కడుక్కోవాలి. ఇది దంతాలపై ఏర్పడే బ్యాక్టీరియాను తగ్గించడంలో సహాయపడుతుంది.అంతే కాకుండా ఉదయం లేవగానే మరియు రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా బ్రష్ చేయాలి. ఫ్లోరైడ్ ఉన్న మంచి టూత్‌పేస్ట్ ఉపయోగించాలి. బ్రష్ చేయడం తర్వాత మౌత్ వాష్ ఉపయోగించడం మరింత మంచిది. దంతాలపై పసుపు మరకలు తొలగించడానికి ఇంట్లోనే కొన్ని సులభమైన, సహజమైన మార్గాలు అనుసరించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు. అయితే, దీర్ఘకాలిక మరకలు, లేదా తీవ్రమైన సమస్యలు ఉంటే, నిపుణులైన డెంటిస్ట్‌ను సంప్రదించడం మంచిది.

## వెల్లుల్లి పొట్టును పడేయకండి.. దాంతో కలిగే లాభాలు తెలిస్తే ఇకపై పడేయరు..!



వెల్లుల్లిని మనం తరచూ అనేక వంటకాల్లో ఉపయోగిస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లిని తింటే నోరంతా దుర్వాసన వస్తుందనే కారణంతో కొందరు దీన్ని దూరం పెడతారు.వెల్లుల్లిని మనం తరచూ అనేక వంటకాల్లో ఉపయోగిస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లిని తింటే నోరంతా దుర్వాసన వస్తుందనే కారణంతో కొందరు దీన్ని దూరం పెడతారు. కానీ వెల్లుల్లి మనకు అందించే ఆరోగ్య ప్రయోజనాలు బోలెడు. వెల్లుల్లిని రోజూ పచ్చిగా తింటే మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. వెల్లుల్లిని తినడం వల్ల షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయి. బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇంకా ఎన్నో లాభాలు ఉంటాయి. అయితే కేవలం వెల్లుల్లి మాత్రమే కాదు, దాని పొట్టు కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. దీంతో పలు అనారోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. వెల్లుల్లి పొట్టు మనకు ఏవిధంగా ఉపయోగపడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**చర్మ సంరక్షణకు..**

చర్మ సమస్యలతో బాధపడుతున్న వారికి వెల్లుల్లి పొట్టు చక్కని ఔషధంలా పనిచేస్తుంది. వెల్లుల్లి పొట్టును నీళ్లతో కలిపి పేస్ట్‌లా చేసి దాన్ని రాస్తుంటే చర్మంపై ఉండే వాపులు, దురదలు తగ్గుతాయి. అలాగే గాయాలు, పుండ్లు కూడా త్వరగా మానుతాయి. వెల్లుల్లి పొట్టులో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని సంరక్షిస్తాయి. చర్మ సమస్యలు తగ్గేలా చేస్తాయి. వెల్లుల్లి పొట్టును నేరుగా తినాల్సిన పనిలేదు .ఈ పొట్టును మీరు వండే సూప్‌లు లేదా కూరల్లో వేస్తే చాలు, వాటి ల్లో ఉండే సారం కూరల్లోకి దిగుతుంది. సూప్‌ల తయారీలో కూడా వెల్లుల్లి పొట్టును వేయవచ్చు. దీని వల్ల ఆ పొట్టులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సూప్‌లో కలుస్తాయి. దీంతో వెల్లుల్లి పొట్టులో ఉండే పోషకాలు మన శరీరానికి అందుతాయి.

**హార్ట్ ఎటాక్ రాదు..**

వెల్లుల్లి పొట్టును నీటిలో వేసి మరిగించి దాంతో డికాషన్ తయారు చేయవచ్చు. ఈ డికాషన్‌ను రాత్రి నిద్రకు ముందు తాగాలి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. వెల్లుల్లి పొట్టులో విటమిన్లు ఎ, సి, ఇ అధికంగా ఉంటాయి. అలాగే ఈ పొట్టులో ఫ్లేవనాయిడ్స్, క్వర్సెటిన్ అనే సమ్మేళనాలు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలలో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. రాత్రి పూట చాలా మందికి నిద్రలో ఉండగా కాలి పిక్కలు, కండరాలు పట్టుకుపోతుంటాయి. ఈ సమస్య నుంచి బయట పడేందుకు వెల్లుల్లి పొట్టు ఎంతగానో పనిచేస్తుంది. వెల్లుల్లి పొట్టు వేసి మరిగించిన నీళ్లను రాత్రి నిద్రకు ముందు తాగుతుండాలి. దీంతో ఈ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు.

**ఇమ్యూనిటీ పవర్‌కు..**

గుండె ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి పొట్టు ఎంతో మేలు చేస్తుంది. వెల్లుల్లి పొట్టులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి బీపీని క్రమబద్ధీకరిస్తాయి. దీంతో రక్త సరఫరా నియంత్రణలో ఉంటుంది. గుండె జబ్బులు రాకుండా రక్షించుకోవచ్చు. వెల్లుల్లి పొట్టులో సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీని వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. శరీరం రోగాలు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. వెల్లుల్లి పొట్టును నేరుగా తినలేని వారు దాన్ని పొడిగా చేసి అన్నంలో మొదటి ముద్దలోనూ కలిపి తినవచ్చు. ఇలా వెల్లుల్లి పొట్టును తీసుకుంటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## ధనియాల నీటితో బరువుకు చెక్... ఆరోగ్య అద్భుతాలు ఎన్నో!

మన ఆరోగ్యానికి దోహదం చేసే ఎన్నో దినుసులు మన ఇంట్లోనే ఉంటాయి. అయితే వాటిని ఎలా ఉపయోగించాలి? అనేది ప్రతి ఒక్కరు తెలుసుకొని ఉంటే మన ఇంట్లో ఉండే దినుసులతోనే మన ఆరోగ్యాన్ని మనం పొందవచ్చు. వంటింట్లో ఉండే అనేక దినుసులు జీలకర్ర, ధనియాలు, మెంతులు ఇలా ప్రతి ఒక్కటి మనకు విశేషమైన ఆరోగ్యాన్ని ఇస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.



**ధనియాల నీటితో ఆరోగ్యం :** ప్రస్తుతం మనం ఈరోజు ధనియాలు మనకు ఆరోగ్యానికి ఏ విధంగా దోహదం చేస్తాయి? ధనియాల నీళ్లతో మనం ఏ విధంగా ఆరోగ్యంగా ఉండవచ్చు ? అనేది తెలుసుకుందాం. రాత్రంతా ధనియాల గింజలను నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగితే బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ధనియాల నీటిలో విటమిన్ ఏ, విటమిన్ ఈ, విటమిన్ సి విటమిన్ కే పుష్కలంగా ఉంటాయి.

**ఆరోగ్య సమస్యలతో పాటు చర్మ సమస్యలకు పరిష్కారం :** ధనియాల నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలతో పాటు చర్మసమస్యలు కూడా తగ్గుతాయి. చర్మం ఆరోగ్యంగా కాంతివంతంగా మారుతుంది మన రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. వైరల్ ఇన్ఫెక్షన్ల బారి నుండి ధనియాల నీరు మనలను కాపాడుతుంది. ధనియాల నీరు ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఇది మన జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది.ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో ధనియాల నీటిని తాగడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తప్పక వస్తాయి.

**ధనియాల నీటితో డయాబెటిస్ కి చెక్ :** శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను ధనియాల నీరు తగ్గిస్తుంది. ముఖ్యంగా ధనియాల నీరు మన మెటబాలిజంను మెరుగుపరుస్తుంది.ఊబకాయంతో బాధపడే వారిలో బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. డయాబెటిస్ తో బాధపడేవారు ప్రతి రోజూ ధనియాల నీరు తాగితే డయాబెటిస్ నుంచి రక్షణ కలుగుతుంది. ధనియాల నీటితో జుట్టు బలోపేతం అవుతుంది. చర్మ ఆరోగ్యాన్ని ధనియాల నీరు మెరుగు పరుస్తుంది.

**హైబీపీకి, థైరాయిడ్ కి బెస్ట్ :** నరాలలో పేరుకుపోయిన కొవ్వు అడ్డంకులను తొలగించడంతో పాటు, అధిక రక్తపోటు సమస్యను తగ్గించడానికి ధనియాల నీరు ఉపయోగపడుతుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ధనియాల నీటిని ప్రతిరోజు ఉదయం క్రమం తప్పకుండా తీసుకుంటే థైరాయిడ్ సమస్యకు కూడా పరిష్కారం లభిస్తుంది. ఎవరైతే క్రమం తప్పకుండా దీనిని చేస్తారో తప్పక ఫలితం ఉంటుంది.

# గంభీర్‌కు మూడు నెలలు డెడ్‌లైన్!!



సౌతాఫ్రికాతో టీమ్‌ఇండియా టెస్టు సిరీస్ వైట్ వాష్ అయిన కారణంగా కోచ్ గౌతమ్ గంభీర్ భవితవ్యంపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. గతేడాది ఇదే క్రమంలో స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లోనూ భారత జట్టు వైట్ వాష్‌కు గురయ్యింది. ఇప్పుడు మరోసారి అదే పరిస్థితి రావడంతో గౌతమ్ గంభీర్‌పై బీసీసీఐ సమీక్ష నిర్వహిస్తున్నట్లు సమాచారం. అయితే ఇదే విషయమై కోచ్ గౌతమ్ గంభీర్‌పై తీవ్ర ఒత్తిడి ఉంది. వైట్ బాల్ మ్యాచ్‌ల సమయంలో టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌లను సమీక్షించాలని బీసీసీఐ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం గౌతమ్ గంభీర్ కోచ్ పదవికి ఎలాంటి ఆటంకం లేదని సమాచారం. దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ తర్వాత టీమ్‌ఇండియాలో బ్యాటింగ్ బలహీనతలు బయటపడ్డాయి. స్పిన్ పిచ్‌లపై ప్రస్తుత బ్యాటింగ్ లైనప్ ఇబ్బందులు పడినట్లు విమర్శలు వస్తున్నాయి. అదే విధంగా గంభీర్ ఇటీవల చేసిన ప్రకటన పట్ల బీసీసీఐ సంతోషంగా లేనట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ప్రస్తుతం అయితే అతని పదవికి ఎలాంటి ఢోకా లేదని తెలుస్తోంది. అయితే, భారత ప్రధాన కోచ్ గంభీర్ వ్యూహాత్మక నిర్ణయాలు %దీజజ×% అధికారులకు అస్సలు నచ్చలేదు. సాయి సుదర్శన్ స్థానంలో కోల్‌కతాలో నంబర్ 3 స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ని నియమించాలని గంభీర్ నిర్ణయం ఇప్పుడు వివాదాస్పదమైంది. సుదర్శన్, కరుణ్ నాయర్, సర్ఫరాజ్ ఖాన్ వంటి ఆటగాళ్లను స్పష్టమైన కారణం లేకుండా జట్టులో మార్పులు చేసినట్లు తేలింది. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండవ, చివరి టెస్ట్ కోసం గాయపడిన శుభ్‌మన్ గిల్ స్థానంలో సర్ఫరాజ్, కరుణ్, రుతురాజ్ గైక్వాడ్‌లను తీసుకోవాలని సూచించారని చెబుతున్నారు. కానీ గౌతమ్ గంభీర్ దేవ్‌దత్ పడిక్కల్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఎడమచేతి వాటం ఉన్న జట్టులో పడిక్కల్‌ను చేర్చడం వల్ల చివరికి జట్టు నిర్వహణ ధ్రువ్ జురెల్‌ను 4వ స్థానంలో ఉంచింది. నితీష్ కుమార్ రెడ్డి ప్లేయింగ్ %శ×%లోకి తిరిగి వచ్చారు. నితీష్ ఆడిన మూడు టెస్ట్‌లలో అతని పాత్ర అస్పష్టంగానే ఉంది. అయితే కోచ్ గౌతమ్ గంభీర్ భవితవ్యం మాత్రం రాబోయే టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ ఫలితంపై ఆధారపడి ఉంటుందని మాత్రం స్పష్టంగా తెలుస్తోంది. కోచ్ గంభీర్ సహా చీఫ్ సెలెక్టర్ అగార్కర్ నుండి వ్యూహాత్మక తప్పిదాలు, పేలవమైన ప్రణాళికకు మార్పు కోసం డిమాండ్స్ వస్తున్నాయి. 2026 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ అనుకున్నట్లుగా జరగకపోతే.. గౌతమ్ గంభీర్, అజిత్ అగార్కర్ ఇద్దరూ ఉద్వాసనకు గురయ్యే అవకాశం ఉందని అనేక మీడియా నివేదికలు నివేదించాయి. వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచకప్ టోర్నీని భారత్, శ్రీలంక వేదికగా నిర్వహించనున్నారు.

# ప్రధానితో భారత అంధుల క్రికెట్ జట్టు



టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత అంధుల క్రికెట్ జట్టు గురువారం ప్రధాని నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారత జట్టును ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా అభినందించారు. ఆటోగ్రాఫ్స్ చేసిన బ్యాట్‌ను ఈ సందర్భంగా భారత్ బృందం ప్రధానికి బహుమతిగా అందజేసింది.జట్టు సభ్యులకు ప్రధాని స్వీట్లు తినిపించడంతో పాటు ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. ఆరు దేశాలు పోటీపడిన ప్రపంచకప్‌లో ఫైనల్లో నేపాల్‌ను ఓడించి భారత్ ఛాంపియన్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపిక సారథ్యం వహించింది. సత్యసాయి జిల్లా అమరాపురం మండలం తంభాలట్టికి చెందిన దీపిక.. ప్రపంచకప్ విజయంతో ప్రధానిని కలుసుకుంది. తమ జట్టు సాధించిన ట్రోఫీని ప్రధాని నరేంద్ర మోదీకి చూపించింది.ఈ సందర్భంగా సుమారు 45 నిమిషాల పాటు జరిగిన ఇష్టాగోష్ఠిలో దీపిక, పాడేరు యువ క్రికెటర్ కరుణ కుమారి.. మోదీతో మాట్లాడారు. దీపిక పాటలు బాగా పాడుతుందని తెలిసి ఆమెను మోదీ ఒక పాట పాడాలని కోరారు. దాంతో దీపిక శివుని భక్తి గీతం పాడగా.. ఆమెను మోదీ అభినందించారు. కొన్ని క్రికెట్ బంతులపై జట్టు సభ్యులు మోదీ సంతకాలు తీసుకున్నారు.

# వన్డే సిరీస్‌కు సిద్ధమైన టీమ్‌ఇండియా

**సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్**

**నవంబర్ 30న రాంచీ వేదికగా తొలి వన్డే**

**బరిలో దిగనున్న రోహిత్ శర్మ, కోహ్లి**

**సచిన్, ద్రవిడ్ రికార్డుపై ఇరువురి కన్ను!**



సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ ఆడేందుకు టీమ్‌ఇండియా సిద్ధమైంది. ఈ సిరీస్‌లో మూడు వన్డేలు ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగా ఆదివారం (నవంబర్ 30) రాంచీ వేదికగా తొలి వన్డే మ్యాచ్ ఉంది. ఈ మ్యాచ్‌లో సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి బరిలో దిగనున్నారు. ఈ క్రమంలో అభిమానుల అందరి దృష్టి వాళ్లపైనే ఉంది. ఈ స్టార్లిద్దరూ ఈ సిరీస్‌లో ఏ రికార్డులు నెలకొల్పుతారా అని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో రో-కో తొలి మ్యాచ్‌లోనే ఓ అరుదైన ఘనత దక్కించుకోనున్నారు. భారత క్రికెట్‌లో దిగ్గజాలు సచిన్ తెందుల్కర్, రాహుల్ ద్రవిడ్ అనేక మ్యాచ్‌ల్లో జట్టును గెలిపించారు. ఈ ఇద్దరూ జట్టు తరఫున అనేక భారీ భాగస్వామ్యాలు నెలకొల్పారు. అంతర్జాతీయ క్రికెట్‌లో వీరిద్దరూ జోడీగా భారత్ తరఫున 391 మ్యాచ్‌లు ఆడారు. వీళ్లిద్దరి తర్వాత రోహిత్- విరాట్ జోడీ అత్యంత సక్సెస్‌ఫుల్ జోడీగా పేరుతెచ్చుకుంది. సచిన్- ద్రవిడ్ రిటైరైన తర్వాత రో-కో జోడీనే టీమ్‌ఇండియాకు వెన్నుముకలా నిలబడింది. ఈ ఇద్దరూ అనేక మ్యాచ్‌ల్లో కీలక ఇన్నింగ్స్ ఆడి భారత్‌ను గెలిపించారు. అయితే టీమ్‌ఇండియా క్రికెట్ చరిత్రలో రోహిత్ శర్మ, కోహ్లి జోడీ కూడా ఇప్పటిదాకా 391 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడారు. రాంచీ వన్డేలో ఈ ఇద్దరూ క్రీజులో ఉంటే చాలు వీళ్ల మ్యాచ్‌ల సంఖ్య 392 అవుతుంది. దీంతో సచిన్- ద్రవిడ్ రికార్డ్ బ్రేక్ అవుతుంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ చరిత్రలో మరే ఇతర జోడీ కూడా ఇన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడలేదు. ఇక ప్రస్తుతం యాక్టీవ్‌గా ఉన్న ప్లేయర్లలో విరాట్ – రవీంద్ర జడేజా ఇప్పటివరకు టీమ్‌ఇండియా తరఫున 309 అంతర్జాతీయ మ్యాచుల్లో జోడీగా ఆడారు. తొలి వన్డే కోసం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఇప్పటికే రాంచీకి చేరుకున్నారు. నెట్స్‌లో ప్రాక్టీస్ కూడా మొదలు పెట్టేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గతనెల ఆస్ట్రేలియా వన్డే సిరీస్‌లో అదరగొట్టినట్లే, సౌతాఫ్రికాపై కూడా రఫ్ఫాడించాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కాగా, రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయపడడంతో ఈ సిరీస్‌లో కే ఎల్ రాహుల్ భారత్‌కు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ వన్డేకు యంగ్ ప్లేయర్లు తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, ధ్రువ్ జురెల్ ఎంపికయ్యారు. ఇక రోహిత్ శర్మతో కలిసి యశస్వీ జైస్వాల్ ఇన్నింగ్స్‌ను ఆరంభించే అవకాశాలు ఉన్నాయి. సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు భారత్ జట్టు రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్, ధ్రువ్ జురెల్

# మంధాన తండ్రి కోలుకోగానే పలాశ్‌తో వివాహం

**• పలాశ్ తల్లి అమిత ముచ్చల్ వెల్లడి**



టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన- పలాశ్ ముచ్చల్ పెళ్లిపై గందరగోళం నెలకొంది. ఈనెల 23న ఈ పెళ్లి జరగాల్సి ఉండగా, ఆ రోజు స్మృతి తండ్రి శ్రీనివాస్ అనారోగ్యానికి గురవ్వడంతో వాయిదా పడింది. ఆ తర్వాత వరుడు పలాశ్ కూడా అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరడం, అతడు ఇంకో అమ్మాయితో క్లోజ్ ఎఫైర్స్ ఉన్నాయని ఆరోపణలు ఎదుర్కోవడంతో అభిమానులు కన్‌ఫ్యూజన్‌కు గురయ్యారు. దీంతో వీళ్ల పెళ్లి గురించి ఆందోళన నెలకొంది. తాజాగా దీనిపై పలాశ్ తల్లి అమిత ముచ్చల్ స్పందించారు. స్మృతి- పలాశ్ పెళ్లి వ్యవహారంలో అనేక రూమర్స్ వస్తున్న వేళ వరుడి తల్లి అమిత ఈ సస్పెన్స్‌కు తెరదించారు. అతి త్వరలోనే వాళ్ల పెళ్లి జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. స్మృతి తండ్రితో పలాశ్‌కు మంచి అనుబంధం ఉందని అందుకే తాము పెళ్లి వాయిదా వేసుకున్నట్లు చెప్పారు. ఆయన పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఇంటికి వచ్చిన తర్వాత పెళ్లి ఉంటుందని తెలిపారు. పెళ్లి వేడుకలకు కుటుంబ సభ్యులంతా మానసికంగా, శారీరకంగా రెడీగా ఉండాలని పలాశ్ కోరుకుంటున్నట్లు ఆమె వివరించారు. స్మృతి తండ్రి ఆరోగ్యం పట్ల తమ కుమారుడికి ఉన్న శ్రద్ధ గౌరవాన్ని ప్రదర్శిస్తుందని, తాను ఫ్యామిలీకి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నాడో తెలుపుతుందని చెప్పారు.'మంధాన తండ్రి కోలుకోగానే స్మృతి- పలాశ్ వివాహం ఉంటుంది. ఆమెను తన భార్యగా ఇంటికి తీసుకొచ్చేందుకు పలాశ్ అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. మేం కూడా వాళ్లకు స్వాగతం పలికేందుకు ఉత్సాహంగా ఉన్నాం. ఆ స్పెషల్ డే కోసం వాళ్లిద్దరూ ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం అంతా బాగానే ఉంది. త్వరలోనే ఇరుకుటుంబాలు, సన్నిహితుల సమక్షంలో స్మృతి- పలాశ్ పెళ్లి గ్రాండ్‌గా జరుగుతుంది' అని అమిత పేర్కొన్నారు.మహారాష్ట్ర సాంగ్లీలో ఓ ఫామ్‌హౌస్‌లో స్మృతి- పలాశ్ పెళ్లి వేడుకలు, సంగీత్, హల్దీ, మెహందీ ఈవెంట్లు గతవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు మహిళా క్రికెటర్లు హాజరై సందడి చేశారు. కాబోయే భర్త పలాశ్‌తో స్మృతి డ్యాన్స్ స్టెప్పులు వేసింది. ఈ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆమె స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. అవి వైరల్ అయ్యాయి. అయితే తండ్రి అనారోగ్యం పాలవ్వడం, పెళ్లి పోస్ట్‌పోన్ కావడంతో ఆమె ఈ వేడుకలు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియా నుంచి తొలగించింది. చాటింగ్ స్క్రీన్‌షాట్లు వైరల్‌ఆ తర్వాత స్మృతిని కించపరుస్తూ పలాశ్ ఇంకో అమ్మాయితో చాట్ చేస్తున్నట్లు ఆరోపిస్తున్న చాటింగ్ స్క్రీన్ షాట్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో అతడు స్మృతిని చీట్ చేస్తున్నాడంటూ నెటిజన్లు కామెంట్ చేశారు. కానీ దీనిపై ఇరు కుటుంబాలు కూడా స్పందించలేదు.స్మృతి పెళ్లి వాయిదా పడడంతో ఆమె స్నేహితురాలు, క్రికెటర్ జెమీమా రోడ్రిగ్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది.

# భారత్ , శ్రీలంక టీ20 సిరీస్‌కు షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ




నవంబర్ 2న విశ్వవిజేతలుగా నిలిచిన భారత మహిళల క్రికెట్, ఇక వచ్చే ఏడాది జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌పై కన్నేసింది. ఈ క్రమంలోనే భారత్ మహిళల జట్టు మళ్లీ ఎప్పుడు బరిలోకి దిగుతుంది. ఎవరితో ఏ సిరీస్‌లో ఆడనుందో అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వచ్చే నెల భారత్ మహిళల జట్టు, శ్రీలంకతో టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ కోసం శ్రీలంక మహిళల క్రికెట్ జట్టు భారత్ పర్యటనకు రానుంది. ఈ టూర్‌లో 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఉండనుంది. ఈ సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోనే టీమ్‌ఇండియా బరిలోకి దిగనుంది. తాజాగా బీసీసీఐ ఈ సిరీస్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇందులో రెండు మ్యాచ్‌లు తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ విశాఖపట్టణం వేదికగా జరగనుండడం లోకల్ ఫ్యాన్స్‌కు కిక్ ఇచ్చే విషయం. ఇక త్వరలోనే ఈ సిరీస్‌కు సంబంధించిన జట్టును కూడా బీసీసీఐ ప్రకటించే ఛాన్స్ ఉంది.డిసెంబర్ 21న ఈ సిరీస్ ప్రారంభం కానుంది. తొలి రెండు మ్యాచ్‌లు డిసెంబర్ 21, 23 తేదీలలో విశాఖపట్నంలో జరుగుతాయి. దీని తర్వాత డిసెంబర్ 26, 28, 30 తేదీలలో తిరువనంతపురంలో చివరి మూడు టీ20 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ సిరీస్‌తో మరోసారి అభిమానులకు టీమ్‌ఇండియా మహిళా క్రీడాకారుల ఆటను చూసే అవకాశం ఉంది.శ్రీలంకపై భారత్‌కు మంచి రికార్డు ఉంది. ఇప్పటిదాకా ఇరుజట్ల మధ్య 26 మ్యాచ్‌లు జరగ్గా అందులో భారత్ 20 విజయాలతో సూపర్ ట్రాక్ రికార్డును కలిగి ఉంది. శ్రీలంక చివరిసారిగా భారత్‌ను 2014లో ఓడించింది. ఇక రీసెంట్‌గా వరల్డ్‌కప్ నెగ్గిన జోష్‌లో ఉన్న టీమ్‌ఇండియా, స్వదేశంలో జరగనున్న ఈ సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు.కాగా, ఈ సిరీస్ వచ్చే ఏడాది జరగనున్న మహిళల టీ20 వరల్డ్‌కప్‌నకు సన్నద్ధంగా ఉపయోగపడుతుంది.

# ఉప్పల్‌లో టీ20 మ్యాచ్‌లకు ఫ్రీ ఎంట్రీ!



ప్రతిష్టాత్మక దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా హైదరాబాద్, ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో గ్రూప్-సీ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇప్పటికే నాలుగు మ్యాచ్‌లు పూర్తి కాగా.. మరో 10 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్‌లు చూసేందుకు ప్రేక్షకులకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఫ్రీ ఎంట్రీ కల్పించింది. ఈ అవకాశాన్ని క్రికెట్ అభిమానులు ఉపయోగించుకోవాలని హెచ్‌సీఏ పేర్కొంది.ఫ్రీగా మ్యాచ్‌లు చూడాలనుకునేవారు గేట్ నెంబర్ 3 నుంచి స్టేడియంలోకి ఉచితంగా వెళ్లవచ్చు. నవంబర్ 26న ఈ టోర్నీ ప్రారంభం కాగా.. ఉప్పల్ స్టేడియం వేదికగా నాలుగు మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఈ టోర్నీలో దేశవాళీతో పాటు వెటరన్ స్టార్ క్రికెటర్లు బరిలోకి దిగుతున్నారు. బరోడా తరఫున హార్దిక్ పాండ్యా బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. అతన్ని చూసే అవకాశం ప్రేక్షకులకు దక్కుతుంది.ఫ్రీగా మ్యాచ్‌లు చూడాలనుకునేవారు గేట్ నెంబర్ 3 నుంచి స్టేడియంలోకి ఉచితంగా వెళ్లవచ్చు. నవంబర్ 26న ఈ టోర్నీ ప్రారంభం కాగా.. ఉప్పల్ స్టేడియం వేదికగా నాలుగు మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఈ టోర్నీలో దేశవాళీతో పాటు వెటరన్ స్టార్ క్రికెటర్లు బరిలోకి దిగుతున్నారు.




## రివాల్వార్ రీటాగా వచ్చిన కీర్తి సురేశ్

ఓ వైపు కథానాయికగా కమర్షియల్ సినిమాల్లో నటిస్తూనే.. మరోవైపు నాయికా ప్రాధాన్య చిత్రాలతోనూ జోరు చూపించే ప్రయత్నం చేస్తోంది కీర్తి సురేశ్. ఇప్పుడామె నుంచి వచ్చిన యాక్షన్ సినిమా 'రివాల్వర్ రీటా'. పాండిచ్చేరిని అడ్డాగా చేసుకుని ఓ నేర సామ్రాజ్యాన్ని సృష్టిస్తాడు డాన్ డ్రాకులా పాండ్యన్ (సూపర్ సుబ్బరాయన్). అతన్ని ఎలాగైనా హత్య చేసి తన సోదరుడి చావుకు ప్రతీకారం తీర్చుకోవాలని నర్సింహారెడ్డి (అజయ్ ఘోష్) ఓ ముఠాతో రూ.5 కోట్లకి ఒప్పందం కుదుర్చుకుంటాడు. దీనిలో భాగంగా పాండ్యన్‌ను హనీట్రాప్ చేసి చంపేందుకు ప్రణాళిక రచించగా.. అతను డ్రగ్స్ మత్తులో ఓ ఇంటికి వెళ్లబోయి పొరపాటున పక్క వీధిలో ఉన్న రీటా (కీర్తి సురేశ్) ఇంటికి వెళ్తాడు. అక్కడ అనుకోకుండా జరిగిన గొడవలో రీటా తల్లి (రాధికా శరత్ కుమార్) కొట్టిన దెబ్బకు పాండ్యన్ అక్కడిక్కడే ప్రాణాలు విడుస్తాడు. మరి ఆ తర్వాత ఏమైంది? డ్రాకులా పాండ్యన్ హత్య వల్ల రీటా కుటుంబం ఎలాంటి చిక్కుల్లో పడింది? పాండ్యన్‌ను హత్య చేసి రూ.5కోట్లు కొట్టేయాలనుకున్న మార్టిన్ ముఠా వల్ల రీటాకి ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? తన తండ్రి జాడ వెతుక్కుంటూ వేట మొదలు పెట్టిన బాబీ పాండ్యన్ (సునీల్)కి రీటా కుటుంబం చేసిన పని గురించి తెలిసిందా? లేదా? అన్నది చిత్ర కథ. ఇది పగ, ప్రతీకారాలతో ముడిపడి ఉన్న క్రైమ్ కామెడీ థ్రిల్లర్. కర్మ ఎవరినీ విడిచి పెట్టదు.. దాని ఫలితాన్ని అనుభవించక తప్పదనే కోణంలో సాగుతుంది. కథానాయిక కుటుంబంలో జరిగిన ఓ అన్యాయానికి కాలం కర్మ రూపంలో ఎలా బదులు తీర్చుకునే అవకాశమిచ్చిందన్నది ఆసక్తికరంగా ఉంటుంది. లైన్‌గా చూసినప్పుడు ఈ కథ ఆసక్తిరేకెత్తించేలాగే ఉన్నా.. దాన్ని తెరపై ఆవిష్కరించిన విధానం ఏమాత్రం మెప్పించదు. ఈ క్రైమ్ కామెడీ థ్రిల్లర్‌లో ఇటు నవ్వులు.. అటు థ్రిల్ ఏదీ సరిగ్గా పండలేదు. కథా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ సినిమాను మొదలు పెట్టిన దర్శకుడు.. డ్రాకులా పాండ్యన్ ప్రాణాలు కోల్పోవడంతో కీలక మలుపు తిప్పాడు. ఇక అక్కడి నుంచి ఇంట్లో శవాన్ని మాయం చేసేందుకు ఇటు రీటా కుటుంబం పడే పాట్లు.. అటు ఆ శవాన్ని దక్కించుకునేందుకు మార్టిన్ గ్యాంగ్ చేసే ప్రయత్నాలతో కథ ముందుకు సాగుతుంది.రీటా పాత్రలో కీర్తి సురేశ్ తెరపై అందంగా కనిపించింది. నటిగా ఇది ఆమెకు సవాల్ విసిరే పాత్రేమీ కాదు. సినిమా మొత్తం దాదాపు ఒకే ఎక్స్‌ప్రెషన్‌లో కనిపిస్తుంది. ద్వితీయార్ధంలో తనలోని యాక్షన్ కోణాన్ని రుచి చూపించింది. తల్లి పాత్రలో రాధికా శరత్ కుమార్ నటన అక్కడక్కడా నవ్వులు పూయించింది. ప్రతినాయకుడిగా బాబీ పాండ్యన్ పాత్రలో సునీల్ ఆద్యంతం సీరియస్ లుక్‌లోనే కనిపించారు. తన ఆహార్యం కొత్తగా ఉంది. జాన్ విజయ్, సూపర్ సుబ్బరాయన్, అజయ్ ఘోష్ తదితరుల పాత్రలు పరిధి మేరకు ఉంటాయి.



## స్పిరిట్ షూట్‌లో ప్రభాస్ బిజీ

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'స్పిరిట్' షూటింగ్ మొదలైంది.స్పిరిట్' కోసం రంగంలోకి దిగారు కథానాయకుడు ప్రభాస్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ముస్తాబవుతున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ సిరీస్ ఫిల్మ్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఇటీవలే లాంఛనంగా మొదలైన ఈ సినిమా హైదరాబాద్‌లో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించుకుంది. దీనికోసం ప్రభాస్ గురువారం సెట్‌లోకి అడుగు పెట్టారు. ప్రస్తుతం ఆయనపై ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలిసింది. ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో ఈ షూట్ నిర్విరామంగా కొనసాగనుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా భారీ హంగులతో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. ప్రభాస్ ఇందులో శక్తిమంతమైన ఐపీఎస్ అధికారిగా సరికొత్త లుక్‌తో కనువిందు చేయనున్నారు. దీనికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. హీరో ప్రభాస్ శుక్రవారం నుంచి నేరుగా 'స్పిరిట్' సెట్స్‌లో జాయిన్ అయ్యారు. ప్రభాస్ తన షెడ్యూల్‌లో భాగంగా డిసెంబర్ నెలాఖరు వరకు హైదరాబాద్‌లో తన పాత్రకు సంబంధించిన సన్నివేశాలను పూర్తి చేయనున్నారు. ఈ షెడ్యూల్ పూర్తయిన తర్వాత, చిత్ర బృందం న్యూ ఇయర్ విరామం తీసుకోనుంది. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే 'స్పిరిట్' చిత్ర యూనిట్ అంతా విదేశాలకు పయనం కానుంది. సినిమా రెండో షెడ్యూల్ వచ్చే ఏడాది ప్రారంభంలో మెక్సికోలో మొదలుకానుంది. మెక్సికోలో చిత్రీకరించే సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని తెలుస్తోంది. సందీప్ రెడ్డి వంగా తనదైన మార్కుతో ఈ చిత్రాన్ని ఎలా రూపొందిస్తారనే దానిపై ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి.

## భారీ అంచనాల మధ్య 5న వస్తోన్న దురంధర్





బాహుబలి, పుష్ప2 లాంటి భారీ సినిమాల దెబ్బకి బాలీవుడ్ కూడా పూర్తిగా మారిపోయింది. ఇప్పటి దాకా లవ్ రొమాంటిక్ ఎంటర్ టైనర్స్ తో ఆకట్టుకున్న రణవీర్ సింగ్ కూడా ఇప్పుడు భారీ యాక్షన్ వైపు టర్న్ తీసుకుని,'ధురంధర్'అనే మాస్ యాక్షన్ థ్రిల్లర్ తో వస్తున్నాడు. రణ్‌వీర్ సింగ్, సారా అర్జున్ కాంబినేషన్ లో డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వస్తోంది దురంధర్. ట్రూ ఇన్సిడెంట్స్ ఆధారంగా రూపొందించబడిన ఈ సినిమాను 'ఉరి' దర్శకుడు ఆదిత్య ధర్ 250 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కించాడు. ఇప్పటి కే రిలీజ్ అయిన ట్రయిలర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది. బి-టౌన్‌లో ఇప్పుడు పెద్ద చర్చ నడుస్తోంది. ఈ సినిమా మేజర్ మోహిత్ శర్మ బయోపిక్ అని రూమర్స్ రావడంతో దర్శకుడు క్లారిటీ ఇస్తూ 'మోహిత్ శర్మ త్యాగం గొప్పది కానీ దానికి దురంధర్‌కి సంబంధం లేదు. టైమ్ వచ్చాక ఆయన బయోపిక్‌ను గొప్పగా చేస్తాం అని అన్నారు. ఇదిలా ఉండగా ఈ సినిమా 3 గంటల 32 నిమిషాల రన్‌టైమ్ తో వస్తోంది. దాంతో దురంధర్ కూడా ఇండియా లాంగెస్ట్ రన్‌టైమ్ మూవీస్ లిస్ట్‌లోకి ఎంటర్ అవుతుంది. పాన్ ఇండియా వేవ్‌లో భాగంగా ఆర్‌ఆర్‌ఆర్, పుష్ప 2, కల్కి, బాహుబలి ఎపిక్ లాంటి సినిమాలు లాంగ్ రన్‌టైమ్ తోనే రిలీజ్ అయ్యాయి. పాన్ వరల్డ్ హైప్ తో వచ్చి ఘన విజయం సాధించాయి కూడా. ఈ నేపథ్యంలో బాలీవుడ్ కూడా ఆ రూట్లో అడుగు వేస్తోందా అనే చర్చ బలంగా వినిపిస్తుంది.

## చీరలో శ్రీలీల గుబులు పుట్టించే ట్రీట్



తనదైన ప్రతిభతో ప్రజల హృదయాలలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న శ్రీలీల పోటీలో ఎందరు ఉన్నా తన రేంజ్ వేరే లెవల్ అని ప్రతిసారీ నిరూపిస్తోంది. ఈ బ్యూటీ టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకూ కెరీర్ పరంగా దూసుకెళుతోంది. అన్ని పరిశ్రమల్లోని టాప్ హీరోల సరసన అవకాశాలు అందుకుంటోంది. ఓవైపు కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా శ్రీలీల వరుస ఫోటోషూట్లతో అన్ లిమిటెడ్ ట్రీట్ ఇస్తోంది. 24 ఏళ్ల ఈ బ్యూటీ ఇప్పుడు చీరలో తన అందచందాలను ఎలివేట్ చేసిన తీరుకు కుర్రకారు సాహో అనేస్తున్నారు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ ఇంటర్నెట్‌లో గుబులు పెంచుతోంది. డార్క్ గ్రీన్ కలర్ శారీలో బీచ్ పరిసరాలలో ప్రత్యేకంగా ఈ ఫోటోషూట్ ని ప్లాన్ చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. సముద్రపు అంచున నల్లని మట్టి దిబ్బలపై సాహసోపేతంగా శ్రీలీల ఈ ఫోటోషూట్ లో పాల్గొంది. ఈ యూనిక్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో ఆరంగేట్రమే కార్తీక్ ఆర్యన్ సరసన శ్రీలీల అవకాశం అందుకుంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తున్న రొమాంటిక్ మ్యూజికల్ డ్రామాకు %-%తు మేరీ జిందగీ హై%-% అనే అధికారిక టైటిల్‌ను ఫిక్స్ చేసారు. ఆషిఖి తరహాలో అద్భుతమైన మ్యూజికల్ డ్రామా నేపథ్యంలో ప్రేమకథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తుండడం ఆసక్తికరం. మే 2026లో ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. 2025 చివరి నాటికి టాకీ పూర్తవుతుంది. పోస్ట్-ప్రొడక్షన్ పాటల చిత్రీకరణ 2026 ప్రారంభంలో జరుగుతుంది. మే 2026 లో సినిమాని విడుదల చేస్తారు. మరోవైపు శ్రీలీల టాలీవుడ్ లోను పలు క్రేజీ ప్రాజెక్టులకు కమిట్ అయింది. మాస్ జాతర ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. పరాశక్తి, ఉస్తాద్ భగత్ సింగ్ లాంటి భారీ చిత్రాలలోను ఈ బ్యూటీ నటించనుంది. కెరీర్ లో మొదటిసారి పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన %-%ఉస్తాద్ భగత్‌సింగ్%-%లో నటించే అవకాశం దక్కించుకుంది. ఈ క్రేజీ సినిమాలో తన పాత్ర చిత్రణ కోసం శ్రీలీల ఎంతో ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తోంది.

## మీ అభిమానాలే నన్నునిలబెట్టాయి: నవీన్



టాలీవుడ్‌లో తన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో నవీన్ పోలిశెట్టి మళ్లీ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధమయ్యాడు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'తో కెరీర్‌కు బ్రేక్ రాగా, ఆ తర్వాత వచ్చిన 'జాతిరత్నాలు'తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేశాడు. ఇటీవల అనుష్కతో చేసిన 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' కూడా మంచి విజయం సాధించడంతో ఆయన స్టార్ ఇమేజ్ మరింత పెరిగింది. ఇప్పుడీ క్రమంలో తన నాలుగో సినిమాగా 'అనగనగా ఒక రాజు'ని తెరపైకి తీసుకురావడానికి సిద్ధమవుతున్నాడు. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించిన కొద్ది రోజులకే జరిగిన ప్రమాదం నవీన్ కెరీర్‌కు పెద్ద బ్రేక్ ఇచ్చింది. చేతికి, వెన్నెముకకు తీవ్ర గాయాలవడంతో దాదాపు ఏడాది పాటు షూటింగ్‌కు దూరమయ్యాడు. దీర్ఘ విరామం తరువాత ఈ సినిమాను పూర్తిచేసిన నవీన్ ఇప్పుడు సంక్రాంతి 2026 కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ 'అనగనగా ఒక రాజు' ఫస్ట్ సాంగ్‌ను విడుదల చేశారు. నాది సైలెంట్ బ్యాచ్ కాదు.. అల్లరి చేసే బ్యాచ్. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అది మీ అందరి సపోర్ట్ వల్లే. ఏజెంట్ ఆత్రేయ, జాతిరత్నాలు, మిస్ శెట్టి సినిమాలను మీరు ఎంత ప్రేమించారో తెలుసు. ఈ సినిమాను కూడా అదే ప్రేమతో ఆదరిస్తారని నమ్మకం ఉందన్నాడు. ఈ సినిమాలో పాట పాడాను, డ్యాన్స్ చేశాను? ఈ సారి పండగకి మీ ముందుకు రానున్నాను' అని అన్నారు. నవీన్ భావోద్వేగ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు 'అనగనగా ఒక రాజు'పై అంచనాలు ఒక్కసారిగా


Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com